సూర్య www.suryaa.com 19వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

బుధవారం | 7 జనవరి 2026 | విజయవాడ

సంపుటి 19 | సంచిక 78

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



APPSC,TSPSC

పోటీపరీక్షల గైడెన్స్

నిపుణులైన అధ్యాపకులతో

నాణ్యమైన మెటీరియల్

కరెంట్ అఫైర్స్

నమూనా ప్రశ్నపత్రాలు

విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్

www.suryaepaper.com

చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయనం - హేమంతరుతువు, పుష్య మాసం బహుళ పక్షం పవితి ఉ.10.43, మక సా.4.04, వర్జ్యం రా.12.11 నుండి 1.48 వరకు

రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం ఉ.11.44 నుంచి 12.28 వరకు

## నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు



5లో

- సెన్సెక్స్ 376 పాయింట్లు, నిఫ్టీ 71 పాయింట్లు నష్టపోయాయి
- రిలయన్స్ షేరు 4 శాతం, ట్రెంట్ షేరు 9 శాతం మేర డౌన్
- నాలుగు రోజుల పతనం తర్వాత బలపడిన రూపాయి

## ఎస్ఐఆర్‌లో ఈసీ ఉపయోగిస్తోంది



6లో

- బెంగాల్లో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియపై మమతా బెనర్జీ ఫైర్
- ఎన్నికల సంఘం తప్పుడు విధానాలను అవలంబిస్తోందని ఆరోపణ

### బాధ్యతను నిర్వర్తించడంలో
# నిర్వహణ కమిషన్ విఫలం

- ఢిల్లీ కాలుష్యంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు
- కాలుష్య నియంత్రణ సంస్థపై సుప్రీం ప్రశ్నల వర్షం
- రెండు వారాల్లో నిపుణుల సమావేశాన్ని నిర్వహించాలని ఆదేశం



6లో

దిల్లీలో ఎయిర్ పొల్యూషన్ నివారణ విషయంలో ఃవాయు నాణ్యత నిర్వహణ కమిషన్ః పనితీరుపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. దిల్లీ సరిహద్దుల్లో ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి టోల్ ప్లాజాల తాత్కాలిక మూసివేత లేదా తరలింపుపై దాఖలైన పిటిషన్పై మంగళవారం చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్మాల్యా బాగ్చీలతో కూడిన ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా అత్యున్నత ధర్మాసనం ఃవాయు నాణ్యత నిర్వహణ కమిషన్ః పై అసహనం వ్యక్తం చేసింది. టోల్ ప్లాజాల తరలింపు లేదా మూసివేత అంశంపై నిర్ణయం తీసుకోవడానికి కమిషన్ రెండు నెలల సమయం కోరగా, కోర్టు దానిని తీవ్రంగా తప్పుబట్టింది.ఃసీఏక్యూఎం తన విధులను సక్రమంగా నిర్వర్తించడంలో విఫలమవుతోంది. ముందు కాలుష్యానికి గల కారణాలను గుర్తించాలని, ఆ తర్వాతే పరిష్కారం కోసం ప్రయత్నించాలి. జనవరి 2న సమావేశం నిర్వహించి, మళ్లీ రెండు నెలల సమయం కావాలని అడగడం ఆమోదయోగ్యం కాదు.

### టీమ్ వర్క్
# బెటర్ రిజల్ట్స్

- 2026లోనూ పెట్టుబడుల ఫ్లో ఏపీ వైపే ఉండాలి
- విద్యుత్ రంగంలో సంస్కరణలు తెచ్చాం.. ట్రూ డౌన్‌కు నాంది పలికాం
- సూర్యలంక బీచ్ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్
- 14వ ఎస్ఐపీబీ సమావేశంలో సీఎం చంద్రబాబు
- రూ.19,391 కోట్ల పెట్టుబడులకు, 11,753 ఉద్యోగాలకు ఆమోదం
- ఏపీ ఐటీ ఇన్ఫ్రా కనెక్ట్ పోర్టల్ ఆవిష్కరించిన ముఖ్యమంత్రి



2లో

2025వ సంవత్సరంలో టీమ్ వర్క్ తో చేయడం వల్లే పెట్టుబడుల్లో బెటర్ రిజల్ట్స్ సాధించామని... ఈ 2026లోనూ అదే ఉత్సాహంతో పని చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రులకు, అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన 14వ ఎస్ఐపీబీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వివిధ ప్రాజెక్టులకు రాష్ట్ర స్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు ఆమోదం తెలిపింది. పరిశ్రమలు, పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్, ఇంధన రంగాల్లో వివిధ పెట్టుబడులను 14వ ఎస్ఐపీబీ సమావేశం ఆమోదించింది.

## తొక్కిసలాట కేసులో టీవీకే అధినేత విజయ్‌కు సమన్లు

- 41 మందిని బలిగొన్న విషాదంపై సీబీఐ దర్యాప్తు
- జనవరి 12న హాజరుకావాలంటూ టీవీకే చీఫ్‌కు ఆదేశాలు
- సుప్రీంకోర్టు ఆదేశాలతో విచారణ

వివరాలు-6లో

## 'నాటో' కథ ముగిసినట్లేనా

- గ్రీన్‌లాండ్‌ను అమెరికా స్వాధీనం చేసుకుంటే అదే గతి
- నాటో కూటమిపై డెన్మార్క్ ప్రధానమంత్రి మెటె ఫ్రెడెరిక్సన్ సంచలన వ్యాఖ్యలు
- గ్రీన్‌లాండ్‌తో కూడిన ఆర్కిటిక్ ప్రాంత భద్రత, శాంతి, స్వేచ్ఛలను డెకాయూ దేశాలు పరిరక్షించుకుంటాయని వ్యాఖ్య

6లో

### ఇసుక వ్యవస్థలో
# లోపాలు సరిదిద్దండి

- ఉచిత ఇసుక పంపిణీకి పూర్తిస్థాయి చర్యలు
- అక్రమ తవ్వకాలు, రవాణా నియంత్రణపై ప్రత్యేక చర్యలు
- మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశాలు



2లో

దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో ఉచిత ఇసుక పాలసీని అమలు చేస్తున్నామని, అయినప్పటికీ ఇసుక లభ్యత ఉన్న ప్రాంతాల్లో కూడా కొన్ని సమస్యలు ఉన్నాయని , వాటిని గుర్తించి సమర్థవంతంగా అధిగమించాలని ప్రజలకు ఉచిత ఇసుక పంపిణీ చేయడం పై దృష్టి సారించాలని రాష్ట్ర ఎక్సైజ్ మైన్స్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.మంగళవారం రాజమహేంద్రవరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మైన్స్ శాఖ పనితీరుపై రాష్ట్ర మైన్స్ ు జియాలజీ మంత్రి కొల్లు రవీంద్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో ఇసుక సరఫరా, ఉచిత ఇసుక పాలసీ అమలు, అక్రమ తవ్వకాలు, రవాణా నియంత్రణ, ప్రజల సంతృప్తి అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది.

### టీడీపీ హయాంలోనే రత్నాల సీమగా
# కరువు సీమ

- రాయలసీమలో అనేక ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది ఎన్టీఆరే
- రాయలసీమలోని 17 ప్రధాన రిజర్వాయర్లలో 86% నీటి నిల్వలు
- సమర్థ నీటి నిర్వహణ చర్యలకు ప్రత్యక్ష నిదర్శనమన్నారు
- రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి డా.నిమ్మల రామానాయుడు

దార్శనికుడైన నారా చంద్రబాబు నాయుడు మరియు స్వర్గీయ ఎన్టీఆర్ రాష్ట్ర ముఖ్యమంత్రులుగా పని చేస్తున్న కాలంలోనే రాయలసీమకు జీవనాడిలా ఉన్న ప్రతి నీటి వనరుకి పునాది వేయడం జరిగిందని తద్వారా కరువు సీమ సస్యశ్యామల రత్నాల సీమగా మారిందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డా.నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.



2లో

### సోషల్ మీడియాలో సద్విమర్శలను
# స్వాగతిస్తాం




7లో

- విద్వేషపూరిత వ్యాఖ్యలు చేసేవారిపై కఠిన చర్యలు
- మహిళలపై అసభ్య పోస్టులపై నిఘా పెట్టాలి
- ఇతర రాష్ట్రాలు, దేశాల్లో అమలు చేస్తున్న చట్టాలపై అధ్యయనం చేయాలి
- సోషల్ మీడియాపై మంత్రుల బృందం సమావేశంలో మంత్రి నారా లోకేష్

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## నేడు ఢిల్లీకి సీఎం చంద్రబాబు



3లో

- అమిత్ షాతో భేటీ
- అమరావతికి చట్టబద్ధతపై చర్చ ఉండే అవకాశం

ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ వెళ్లనున్నారు. బుధవారం సీఎం ఢిల్లీ పర్యటన ఖరారు అయింది. కేంద్ర హోం మంత్రి అమిత్ షా తో చంద్రబాబు భేటీ కానున్నారు. ఈ నెల 31వ తేదీ నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి.

### స్మార్ట్ వ్యవసాయంతో రైతు
# ఆదాయం పెంపు

- ప్రతి నీటి చుక్కను ఆదాయంగా మారుస్తాం
- స్మార్ట్ ఇరిగేషన్‌తో సుస్థిర వ్యవసాయం దిశగా ఆంధ్రప్రదేశ్
- ఆటోమేషన్ మైక్రో ఇరిగేషన్‌తో దిగుబడులు పెంపే లక్ష్యం
- వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగం సాంకేతికత, ఖచ్చితత్వం, స్థిరమైన అభివృద్ధి దిశగా ముందడుగు వేస్తోందని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. మంగళవారం విజయవాడలోని గవర్నర్ పేట నందు గల సమగ్ర జలవనరుల నిర్వహణ ? రైతు శిక్షణ కేంద్రంలోని సమావేశ మందిరంలో రాష్ట్ర ఉద్యానశాఖ అధ్వర్యంలో సూక్ష్మ సాగునీటిలో ఆటోమేషన్ ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ నీటి వనరుల తగ్గదల, వాతావరణ మార్పులు, సాగు వ్యయాల పెరుగుదల వంటి సవాళ్ల మధ్య రైతును కాపాడాలంటే వ్యవసాయాన్ని స్మార్ట్ వ్యవసాయంగా మార్చాల్సిన అవసరం ఉందని చెప్పారు.



3లో

### తీర ప్రాంత అడవుల రక్షణ
# ఆక్రమణల నిరోధంపై దృష్టి

- గ్రేట్ గ్రీన్ వాల్, 50 శాతం గ్రీన్ కవర్ వంటి కీలక ప్రాజెక్టుల అమలుకు చర్యలు
- అనుబంధ శాఖలతో టాస్క్ ఫోర్స్
- ఉప ముఖ్యమంత్రి పవన్



2లో

తీర ప్రాంత అడవుల రక్షణకు, అటవీ భూములపై ఆక్రమణలను నిరోధించేందుకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. గ్రేట్ గ్రీన్ వాల్, 50 శాతం గ్రీన్ కవర్ వంటి కీలక ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన ముందుకు తీసుకువెళ్లాలని స్పష్టం చేస్తూ, వీటి అమలుకు జనవరి నెలాఖరులోపు స్పష్టమైన రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ ప్రాజెక్టుల పర్యవేక్షణకు అన్ని అనుబంధ శాఖల సమన్వయంతో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. మంగళవారం వెలగపూడి సచివాలయంలో అటవీ శాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, 50 శాతం గ్రీన్ కవర్ ప్రాజెక్టుల పురోగతిపై విస్తృతంగా చర్చ జరిగింది.




# టీమ్ వర్క్... బెటర్ రిజల్ట్స్...
# ఇవే అభివృద్ధి మంత్రాలన్న సీఎం

- 2026లోనూ పెట్టుబడుల ఫ్లో ఏపీ వైపే ఉండాలి
- విద్యుత్ రంగంలో సంస్కరణలు తెచ్చాం.. ట్రూ డౌన్‌కు నాంది పలికాం
- సూర్యలంక బీచ్ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్
- 14వ ఎస్ఐపీబీ సమావేశంలో సీఎం చంద్రబాబు
- రూ.19,391 కోట్ల పెట్టుబడులకు, 11,753 ఉద్యోగాలకు ఆమోదం
- ఏపీ ఐటీ ఇన్ఫ్రా కనెక్ట్ పోర్టల్ ఆవిష్కరించిన ముఖ్యమంత్రి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : 2025వ సంవత్సరంలో టీమ్ వర్క్ తో చేయడం వల్లే పెట్టుబడుల్లో బెటర్ రిజల్ట్స్ సాధించామని... ఈ 2026లోనూ అదే ఉత్సాహంతో పని చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రులకు, అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన 14వ ఎస్ఐపీబీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వివిధ ప్రాజెక్టులకు రాష్ట్ర స్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు ఆమోదం తెలిపింది. పరిశ్రమలు, పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్, ఇంధన రంగాల్లో వివిధ పెట్టుబడులను 14వ ఎస్ఐపీబీ సమావేశం ఆమోదించింది. 14వ ఎస్ఐపీబీ సమావేశంలో మొత్తంగా 14 సంస్థలకు చెందిన రూ.19,391 కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించింది. వీటి ద్వారా 11,753 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. దీంతో ఇప్పటి వరకు రూ.8,74,705 కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించగా, 8,35,675 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ఎస్ఐపీబీ సమావేశం ప్రారంభం కాగానే మంత్రులు, సీఎస్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు ముఖ్యమంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2025లో భారీ ఎత్తున పెట్టుబడులు వచ్చేలా చేయగలిగామని సీఎంతో చెప్పారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."2025లో రాష్ట్రం కోసం అందరూ అద్భుతంగా పని చేశారు. గత ప్రభుత్వ పాలనలో పోయిన బ్రాండ్ ఇమేజ్ రాష్ట్రానికి తిరిగి వచ్చి పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చాయి. భారీ పరిశ్రమలు ఏపీలో పెట్టుబడులు పెడుతున్నాయి. గూగుల్, టాటా, జిందాల్, బిర్లా, అదానీ, రిలయన్స్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి ప్రముఖ సంస్థలు ఏపీలో పెట్టుబడులు పెట్టాయి. ఏ చిన్న పొరపాటుకు తావివ్వకుండా మంత్రులు, అధికారులు బాధ్యత తీసుకోవాలి."అని సీఎం చంద్రబాబు చెప్పారు.

**ప్రజలపై భారాన్ని తగ్గించగలిగాం... సంతోషంగా ఉంది: సీఎం చంద్రబాబు**

"విద్యుత్ రంగంలో అద్భుతంగా పనిచేశాం. 13 పైసలు విద్యుత్ ఛార్జీలు తగ్గించాం. రూ.4500 కోట్ల ట్రూఅప్ ఛార్జీల భారాన్ని ప్రజలపై వేయకుండా ప్రభుత్వమే భరించాలని నిర్ణయించాం. విద్యుత్ కొనుగోళ్ల ధరలను కూడా తగ్గించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నాం. 2029 నాటికి విద్యుత్ కొనుగోలు ధరను రూ. 3.70కు తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం పడకుండా చూడడం నాకు చాలా సంతోషాన్నిచ్చింది. విద్యుత్ రంగంలో మనం చేసిన కృషి వల్లే డేటా సెంటర్లు వచ్చాయి. విద్యుత్ రంగంతోపాటు... వివిధ రంగాల్లో పెట్టుబడులు బాగా వచ్చాయి. దావోస్ సదస్సుకు వెళ్లాం ఏపీ బ్రాండ్ ప్రమోట్ చేయగలిగాం... విదేశీ కంపెనీలను ఆకర్షించగలిగాం. ఏపీకి గూగుల్ ఏఐ డేటా సెంటర్ తీసుకురావడానికి లోకేష్ కృషి చేశారు. స్ప్రస్ ఇచ్చే కిక్ అద్భుతంగా ఉంటుంది... ఆ కిక్ కోసం అందరూ పని చేయాలి. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్సులో ఫలితాలు రావాలనే లక్ష్యంతో పని చేయాలి."అని సీఎం సూచించారు.

**ఐ ల్యాండ్‌టూరిజం అభివృద్ధిపై ఫోకస్**

"సూర్యలంక అత్యంత సురక్షతమైన బీచ్ ప్రాంతం. బీచ్ టూరిజంపై మాస్టర్ ప్లాన్ తయారు చేయండి. సూర్యలంక బీచ్ రిసార్ట్స్ బ్రాండింగ్ చేయండి. సూర్యలంక బీచ్ ఫ్రంట్ అభివృద్ధి చేయాలి. 15 కిలోమీటర్ల మేర క్లీన్ బీచ్ ఫ్రంట్ ఉండాలి. కాలుష్య రహిత ప్రాంతంగా సూర్యలంక బీచ్ ఫ్రంట్ ఉండాలి. సూర్యలంకతో పాటు సూళ్లూరు పేట వద్ద ఉన్న చిన్ని చిన్న ద్వీపాలను కూడా బీచ్ టూరిజం కింద అభివృద్ధి చేయవచ్చు. మాల్దీవ్స్ తరహాలో ఐ ల్యాండ్ టూరిజం తయారు చేసుకోవాలి. 25 వేల గదులు నిర్మించగలిగితే పర్యాటకుల్ని ఆకర్షించవచ్చు. టూరిజం కార్పోరేషన్ మరింత బలోపేతం కావాలి. సూర్యలంక ఏపీటీడీసీ రేటింగ్ పెరగాల్సిన అవసరం ఉంది. రాబోయే 15 ఏళ్లలో వెయ్యి కోట్ల ఆదాయం టూరిజం కార్పోరేషన్ కు వచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. పాపికొండలు-పోలవరం ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసే అంశంపై దృష్టి పెట్టండి. కోనసీమ, పులికాట్, విశాఖ క్లస్టర్లు అత్యద్భుత పర్యాటక క్లస్టర్లుగా తయారవుతాయి. అనంతపురం నుంచి గండికోట వరకూ టూరిజం క్లస్టర్లలో కూడా పర్యాటకానికి అవకాశం ఉంది. తిమ్మమ్మ మర్రిమాను అతిపెద్ద మర్రిచెట్టు. గూగుల్ మ్యాపింగ్ చేయండి. ఈ చెట్టుకు 2 వేల ఏళ్ల చరిత్ర ఉంది. ఆవకాయ్ ఫెస్టివల్, ఫ్లెమింగో ఫెస్టివల్, గండికోట ఉత్సవాలు, విశాఖ అరకు ఉత్సవ్, సీ టూ స్కై, ఏపీ ట్రావెల్ మార్ట్ లను ఘనంగా నిర్వహించండి. విశాఖ, అమరావతికి హోటళ్లు, ఆస్పత్రులు విద్యా సంస్థలు వచ్చేలా చూడండి. ప్రతిష్టాత్మక విద్యా సంస్థలకు మాన్సాస్ ట్రస్ట్ తన భూములను విరాళంగా ఇచ్చేందుకు సిద్దంగా ఉంది. ఆ దిశగా ప్రణాళికలు సిద్దం చేయండి." అని సీఎం చెప్పారు. "మరిన్ని ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు తిరుపతి ప్రాంతానికి రావాల్సి ఉంది. అప్పుడే రైతులకు ప్రయోజనం కలుగుతుంది. వివిధ రకాల వెరైటీలు, ఫుడ్ ప్రాసెసింగ్ ఉత్పత్తులు గ్లోబల్ మార్కెట్లకు వెళ్లాలి. వాల్యూ అడిషన్ జరిగితేనే రైతులకు గరిష్ట ప్రయోజనం దక్కుతుంది. ఫుడ్ ప్రాసెసింగ్ సంస్థలతో సమావేశం ఏర్పాటు చేయండి. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఏపీ ఛాంపియన్ కావాలి. ప్రస్తుతం రైతులు ఉద్యాన పంటల వైపు మొగ్గు చూపుతున్నారు. భవిష్యత్తులో ఉద్యాన ఉత్పత్తులు పెద్ద ఎత్తున పండే అవకాశం ఉంది. దానికి అనుగుణంగా ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు కావాలి. పాలసీల అమలు విషయంలో ఎలాంటి డీవియేషన్ ఉండేందుకు వీల్లేదు. అందరికీ సమానంగా అవకాశాలు అందాలి. పాలసీ నిబంధనల్లో ఎలాంటి మినహాయింపులూ ఉండకూడదు. కొప్పర్తి ఎలక్ట్రానిక్స్ క్లస్టర్ సమీపంలో మరింత భూమిని పరిశ్రమల కోసం సిద్ధం చేయండి. ఎంప్లాయిమెంట్ పోర్టల్ కూడా త్వరలోనే అందుబాటులోకి రావాలి. స్పేస్ సిటీ కోసం కనీసం 5 వేల ఎకరాలు అవసరం అవుతాయి. మాకవరపాలెం వద్ద ఫుడ్ పార్క్ సహా అల్యూమినియం డౌన్ స్ట్రీమ్ పరిశ్రమలు వచ్చేలా చూడండి. దీని కోసం ఇండస్ట్రియల్ పార్క్ సిద్ధం చేయండి."అని ముఖ్యమంత్రి వివరించారు. ఎస్ఐపీబీ సమావేశం అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏపీ ఐటీ ఇన్ఫ్రా పోర్టల్ ను ప్రారంభించారు. 14వ ఎస్ఐపీబీ సమావేశానికి మంత్రులు నారా లోకేష్, అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, గొట్టిపాటి రవి, అనగాని సత్యప్రసాద్, నారాయణ, టీజీ భరత్, కందుల దుర్గేష్, బీసీ జనార్దన్ రెడ్డి, వాసంశెట్టి సుభాష్, సీఎస్ విజయానంద్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

**పెట్టుబడుల వివరాలివే...:**

14వ ఎస్ఐపీబీ సమావేశంలో 14 సంస్థలకు చెందిన రూ. 19,391 కోట్ల పెట్టుబడులు, 11,753 ఉద్యోగ అవకాశాలకు ఆమోదం లభించింది. ఆమోదించిన పెట్టుబడులు, ఉద్యోగాల వివరాలివే...

ఆర్ణ కోస్టల్ రిసార్ట్స్-బాపట్ల జిల్లా-రూ. 187.58 కోట్లు- 250 ఉద్యోగాలు

సైవెన్, యూనిఫై కన్సార్షియం-బాపట్ల జిల్లా-రూ. 183.87 కోట్లు-196 ఉద్యోగాలు

శుభం, ఇంద్రనీర్ కన్సార్షియం-బాపట్ల జిల్లా-రూ. 64.44 కోట్లు-100 ఉద్యోగాలు

ఇస్కాన్-సత్యసాయి జిల్లా- రూ. 425.20 కోట్లు-1035 ఉద్యోగాలు

సంఘం మిల్క్ ప్రొడ్యూసర్స్-అనంత జిల్లా -రూ. 200.82 కోట్లు-245 ఉద్యోగాలు

నవ ఫుడ్ సెంటర్-తిరుపతి జిల్లా- రూ. 44.42 కోట్లు-500 ఉద్యోగాలు

వెబ్ సోల్ రెన్యూవబుల్-నాయుడుపేట-రూ. 3538 కోట్లు- 1980 ఉద్యోగాలు

టాటా పవర్-నెల్లూరు జిల్లా-రూ. 6675 కోట్లు-1000 ఉద్యోగాలు

రామ్ కో సిమెంట్స్- నంద్యాల జిల్లా-రూ. 1500 కోట్లు- 300 ఉద్యోగాలు

షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ -కడప జిల్లా-రూ. 5571 కోట్లు- 5000 ఉద్యోగాలు

ఎథిరియల్ ఎక్స్ ప్లోరేషన్ గిల్డ్-తిరుపతి జిల్లా-రూ. 578 కోట్లు-382 ఉద్యోగాలు

పయనీర్ క్లీన్ యాంప్స్-చిత్తూరు జిల్లా-రూ. 159 కోట్లు- 600 ఉద్యోగాలు

రాధికా వెజిటబుల్స్ ఆయిల్స్ -విజయనగరం జిల్లా-రూ. 234 కోట్లు-165 ఉద్యోగాలు

రిలయెన్స్ కన్స్యూమర్స్-అనకాపల్లి జిల్లా- రూ. 30 కోట్లు.

## ఉద్యాన రంగంపై
## అచ్చెన్నాయుడు సమగ్ర సమీక్ష
### అధికారులకు మంత్రి సూచనలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సోమవారం విజయవాడ క్యాంప్ కార్యాలయంలో ఉద్యాన శాఖ డైరెక్టర్ డాక్టర్ కే. శ్రీనివాసులు, సీనియర్ ఆఫీసర్లు ఎం. వెంకటేశ్వర్లు, ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏపీఎంఐపి సీబీ హరినాథ్ రెడ్డి, అడిషనల్ డైరెక్టర్ (ఎంఐ) డిహెచ్ అశోక్ కుమార్, జాయింట్ డైరెక్టర్ (ఆయిల్ పామ్) లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు మంత్రి పలు సూచనలు చేశారు. మామిడి పూత, పిందె దశలో తెగుళ్ల నివారణకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని, కోకోతో పాటు అన్ని పంటల ధరలపై ముందస్తు అంచనాలు సేకరించి ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని సూచించారు. రాబోయే మిరప సదస్సులో రైతులు మరియు భాగస్వాములతో కలిసి సాగు పద్ధతులు, రేట్లు, నాణ్యత ప్రమాణాలపై విస్తృత చర్చలు నిర్వహించాలని ఆదేశించారు. అలాగే డ్రిప్ ఇరిగేషన్, తుంపర్ సేద్య పరికరాలు కోరిన ప్రతి రైతుకు అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు మైక్రో ఇరిగేషన్‌లోని కొత్త విధానాలు, ముఖ్యంగా రైన్‌పోర్ట్, ఆటోమేషన్ విధానాలపై అవగాహన కల్పించాలని సూచించారు. రాష్ట్రంలోని ప్రధాన పంటలన్నింటికీ పంటలవారీ ప్రణాళికలు, రేట్ల ముందస్తు అంచనాలను సిద్ధంగా ఉంచుకొని ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

## తీర ప్రాంత అడవుల రక్షణ
## ఆక్రమణల నిరోధంపై దృష్టి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తీర ప్రాంత అడవుల రక్షణకు, అటవీ భూములపై ఆక్రమణలను నిరోధించేందుకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. గ్రేట్ గ్రీన్ వాల్, 50 శాతం గ్రీన్ కవర్ వంటి కీలక ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన ముందుకు తీసుకువెళ్లాలని స్పష్టం చేస్తూ, వీటి అమలుకు జనవరి నెలాఖరులోపు స్పష్టమైన రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ ప్రాజెక్టుల పర్యవేక్షణకు అన్ని అనుబంధ శాఖల సమన్వయంతో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. మంగళవారం వెలగపూడి సచివాలయంలో అటవీ శాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, 50 శాతం గ్రీన్ కవర్ ప్రాజెక్టుల పురోగతిపై విస్తృతంగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ దేశంలో సుదీర్ఘ తీర ప్రాంతం ఉన్న రాష్ట్రాల్లో ఒకటని, సుమారు 974 కిలోమీటర్ల పొడవైన తీరాన్ని విపత్తుల నుంచి రక్షించడంతోపాటు పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. తీర ప్రాంతం మొత్తం ఐదు కిలోమీటర్ల వెడల్పులో పచ్చదనాన్ని విస్తరించాలనే లక్ష్యంతో మడ, సరుగుడు, తాటి వంటి మొక్కలను విస్తృతంగా నాటాలని సూచించారు. ఇది తుపానులు వంటి సహజ విపత్తుల నుంచి తీర ప్రాంతానికి, అక్కడి నివాసాలకు రక్షణగా నిలుస్తుందని వివరించారు. ఇప్పటికే కోస్తా తీరం వెంబడి 402 కిలోమీటర్ల పరిధిలో 500 మీటర్ల వెడల్పున మొక్కలు నాటి సంరక్షణ చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. మిగిలిన ప్రాంతాల్లో కోస్టల్ రెగ్యులేటరీ జోన్ పరిధిలో ఉన్న భూముల విస్తీర్ణం, అటవీ శాఖ పరిధిలో ఉన్న భూములు, ప్రైవేటు సంస్థలు మరియు వ్యక్తుల అధీనంలో ఉన్న భూములపై సమగ్ర అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు. తీర ప్రాంత మొక్కల సంరక్షణ బాధ్యతను అక్కడి స్థానిక సమాజాలకు అప్పగిస్తూ, ఆక్రమణలు జరగకుండా ప్రజల భాగస్వామ్యంతో చర్యలు తీసుకోవాలని సూచించారు.గ్రేట్ గ్రీన్ వాల్ ప్రాజెక్టును మూడు దశల్లో అమలు చేయాలని నిర్ణయించారు. మొదటి దశలో కోస్తా ప్రాంతానికి ఆనుకుని ఉన్న భూభాగంలో విస్తృతంగా మొక్కలు పెంచడం, రెండో దశలో కాలువలు, రహదారులు, డొంకల వెంట మొక్కలు నాటడం, చివరి దశలో రైతులకు ఉపయోగపడే విధంగా వ్యవసాయ భూముల్లో మొక్కలు పెంచేలా ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. మిస్టీ, కాంపా, గ్రీన్ క్లైమేట్ ఫండ్, సీఎస్ఆర్ నిధులు, ఉపాధి హామీ నిధులను సమర్థవంతంగా వినియోగించి పెద్ద ఎత్తున చెట్లు నాటాలని సూచించారు. రాష్ట్రాన్ని 50 శాతం గ్రీన్ కవర్‌తో నింపడం ప్రభుత్వానికి ప్రతిష్టాత్మక కార్యక్రమమని, దీనిని సాధించాల్సిన బాధ్యత అన్ని శాఖలపై ఉందని తెలిపారు. జిల్లాల వారీగా అటవీ, ఉద్యాన, నీటిపారుదల, గిరిజన సంక్షేమ, హెచ్ఆర్‌డీ, పరిశ్రమలు, కాలుష్య నియంత్రణ మండలి తదితర శాఖల సమన్వయంతో కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు రూపొందించాలని సూచించారు. వారం వారం లక్ష్యాల ప్రకారం పనులు సాగాలని, గ్రీన్ వాల్, గ్రీన్ కవర్ పనుల్లో స్పష్టమైన పురోగతి కనిపించాలన్నారు.

# ఇసుక వ్యవస్థలో లోపాలు సరిదిద్దండి

- ఉచిత ఇసుక పంపిణీకి పూర్తిస్థాయి చర్యలు
- అక్రమ తవ్వకాలు, రవాణా నియంత్రణపై ప్రత్యేక చర్యలు
- మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశాలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో ఉచిత ఇసుక పాలసీని అమలు చేస్తున్నామని, అయినప్పటికీ ఇసుక లభ్యత ఉన్న ప్రాంతాల్లో కూడా కొన్ని సమస్యలు ఉన్నాయని , వాటిని గుర్తించి సమర్థవంతంగా అధిగమించాలని ప్రజలకు ఉచిత ఇసుక పంపిణీ చేయడం పై దృష్టి సారించాలని రాష్ట్ర ఎక్సైజ్ మైన్స్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.మంగళవారం రాజమహేంద్రవరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మైన్స్ శాఖ పనితీరుపై రాష్ట్ర మైన్స్ ఉ జియాలజీ మంత్రి కొల్లు రవీంద్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో ఇసుక సరఫరా, ఉచిత ఇసుక పాలసీ అమలు, అక్రమ తవ్వకాలు, రవాణా నియంత్రణ, ప్రజల సంతృప్తి అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. సమీక్ష సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గతంలో ఇసుక విధానాల్లో జరిగిన లోపాల కారణంగా భవన నిర్మాణ రంగం వెనుకబడిందని, ఇప్పుడు అలా జరగకుండా అధికారులు అప్రమత్తంగా పనిచేయాలని ఆదేశించారు. ఇసుక రీచ్‌ల నిర్వాహకులు అపరాధ రుసుములపై చేసిన ఆరోపణలను పరిశీలిస్తామని, అయితే చట్టబద్ధమైన విధానాలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ఇసుక లభ్యమయ్యే విషయంలో లోపాలను వెంటనే గుర్తించి సరిదిద్దాలని, ఇసుక రవాణాలో బిల్లులు తప్పనిసరిగా ఉండాలని, అక్రమ రవాణా, అధిక లోడ్, అక్రమ మైనింగ్‌పై కఠినంగా వ్యవహరించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజల సంతృప్తి ముఖ్యమని, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఇసుక రవాణా విషయంలో ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని గుర్తుచేశారు.పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ సర్వేలో గత మూడు నెలల్లో సుమారు 10 శాతం పెరుగుదల నమోదవడం సానుకూల పరిణామమని, ఈ స్థాయిని మరింత పెంచేలా క్షేత్రస్థాయిలో పనితీరు మెరుగుపరచాలని సూచించారు. జిల్లా కలెక్టర్ (ఎఫ్ఏసి) / జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ మాట్లాడుతూ, మంత్రి వర్యులు చేసిన సూచనల మేరకు జిల్లా యంత్రాంగం తరపున అన్ని రకాల చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఉచిత ఇసుక పాలసీని సమర్థవంతంగా అమలు చేయడంపై దృష్టి సారిస్తామని, అదే సమయంలో అధిక లోడ్, అక్రమ మైనింగ్, అక్రమ రవాణాపై గనులు, పోలీస్, రెవెన్యూ, రవాణా శాఖల సమన్వయంతో కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ మాట్లాడుతూ, ఇసుక లారీలలో ఓవర్‌లోడింగ్ కారణంగా రహదారి ప్రమాదాలు పెరిగి ప్రాణనష్టం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిని నివారించేందుకు ఇసుక లారీలపై కఠిన పర్యవేక్షణ చేపట్టి అధిక లోడ్‌ను అరికట్టాలని, అలాగే నదుల్లో బోట్ల ద్వారా జరుగుతున్న అక్రమ ఇసుక తవ్వకాలను పూర్తిగా కట్టడి చేయడానికి పోలీస్ శాఖ ఇతర విభాగాలతో సమన్వయంగా పనిచేస్తుందని తెలిపారు.జిల్లా గనులు ఉ భూగర్భ శాఖ అధికారి డి. ఫణి భూషణ్ రెడ్డి జిల్లా ప్రగతిపై వివరాలు తెలియజేస్తూ, ఇూాహీ ద్వారా రియల్‌టైమ్ డిజిటల్ ట్రాకింగ్ అమలుతో పారదర్శకత పెరిగిందన్నారు. జిల్లాలో 77 చట్టబద్ధ అనుమతులున్న ఇసుక రీచ్‌లలో సుమారు 4.13 కోట్ల మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందని, అదనంగా అనుమతుల ప్రక్రియలో ఉన్న 43 రీచ్‌లలో 1.36 కోట్ల మెట్రిక్ టన్నుల ఇసుక నిల్వ ఉందన్నారు. అక్రమ రవాణాపై చర్యలతో సరిహద్దు గ్రామాల్లో ఇసుక బుకింగ్‌లు సుమారు 83 శాతం తగ్గాయని, గ్రావెల్, ఓపెన్ ఎర్త్, రోడ్ మెటల్ అక్రమ తవ్వకాలపై రూ.39.31 లక్షల జరిమానా వసూలు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ (ఎఫ్ఏసి)/జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్, శాసన సభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్, ముప్పిడి వెంకటేశ్వరరావు, జిల్లా మైన్స్ అధికారి డి. ఫణి భూషణ్ రెడ్డి, ఆర్డీవో రాణి సుస్మితతో పాటు మైన్స్, రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, గ్రౌండ్ వాటర్, ఇరిగేషన్ అధికారులు, బోట్స్‌మాన్ సొసైటీ, క్వారీ యూనియన్, ఇసుక రీచ్‌ల ప్రతినిధులు పాల్గొన్నారు.


# టీడీపీ హయాంలోనే సస్యశ్యామల రత్నాల సీమగా కరువు సీమ

- రాయలసీమలో అనేక ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టింది ఎన్టీఆరే
- రాయలసీమలోని 17 ప్రధాన రిజర్వాయర్లలో 86% నీటి నిల్వలు
- సమర్థ నీటి నిర్వహణ చర్యలకు ప్రత్యక్ష నిదర్శనమన్నారు
- రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి డా.నిమ్మల రామానాయుడు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : దార్శనికుడైన నారా చంద్రబాబు నాయుడు మరియు స్వర్గీయ ఎన్టీఆర్ రాష్ట్ర ముఖ్యమంత్రులుగా పని చేస్తున్న కాలంలోనే రాయలసీమకు జీవనాడిలా ఉన్న ప్రతి నీటి వనరుకీ పునాది వేయడం జరిగిందని తద్వారా కరువు సీమ సస్యశ్యామల రత్నాల సీమగా మారిందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డా.నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతానికి సాగునీటి రూపంలో కృష్ణా జలాలను తీసుకురావడం ద్వారా శాశ్వత పరిష్కారాన్ని చూపిన నాయకుడు నందమూరి తారకరామారావు అన్నారు. 1983లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఆయన రాయలసీమ కరువును నివారించేందుకు సాగునీటి ప్రాజెక్టుల ద్వారానే శాశ్వత పరిష్కారం సాధ్యమని గుర్తించి, దూరదృష్టితో తెలుగు గంగ, హంద్రీఉనివా, గాలేరుఉనగరి, వెలుగోడు బ్యాలెన్సర్, గోరకల్లు, అవుకు, గండికోట వంటి అనేక ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారన్నారు. ఆ మార్గంలోనే గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ ప్రాజెక్టులను విస్తరించి, రాయలసీమ సాగునీటి కలను సాకారం చేసే దిశగా అహర్నిశలు కృషి చేశారన్నారు. నేడు రాయలసీమలో ఏ ప్రాజెక్ట్ , రిజర్వాయర్ పేరు పలికినా ప్రజలకు గుర్తుకువచ్చేది ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు అన్నారు. రాయలసీమకు జీవనాడిలా మారిన ప్రతి నీటి వనరుకీ వీరిద్దరి ప్రణాళిక, పట్టుదల, పరిపాలనా దక్షతే పునాది అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత సాగునీటి ప్రాజెక్టులపై చూపిన ప్రత్యేక శ్రద్ధ కారణంగా రాయలసీమలోని జలాశయాలు, చెరువులు అన్నీ జలకళతో ఉట్టిపడుతున్నాయన్నారు. రాయలసీమలోని 17 ప్రధాన రిజర్వాయర్లలో 86% , మధ్యస్థాయి రిజర్వాయర్లలో 67%, మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల్లో 53% నీరు నిల్వగా ఉందన్నారు. మొత్తం రాయలసీమ నీటి నిల్వ సామర్థ్యం 464 టీఎంసీలు కాగా, వాటిలో 366 టీఎంసీలు (79%) ప్రస్తుతం నిండుగా ఉన్నాయన్నారు. ఇది కూటమి ప్రభుత్వం తీసుకున్న సమర్థ నీటి నిర్వహణ చర్యలకు ప్రత్యక్ష నిదర్శనమన్నారు.

హంద్రీఉనివా ప్రాజెక్ట్, రాయలసీమకు జీవనాడిగా పరిగణించదగ్గదని, 2019 నాటికే 3850 క్యూసెక్కుల సామర్థ్యం గల పంపులు సిద్ధంగా ఉన్నప్పటికీ, గత ప్రభుత్వ పాలనలో ఆ పంపులను వినియోగించకపోవడం వల్ల రాయలసీమ రైతులపై ద్రోహం చేయడం జరిగిందన్నారు. గత ఐదు సంవత్సరాల పాలనలో హంద్రీఉనివాకు కేవలం రూ.514 కోట్లు మాత్రమే ఖర్చు చేయగా, ప్రస్తుతం చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కేవలం ఒక సంవత్సరంలోనే రూ.3880 కోట్లు ఖర్చు చేసిందన్నారు. అదేవిధంగా, కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరన్నర కాలంలో రూ.3145 కోట్లు అదనంగా వెచ్చించి కృష్ణమ్మ నీరు కుప్పం బ్రాంచ్ నాల్ చివరి మైలు వరకు, అలాగే మడకసిర బ్రాంచ్ నాల్ (490 కి.మీ) వరకు ప్రవహించేలా చేసి, రాయలసీమ రైతుల కలలను నెరవేర్చడం జరిగిందన్నారు.అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, గోరకల్లు రిజర్వాయర్, అవుకు రిజర్వాయర్ వంటి ప్రాజెక్టులు గత ప్రభుత్వ పాలనలో నిర్లక్ష్యానికి గురయ్యాయన్నారు. కానీ కూటమి ప్రభుత్వం వీటిని పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టి గోరకల్లు రిజర్వాయర్‌కు రూ.58.50 కోట్లు, అవుకు రిజర్వాయర్‌కు రూ.4.5 కోట్లు, అలగనూరుకి రూ.36 కోట్లు, తుంగభద్ర ప్రాజెక్ట్ మరమ్మతులకు రూ.54.42 కోట్లు మరియు శ్రీశైలం ప్లంజ్‌పూల్ మరమ్మతులకు రూ.203 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో పింఛ ప్రాజెక్ట్ కొట్టుకుపోయి, దాని ప్రభావంతో అన్నమయ్య ప్రాజెక్ట్ విరిగి 39 మంది ప్రాణాలు కోల్పోయినప్పుడు, అప్పటి ముఖ్యమంత్రి అక్కడికి వెళ్లి బాధితులను పరామర్శించలేకపోయారన్నారు. కానీ అధికారంలో లేని చంద్రబాబు నాయుడు స్వయంగా అక్కడికి వెళ్లి ప్రజలకు ధైర్యం చెప్పారని, ఇదే ప్రజానాయకత్వం అన్నారు.రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల భద్రతా పరిరక్షణ దిశగా కూటమి ప్రభుత్వం సమగ్ర చర్యలు చేపట్టిందని, తుంగభద్ర ప్రాజెక్టు గేటు కొట్టుకుపోయినప్పుడు కేవలం ఐదు రోజుల్లో కొత్త స్టాప్‌లాక్ గేట్ అమర్చడం, శ్రీశైలం ప్రాజెక్ట్ ప్లంజ్‌పూల్ మరమ్మతులకు ?203 కోట్లు కేటాయించడం అనేది తమ ప్రభుత్వం చురుకుదనం, బాధ్యతాయుత పరిపాలనకు సంకేతాలు అన్నారు.ఈ విధంగా రాయలసీమలోని ప్రతి సాగునీటి ప్రాజెక్ట్, రిజర్వాయర్ పునరుద్ధరించబడుచున్నాయని, చెరువులు, ట్యాంకులు నిండిపోతున్నాయన్నారు. రైతులు రెండో పంట కూడా సాగు చేయగలుగుతున్నారన్నారు. ఒకప్పుడు కరువు సీమగా పేరుపొందిన రాయలసీమ, ఈరోజు సస్యశ్యామల రత్నాల సీమగా మారే మార్గంలో ఉందన్నారు. గత ప్రభుత్వ ఐదు సంవత్సరాల పాలనలో నిర్లక్ష్యాని గురైన అన్ని ప్రాజెక్టులకు కూటమి ప్రభుత్వం కేవలం ఒక సంవత్సరంలోనే వేల కోట్ల పెట్టుబడులు పెట్టి, ప్రాజెక్టుల పునరుజ్జీవనానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఇది రాయలసీమ రైతుల జీవితాల్లో నీటి రూపంలో పునర్జీవాన్ని నింపిన చారిత్రాత్మక మార్పుగా నిలిచిందన్నారు.రాయలసీమ ఎత్తిపోతల పథకం పై అసత్య ప్రచారాన్ని ప్రజలు నమ్మరరౌరాయలసీమ ఎత్తిపోతల పథకం పై ప్రధాన ప్రతిపక్ష పార్టీ ప్రతినిధులు చేస్తున్న అసత్య ప్రచారాంలో ఏమాత్రం పసలేదని, వారి తప్పుడు ప్రచారాన్ని ప్రజలు ఎవరూ నమ్మరని మంత్రి పేర్కొన్నారు. ఆ పథకానికి సంబంధించిన వాస్తవాలను ఆయన తెలియజేస్తూ శ్రీశైలం రిజర్వాయర్ నుంచి ఇప్పటికే 841 అడుగుల స్థాయివరకు గ్రావిటీ పద్ధతిలో ఒక్క రూపాయి ఖర్చు లేకుండా, ఎటువంటి లిఫ్టింగ్ అవసరం లేకుండా నీరు రాయలసీమకు వస్తోందన్నారు. అయితే గత ప్రభుత్వ హయాంలో 2020లో ప్రతిపాదించిన రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ మాత్రం 800 అడుగుల స్థాయి నుంచి మాత్రమే నీటిని లిఫ్ట్ చేసే విధంగా రూపుదిద్దుకుందన్నారు. ఆ స్థాయిలో లభించే నీటి పరిమాణం కేవలం 34 టీఎంసీలు మాత్రమేనని, అందులోనూ కృష్ణా నది బోర్డు కేటాయించిన వాటా ప్రకారం ఆంధ్రప్రదేశ్‌కు దక్కేది 66% అంటే కేవలం 22 టీఎంసీలు మాత్రమే అని ఆయన తెలిపారు. ఈ నీటిని కూడా ఇప్పటికే ఉన్న మాల్యాల (834 ఫీట్) మరియు ముచ్చుమర్రి లిఫ్టుల ద్వారా లభ్యమయ్యే నీటి సామర్థ్యంతోనే రాయలసీమకు అందించడం జరుగుతోందన్నారు. కాబట్టి రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్ట్ ద్వారా అదనంగా నీటి లబ్ధి పెద్దగా ఏమీ ఉండబోదన్నారు.ఈ ప్రాజెక్టుకు 2020లో రూ.3,850 కోట్ల పరిపాలన అనుమతి ఇచ్చి, ఎటువంటి డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (ఇూ=) లేకుండా, ఎన్విరాన్మెంట్ క్లియరెన్స్ ఈసీ లేకుండా గత ప్రభుత్వం పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. ఫలితంగా 2020 మే 20న నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ పనులు నిలిపివేయమని ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. 2024 మార్చిలో ఎన్ జీ టీ తిరిగి రూ.2.65 కోట్ల జరిమానా విధించిందన్నారు. ఇదంతా గత ప్రభుత్వ హయాంలోనే జరిగిందన్నారు. ఈ ప్రాజెక్టుకి సంబంధించిన పనుల పేరుతో రూ.990 కోట్లు ఖర్చుచేసినట్టు రికార్డులు ఉన్నాయని, ఇందులో సివిల్ పనుల కోసం రూ.390 కోట్లు, మెకానికల్ పనుల కోసం రూ.283 కోట్లు, బ్యాంకు వడ్డీగా రూ.134 కోట్లు, ఇతర ఖర్చుల పేరుతో రూ.183 కోట్లు వినియోగించడం జరిగిందన్నారు. కానీ ఒక్క చుక్క నీరు కూడా రాయలసీమకు రాలేదన్నారు.అదే విధంగా గత ప్రభుత్వ హయాంలో జిఎన్ఎస్ఎస్-టు-హెచ్ఎన్ఎస్ఎస్ లింక్ ప్రాజెక్ట్ (రూ.5,036 కోట్లు) పేరుతో భూసేకరణ లేకుండా, పర్యావరణ అనుమతులు లేకుండా మట్టి పనులు మాత్రమే చేసి కోట్ల రూపాయలను దుర్వినియోగం చేయడం జరిగిందన్నారు. ఎక్కడ సాఫ్ట్ సోయిల్ ఉందో అక్కడే పనులు చేసి రూ.1067.74 కోట్ల విలువైన బిల్లులను క్లియర్ చేయించుకోవడం జరిగిందన్నారు.అదేవిధంగా గత ప్రభుత్వ హయాంలో ముదివేడు రిజర్వాయర్ (అంచనా ?500 కోట్లు, ఖర్చు ?167.97 కోట్లు), నేటిగుంటపల్లి రిజర్వాయర్ (అంచనా ?571 కోట్లు, ఖర్చు ?494 కోట్లు) మరియు ఆవులపల్లి రిజర్వాయర్ (అంచనా ?482 కోట్లు, ఖర్చు ?28 కోట్లు) అనే మూడు కొత్త రిజర్వాయర్ల నిర్మాణ పనులను పర్యావరణ అనుమతులు లేకుండా చేపట్టడం జరిగిందన్నారు. ఈ మూడు రిజర్వాయర్ల పనులకు సుమారు రూ.700 కోట్ల ఖర్చు పెట్టి, అనుమతులు లేకపోవడంతో ఎన్ జీ టీ ?100 కోట్ల జరిమానా విధించిందన్నారు. భూసేకరణలో రైతులకు ఒక్క రూపాయి పరిహారం ఇవ్వకుండా భూములు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ విధంగా గత ఐదు సంవత్సరాల్లో రాయలసీమ అభివృద్ధి పేరుతో వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని లూటీ చేయడం జరిగిందన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హంద్రీనివా, గోరకల్లు, అవుకు, అలగనూరు, శ్రీశైలం, తుంగభద్ర వంటి ప్రధాన ప్రాజెక్టులకు పునరుద్ధరణ చర్యలు చేపట్టి, భద్రతా పనుల కోసం రూ.3880 కోట్లు హంద్రీనివాకు, రూ.203 కోట్లు శ్రీశైలంకు, రూ.55 కోట్లు గోరకల్లు రిజర్వాయర్‌కి, రూ.36 కోట్లు అలగనూరుకు మరియు రూ.54 కోట్లు తుంగభద్ర మరమ్మతులకు కేటాయించడం జరిగిందన్నారు.అదనంగా పోతిరెడ్డి పాడు హెడ్ రెగ్యులేటర్ వద్ద లైనింగ్ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, వీటి ద్వారా నీటి రవాణా సామర్థ్యం రెండింతలు పెరిగి, వరద కాలంలో సముద్రంలో కలిసిపోయే కృష్ణా నీటిని రాయలసీమ రిజర్వాయర్లలో నిల్వ చేయగలుగుతామన్నారు. అలాగే గోదావరి వరద జలాల (ప్రతీ సంవత్సరం 3,000ఉ4,000 టీఎంసీలు) వినియోగానికి పోలవరంఉబొల్లాపల్లిఉకృష్ణ లింక్ ప్రణాళికపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. బొల్లాపల్లి రిజర్వాయర్ (178 టీఎంసీ సామర్థ్యం) ద్వారా రాయలసీమ, బనకచర్ల, నల్లమలసాగర్ ప్రాంతాలకు నీరు అందించాలన్నది ప్రభుత్వ దృక్పథం అన్నారు. ఈ సమావేశంలో జలవనరుల శాఖ సలహాదారులు ఎం.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.




బీజేపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షున్ని సత్కరించిన

# ఏపీ బీజేపీ నేత కిలారు దిలీప్



ఏపీ బ్యూరో, ప్రతినిధి: భారతీయ జనతా పార్టీ కేంద్ర కార్యాలంలో భారతీయ జనతాపార్టీ కేంద్ర కార్యనిర్వాహక అధ్యక్షులు నితిన్ నబిన్ ను ఏపీ బీజేపీ నాయకులు కలిశారు. ఆయననును ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న రాజకీయపరిస్థితులపై చర్చించటం, వారిద్వారా అనేక సలహాలు తీసుకోవటం జరిగింది. ఈ కలయికలో కిలారి దిలీప్ తో పాటుతో అల్ ఇండియా మీడియా ఇంచార్జి అనిల్ బాలూని కూడా ఉండటం ఎంతో ఆనందదాయకంగా ఉందని కిలారు దిలీప్ అన్నారు. చిన్నప్పటి నుండి కష్టపడి బిజెపిని అంచెలంచలుగా ఎదిగి జాతీయ బిజెపి కార్యనిర్వాక అధ్యక్షులుగా నియమితులు కావడం

# దోమలను నియంత్రించాలి!

- ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలి
- ఓపెన్ డ్రెయినేజీలను ప్రతిరోజూ శుభ్రం చేయాలి!
- స్క్రబ్ టైఫస్ జ్వరాలపై ప్రజల్లో అవగాహన పెంచాలి
- నీటిలో క్లోరినేషన్ గురించి నేరుగా పరిశీలిస్తుండాలి
- కుక్కకాట్ల వల్ల జరిగిన మరణాలకు దారితీసిన కారణాలపై ఆడిట్ జరగాలి
- కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రాంతీయ సంచాలకులు డాక్టర్ అనురాధ
- వసతి గృహాల్లో జాయింట్ రాష్ట్ర టాస్క్ ఫోర్స్ కమిటీ తొలి భేటీ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : దోమలను పుట్టకుండా (యాంటీ లార్వా ఆపరేషన్), కుట్టకుండా (యాంటీ అడల్ట్) చర్యలు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని హైదరాబాదులోని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సీనియర్ ప్రాంతీయ సంచాలకులు డాక్టర్ అనురాధ సూచించారు. ఈ విధానాన్ని పకడ్బందీగా, ప్రత్యేక శ్రద్ధతో నిర్వహిస్తే కీటకజనిత వ్యాధులను నియంత్రించేందుకు సాధ్యమవుతుందని వెల్లడించారు అంటు వ్యాధుల (డెంగీ, మలేరియా, టైఫాయిడ్, ఇతర) నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలు, సలహాలు, సూచనల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ జాతీయ స్థాయి నిపుణులతో ఏర్పాటుచేసిన రాష్ట్ర స్థాయి టాస్క్ ఫోర్సు తొలి సమావేశం వర్చువల్ విధానంలో మంగళవారం సాయంత్రం జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర ప్రాంతీయ సంచాలకులు డాక్టర్ అనురాధ మాట్లాడుతూ రాష్ట్రంలో కుక్కలకాటువల్ల జరిగిన మరణాలపై అధ్యయనం చేయాలని సూచించారు. స్క్రబ్టైఫస్ జ్వరాలపట్ల ప్రజల్లో అవగాహన పెంచాలని, పొలం పనులు ముగించుకుని వచ్చిన వారు వెంటనే దుస్తులను మార్చుకోవాలని సూచించాలన్నారు నీటిలో క్లోరినేషన్ చేసేతీరును తరచూ సదరు పర్యవేక్షణ అధికారులు నేరుగా పరిశీలించడం ద్వారా ఫలితాలు మెరుగ్గా ఉంటాయని తెలిపారు చిన్నారులు కుష్ఠు వ్యాధులబారిన పడడానికి దారితీస్తున్న కారణాలపై పరిశీలన చేయాలన్నారు. ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లు, అగ్రికల్చర్, మున్సిపల్, పంచాయతీ రాజ్ శాఖ అధికారులను ర్యాపిడ్ రెస్పాన్స్ టీములో భాగస్వాములను చేయాలి ఓపెన్ డ్రెయినేజీలను ప్రతిరోజూ శుభ్రం చేయాలి. సంబంధిత ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పని చేస్తే ఫలితాలు ఉంటాయి అని పేర్కొన్నారు.

**జాయింటు ఇన్స్పెక్షన్లు చేయాలి! :** ప్రెసిడెంటు ఇన్ఫెక్షన్ కంట్రోల్ అకాడమీ ఆఫ్ ఇండియా డాక్టర్ రంగారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఉండే వసతి గృహాల్లోని పరిస్తితులను ఎప్పటికప్పుడు నేరుగా తనిఖీ చేసేందుకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ, సంక్షేమ శాఖలు, పంచాయతీ, మున్సిపల్, ఇతర సదరు శాఖల అధికారులతో కమిటీలను ఏర్పాటుచేయాలి. ఈ కమిటీలు తొలుత 15 రోజులకు, ఆ తరువాత నెలకొకసారి, పరిస్థితులు అదుపులోనికి వచ్చిన అనంతరం మూడు నెలలకొకసారి సంయుక్తంగా తనిఖీలు చేయాలి. తనిఖీలకు ముందు ఏయే అంశాలను నిశితంగా పరిశీలించాలో (చెక్ లిస్టు) తయారుచేసుకోవాలి. వీటికి అనుగుణంగా నిశిత పరిశీలన జరుగుతుంటే వసతి గృహాల్లో పరిస్థితులు మెరుగుపడతాయి. ఆయా ప్రాంతాల్లోని కేసుల నమోదు ((హాటుస్పాట్సు)కు అనుగుణంగా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు గట్టి చర్యలు తీసుకోవాలి ఈ ప్రాసెస్ ప్రతి ఏడాది నిరంతరం జరుగుతుండాలి. అవుటు బ్రేక్స్ రిపోర్టులపై విశ్లేషణ జరగాలి స్క్రబ్టైఫస్ జ్వరాలవంటి వాటిపై వైద్య సిబ్బంది, అనుసంధానంగా ఉండే ఇతర శాఖల సిబ్బందికి శిక్షణ ఇవ్వాలి అని పేర్కొన్నారు.

**ఫీవర్ క్లినిక్కులు నిర్వహించాలి! :** కర్ణాటకలోని కస్తూర్బా మెడికల్ కాలేజీ మైక్రోబయాలజీ చిరంజయ్ ముఖోపాధ్యాయ మాట్లాడుతూ ప్రస్తుత అనుభవాలు దృష్టిలో పెట్టుకుని ప్రతి ఏడాది తురకపాలెంలో ప్రత్యేకంగా ఫీవర్ క్లినిక్కులు ముఖ్యంగా వర్షాకాలానికి ముందుగానే నిర్వహించాలి. ఇందుకు అనుగుణంగా ప్రజల్లో అవగాహన తీసుకొచ్చి, జ్వరాలపట్ల అప్రమత్తం చేయాలి. దీనివల్ల జ్వరాల నియంత్రణ (అవుటు బ్రేక్)కు సాధ్యమవుతుంది. ఆధునిక సౌకర్యాలతో ల్యాబుల సామర్థ్యాన్ని పెంచాలి. దీనివల్ల సదరు ప్రాంతాల్లో సేకరించే నమూనాలను పరీక్షించేందుకు వీలవుతుంది అని పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ (ఎన్.సి.డి.సి.) అడిషనల్ డైరెక్టర్ హిమాన్షుచౌహాన్ రాష్ట్ర కమిటీ ఏర్పాటును స్వాగతించారు. రాష్ట్ర ప్రభుత్వ చర్యలకు తమ వంతు పూర్తి సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. కుష్టువ్యాధి నిపుణులు డాక్టర్ నరసింహారావు కూడా మాట్లాడిన వారిలో ఉన్నారు.

**తురకపాలెం జునోటిక్ పరీక్షల రిపోర్టులు నెగిటివ్! :** రాష్ట్ర పశు సంవర్ధక శాఖ ముఖ్య అధికారి మాట్లాడుతూ బ్రూసెల్లోసిస్ అనే జునోటిక్ (జంతువులు నుంచి మనుషులకు వ్యాప్తిచెందే) వ్యాధికి సంబంధించి సిరో మానిటరింగ్, సిరో సర్వైలెన్స్ చేస్తున్నామన్నారు జంతువుల్లో లెప్టోస్పైరోసిస్ తీవ్రత గుర్తించేందుకు టెస్టింగ్ చేస్తున్నామన్నారు. ఇప్పటికే 2,061 నమూనాలను పరీక్షించామని తెలిపారు. తురకపాలెంలో జునోటిక్ పరీక్షలు చేయగా నెగిటివ్ వచ్చాయన్నారు మున్సిపల్ శాఖ అధికారి మాట్లాడుతూ ఇప్పటివరకు ఏడు లక్షల వీధి కుక్కలకు ర్యాబిస్ వ్యాక్సిన్ చేశామన్నారు. 39 కుటుంబ నియంత్రణ కేంద్రాలను నడుపుతున్నామన్నారు. చివరిగా రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్ మాట్లాడుతూ తొలి టాస్క్ ఫోర్సు సమావేశంలో చర్చించిన మేరకు నాలుగు వారాల్లో చర్యలు తీసుకునేందుకు ప్రయత్నిస్తామన్నారు. ఈ సమావేశంలో డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ డాక్టర్ పద్మావతి, అదనపు, సంయుక్త సంచాలకులు, వైద్యులు సుబ్రహ్మణ్యేశ్వరి, మల్లీశ్వరి, ఇతర అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో పాల్గొన్న వక్తలు టాస్కోర్సు కమిటీ ఏర్పాటును ఆహ్వానించారు.

# రాజధాని అమరావతికి పర్యాటక శోభ

- కృష్ణా తీరంలో మెరీనా వాటర్ ఫ్రంట్
- సీఆర్డీఏ, ఏడీసీఎల్ ఆర్థికంగా బలోపేతంపై దృష్టి
- వీధిశూల ప్లాట్లకు ప్రత్యామ్నాయ కేటాయింపు
- 57వ సీఆర్డీఏ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాజధాని ప్రాంతంలోని కృష్ణా నదీ తీరాన్ని మెరీనా వాటర్ ఫ్రంట్‌గా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. దీనికి సంబంధించి ప్రతిపాదనలకు ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన సీఆర్డీఏ అథారిటీ సమావేశం ఆమోదాన్ని తెలియజేసింది. మెరీనా వాటర్ ఫ్రంట్‌లో భాగంగా జెట్టీలు, టూరిజం లీజర్ బోట్లు, ఫుడ్ ప్లాజాలు, ల్యాండ్ స్కేప్ పనులను పీపీపీ విధానంలో చేపట్టేందుకు టెండర్లు పిలవాలని సీఎం సూచించారు. వాటర్ ఫ్రంట్ రూపకల్పనకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. రివర్ ఫ్రంట్‌తో పాటు వాటర్ స్పోర్ట్స్ యాక్టివిటీ ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. బ్లూ- గ్రీన్ సిటీగా అమరావతిని తీర్చిదిద్దే క్రమంలో అంతర్గత కాలువల నిర్మాణం, సుందరీకరణ పనులు జరగాలన్నారు. ప్రకాశం బ్యారేజీ ఎగువన నిర్మించే నూతన బ్యారేజ్‌తో రాజధానికి నీటి వనరులు సమకూరతాయని వివరించారు. కృష్ణానదికి ఇరు వైపులా అద్భుతమైన వాటర్ ఫ్రంట్ అభివృద్ధి చేసుకోవచ్చని సూచించారు. నదిలో ఉన్న ఐ ల్యాండ్స్‌ను పర్యాటకపరంగా అభివృద్ధి చేసుకునే దానిని పరిశీలించాలని చెప్పారు.

**రాజధానిలో అనాథ మైనర్లకు పెన్షన్ :** ల్యాండ్ పూలింగ్ స్కీంలో భాగంగా రాజధానిలో భూమి లేని నిరుపేదలకు ఇస్తున్న పెన్షన్లను మైనర్లయిన అనాథలకు కూడా వర్తింప చేసేందుకు సమావేశంలో ఆమోదం తెలిపారు. ఇకపై తల్లిదండ్రులను కోల్పోయిన మైనర్లకు నెలకు రూ.5,000 చొప్పున పెన్షన్ రూపంలో అందిస్తారు. మరోవైపు ఏపీ సీఆర్డీఏలో పలు కేడర్లకు సంబంధించి మొత్తం 754 పోస్టులకు సంబంధించిన ర్యాటిఫికేషన్‌కు అథారిటీ ఆమోదం తెలిపింది. అలాగే, రైతులకు ఇచ్చిన రిటర్నబుల్ ప్లాట్లలో 112 వీధి శూల కలిగిన ప్లాట్లకు బదులుగా మరోచోట ప్లాట్ల కేటాయింపునకు అంగీకరించింది. అయితే మ్యుటేషన్ అవ్వని, థర్డ్ పార్టీకి విక్రయించని ప్లాట్ల వరకు ఈ వెసులుబాటు కల్పించారు. రైతులకు ఏ ఇబ్బందీ లేకుండా చూడాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సూచించారు.



**ఖతార్ తరహాలో స్పోర్ట్స్ సిటీకి అధ్యయనం :** అమరావతి డెవలప్మెంట్ కార్పోరేషన్, సీఆర్డీఏ ఆర్థికంగా బలోపేతం అయ్యేలా చర్యలు చేపట్టాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. ఇందుకు సంబంధించి రెవెన్యూ మోడల్స్‌ను అధ్యయనం చేయాలని, ఆస్తులను సమకూర్చుకుని సుస్థిర ఆదాయం పొందేలా రెండు సంస్థలు ఎదగాలని సీఎం స్పష్టం చేశారు. స్పోర్ట్స్ సిటీ వంటి ప్రాజెక్టుల కోసం ఖతార్ మోడల్ ను అధ్యయనం చేయాలన్నారు. అమరావతిలో చేపట్టిన రాజధాని నిర్మాణం పనులు నిర్దేశిత గడువులోగా పూర్తయ్యేలా చూడాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ సమావేశానికి మంత్రులు నారాయణ, సీఎస్ విజయానంద్, పురపాలక-సీఆర్డీఏ-ఆర్థిక శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# భోగాపురంపై వైసీపీ క్రెడిట్ చోరీ రాజకీయాలు

- ఎస్పీవీని ఏర్పాటు చేయడం నుండి కీలకమైన పర్యావరణ అనుమతులు వరకు అన్ని అనుమతులు తెచ్చింది చంద్రబాబే
- కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి క్రెడిట్‌ను నిస్సిగ్గుగా వైసీపీ తన ఖాతాలో వేసుకోవాలని చూస్తోంది
- జగన్‌కు ఉన్నది క్రిమినల్ క్రెడిట్ చరిత్ర.. దాన్ని ఎవరూ చోరీ చేయలేరు
- చంద్రబాబుకు ఉన్నది డెవలప్‌మెంట్ క్రెడిట్.. ఫేక్ ట్వీట్‌లతో దాని దరిదాపులకు కూడా జగన్ చేరలేడు
- 2026 జూన్ నెలలో ప్రధాని నరేంద్ర మోడీ, సీఎం చంద్రబాబు సహకారంతో ఉత్తరాంధ్ర కల సాకారం కానుంది
- స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : భోగాపురంపై వైసీపీ క్రెడిట్ చోరీ రాజకీయాలు చేస్తుందని, కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి క్రెడిట్ ను నిసిగ్గుగా వైసీపీ తన ఖాతాలో వేసుకోవాలని చూస్తోందని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మండిపడ్డారు. మంగళవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మీడియా సమావేశం నిర్వహించిన ఆయన భోగాపురం నిర్మాణానికి అంకురార్పణ నుండి ప్రారంభం వరకు అంతా చేసింది ముఖ్యమంత్రి చంద్రబాబే అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "భోగాపురం ఎయిర్‌పోర్టుతో తమకు ఏ మాత్రం సంబంధం లేకపోయినా, అంతా తామే చేశామన్నట్లు వైసీపీ నేతలు బిల్డప్‌లు కొట్టడం హాస్యాస్పదం. ప్రభుత్వం చేపట్టే ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని తమ ఖాతాలో వేసుకోవాలన్న ప్రయత్నమే వైసీపీ రాజకీయ ధోరణి. ఆధారాలు లేకుండా క్రెడిట్ మొత్తం మాకే దక్కుతుందని నిస్సిగ్గుగా చెప్పడం క్రెడిట్ చోరీకి పరాకాష్ట. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి అంకురార్పణ చేసిన ఘనత పూర్తిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుదే" అని స్పష్టం చేశారు.

**ఈ జీవోలు, కేంద్ర ప్రభుత్వ అనుమతులపై చర్చకు వైసీపీ నేతలు సిద్ధమా?**

"2015 ఫిబ్రవరి 19న బెంగళూరులో జరిగిన అంతర్జాతీయ ఎయిర్ షోలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, నాటి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి అశోక్ గజపతి రాజు (ప్రస్తుత గోవా గవర్నర్), కేంద్రమంత్రి సుజనా చౌదరి పాల్గొని, భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ఏర్పాటు చేయనున్నట్లు అధికారికంగా చంద్రబాబు ప్రకటించారు.

**అనంతరం:-** 2015 ఫిబ్రవరి 25న జీవో నెం.63 జారీ చేసి ఎయిర్‌పోర్టు నిర్మాణానికి ప్రత్యేక సంస్థ ఏర్పాటు చేసింది చంద్రబాబే. 07.10.2015న జీవో నెం.20 జారీ చైర్మన్ సహా కీలక అధికారుల నియమించింది చంద్రబాబే. 14.10.2015న భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ కార్పొరేషన్ ఎండీగా డా. ఎం. వెంకటేశ్వర్లు నియమించింది చంద్రబాబే.భూసేకరణ కోసం అధికారులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేస్తూ జీవో నెం.254 జారీ చేసింది చంద్రబాబు ప్రభుత్వం. 27.01.2016న కేంద్ర ప్రభుత్వం సైట్ క్లియరెన్స్ ఇస్తూ అధికారిక లేఖ ఇచ్చింది. ప్రకటించిన ఏడాదిలోనే ఈ క్లియరెన్స్ తెచ్చిన ఘనత చంద్రబాబుదే. 09.06.2016న భూములు ఇచ్చిన రైతులు నష్టపోకూడదనే ఉద్దేశంతో జీవో నెం.64 జారీ చేసి, అత్యధిక నష్టపరిహార ప్యాకేజీ ప్రకటించింది చంద్రబాబే.07.10.2016న కేంద్ర ప్రభుత్వంనుంచి ఇన్-ప్రిన్సిపల్ అప్రూవల్‌ను కూడా చంద్రబాబు సాధించారు.10.03.2017న జీవో నెం.39, 76ల ద్వారా స్టీరింగ్ కమిటీ, నెగోషియేషన్ కమిటీలను ఏర్పాటు చేసి పనులకు మరింత వేగం తీసుకువచ్చింది చంద్రబాబే.ఏ ప్రాజెక్టుకు అయినా కీలకమైన పర్యావరణ అనుమతులు కూడా నాటి కేంద్ర మంత్రి అశోక్ గజపతి రాజు సహకారంతో చంద్రబాబే తెచ్చారు. 14.08.2017న కేంద్ర పర్యావరణ శాఖ అధికారికంగా క్లియరెన్స్ లెటర్ జారీ చేసింది.ఇన్ని స్పష్టమైన ఆధారాలు ఉన్నప్పటికీ, "అన్ని అనుమతులు మేమే తెచ్చాం" అని వైసీపీ నేతలు చెప్పడం అసలైన క్రెడిట్ చోరీ. మీ మాటలకు ఏమైనా ఆధారాలున్నాయా జగన్మోహన్ రెడ్డి?" అంటూ వైసీపీకి సవాల్ విసిరారు.

**చంద్రబాబుది డెవలప్మెంట్ రికార్డ్ జగన్‌ది క్రిమినల్ ట్రాక్ రికార్డ్ :** "అబద్ధానికి పాంట్, చొక్క తొడిగితే జగన్ రెడ్డిలానే ఉంటుంది. 2019కి ముందు "విమానాశ్రయం అవసరమా?", "నిర్మాణాన్ని అడ్డుకుంటాం", "రైతులకు భూములు తిరిగిచ్చేస్తాం" అన్న జగన్ రెడ్డి, నేడు క్రెడిట్ మాటలు మాట్లాడడం సిగ్గుచేటు. 201419 మధ్య భూసేకరణపై రూ.750 కోట్లు ఖర్చు చేస్తే, 201924 మధ్య వైసీపీ ప్రభుత్వం ఖర్చు చేసింది కేవలం రూ.200 కోట్లు మాత్రమే. రియల్ ఎస్టేట్ ప్రయోజనాల కోసం జీఎంఆర్‌ను బెదిరించి జగన్ రెడ్డి లాక్కున్న 500 ఎకరాలను తిరిగి ఎయిర్‌పోర్టు కార్పొరేషన్‌కు కేటాయించిన ఘనత కూడా చంద్రబాబుదే. ప్రపంచంలోనే అతిపెద్ద (మెయింటెనెన్స్ రిపేర్ ఓవర్‌హాల్)ను భోగాపురానికి తీసుకువచ్చింది చంద్రబాబే. అంటే ఏంటో కూడా తెలియని జగన్ రెడ్డి అభివృద్ధి గురించి మాట్లాడడం విడ్డూరం. చంద్రబాబుకు డెవలప్‌మెంట్ ట్రాక్ రికార్డ్ ఉంది.. జగన్‌కు ఉన్నది క్రిమినల్ ట్రాక్ రికార్డ్. జగన్ ట్రాక్ రికార్డ్ ను ఎవ్వరూ అందుకోలేదు.. చంద్రబాబు డెవలప్‌మెంట్ రికార్డ్ దరిదాపుల్లో కాడ జగన్ రాలేదు. ఫేక్ ట్వీట్‌లతో అభివృద్ధి చరిత్రను చెరిపేయలేరు" అని అన్నారు.

కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడి పట్టుదల అభినందనీయం "నాడు ఈ విమానాశ్రయం గ్రౌండ్ కావడానికి సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి అశోక్ గజపతి రాజు కృషి చేస్తే నేడు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు పట్టుదలతో ప్రారంభానికి సిద్ధమవుతోంది. పనులను దగ్గరుండి సమీక్షిస్తూ, చంద్రబాబు ఆదేశాలను సవాల్‌గా స్వీకరించి నిర్దేశించిన గడువుకు 2026 డిసెంబర్ నెలకంటే 6 నెలల ముందే అంటే 2026 జూన్ నాటికే పూర్తి చేసి ప్రారంభించేలా చర్యలు తీసుకున్నారు. మొన్న రామ్మోహన్ నాయుడు సారథ్యంలో ట్రయల్ రన్‌ను విజయవంతంగా పూర్తి చేయడం ఒక చారిత్రాత్మక ఘట్టం. ఉత్తరాంధ్ర ప్రాంత భవితవ్యాన్ని మార్చే ఈ అంతర్జాతీయ విమానాశ్రయం కనెక్టివిటీ, ఉపాధి, అభివృద్ధికి కొత్త దిశ చూపనుంది. గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ, గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది" అని తెలిపారు.

ఈ సందర్భంగా రాష్ట్రంలో ఏవియేషన్ అకాడమీ ఏర్పాటు చేస్తే విద్యార్థులకు సివిల్ ఏవియేషన్ రంగంలో మెరుగైన అవకాశాలు కలుగుతాయని యువనేత మంత్రి లోకేష్ చేసిన సూచనకు స్పందిస్తూ, మానసా ట్రస్ట్ ద్వారా దాదాపు 150 ఎకరాల భూమిని ఉచితంగా అందించిన గోవా గవర్నర్ అశోక్ గజపతి రాజు గారి పెద్దమనసు అభినందనీయం" అని సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# మానవ అక్రమ రవాణా బారిన గర్ల్ చైల్డ్స్ పడుతున్నారు

- ఆడబిడ్డల భద్రతకు పూర్తి హామీ ఇచ్చేలా కట్టుదిట్టమైన నివారణ చర్యలు
- సమస్యలు రాకముందే నివారణే ప్రభుత్వ ధ్యేయం
- మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి ఏ. సూర్యకుమారి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సమస్యలు ఉద్భవించిన తరువాత వాటికి పరిష్కారాలు వెతకడం కంటే, అవి తలెత్తకముందే కట్టుదిట్టమైన నివారణ చర్యలను అధికారులు సమర్థవంతంగా అమలు చేస్తే అనుకూల ఫలితాలు ఉంటాయని మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి ఏ. సూర్యకుమారి తెలిపారు. బందరు రోడ్డు బెంజ్ సర్కిల్ సమీపంలోని జెడ్ సూట్స్ హోటల్ లో మంగళవారం మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రాంతీయ స్థాయిలో బాలికల సంరక్షణ మరియు మానవ అక్రమ రవాణా నిరోధం పై శిక్షకులకు శిక్షణ అనే అంశం మీద శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఏ. సూర్య కుమారి హాజరై మాట్లాడుతూ.. బాలల రక్షణ, మహిళా సాధికారత కోసం మహిళలు, గర్ల్ చైల్డ్స్ కోసం ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టడంతోపాటు అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఈ పథకాల సమన్వయానికి ప్రతి జిల్లాలో డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ ను నోడల్ అధికారిగా నియమించినట్లు వెల్లడించారు. యువకుల కోసం 'యువ', బాలికల కోసం 'సఖి' గ్రూపులను ఏర్పాటు చేసి, రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 23 లక్షల మంది పిల్లలను గ్రూపులుగా చేశామన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, రెసిడెన్షియల్ సంస్థలు, బడి బయట పిల్లలతో సహా 100 శాతం కవరేజ్ సాధించడమే లక్ష్యమని చేస్తామన్నారు. ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది ప్రజల జీవితాలను ప్రభావితం చేస్తూ, వారి గౌరవాన్ని మానవ అక్రమ రవాణా దోచుకుంటుందన్నారు. కుటుంబ వ్యవస్థలో వస్తున్న మార్పులు, సోషల్ మీడియా ప్రభావం వల్ల యువత తప్పుదారిలోకి వెళ్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలు, పిల్లల భద్రతకు టోల్ ఫ్రీ నంబర్ 112, వన్-స్టాప్ సెంటర్స్ ద్వారా అత్యవసర సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సమస్యలు వచ్చిన తర్వాత కాకుండా, ముందస్తు నివారణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని, బాలల భద్రత, మహిళా సాధికారతలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలిపేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అధికారులకు కార్యదర్శి ఏ. సూర్యకుమారి తెలియజేశారు. ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు పద్మశ్రీ సునీతా కృష్ణన్ మాట్లాడుతూ... ట్రాఫికింగ్ విముక్తి, నివారణా కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ సామాజిక కార్యకర్త సునీతా కృష్ణన్ మానవ అక్రమ రవాణా బాధితుల దయనీయ పరిస్థితిని వివరించారు. సాంకేతికతకు ప్రతి ఒక్కరూ బాధితులుగానే ఉంటున్నారని, అక్రమ రవాణాలో చిక్కుకున్న అమ్మాయిలలో 2530 శాతం మంది హెచ్ఐవి బారిన పడుతున్నారని, వారు తీవ్ర శారీరక, మానసిక సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులను తిరిగి సాధారణ జీవితంలోకి తీసుకురావడం ఎంతో క్లిష్టమని, షెల్టర్ హోమ్స్ అనుభవాలే ఇందుకు నిదర్శనమని తెలిపారు.

మానవ అక్రమ రవాణాను అరికట్టడమే కాకుండా, అసలు జరగకుండా ముందస్తు నివారణ అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం ఏటా సుమారు 30 లక్షల మంది అక్రమ రవాణాకు గురవుతుండగా, అందులో 45 శాతం మంది




పిల్లలేనని తెలిపారు. వేశ్యావృత్తి మాత్రమే కాకుండా బాల కార్మికులు, అక్రమ దత్తతలు, అవయవ వ్యాపారం కోసం కూడా మహిళలు, పిల్లలు అక్రమ రవాణాకు గురవుతున్నారన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2003లోనే దేశంలో తొలిసారిగా అక్రమ రవాణా నిరోధక పాలసీని అమలు చేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో అందుతున్న సహకారాన్ని అభినందించారు.

కార్యక్రమంలో మిషన్ వాత్సల్య జాయింట్ డైరెక్టర్ ఎం. శిరీషా, మిషన్ శక్తి జాయింట్ డైరెక్టర్ (ఇన్ చార్జ్) ఎస్. నాగ శైలజ, జాయింట్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎస్. సునంద, అసిస్టెంట్ డైరెక్టర్ పి. లావణ్య, ఎన్టీఆర్ జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పీడీ షేక్ రుక్సానా సుల్తానా బేగం, నోడల్ ఆఫీసర్ సాయి శైలజ, ప్రజ్వల జూనియర్ డైరెక్టర్ మహ్మద్ అలీ, తదితరలు పాల్గొన్నారు.

# విజన్ 2047 లక్ష్యంగా పేదలకు సంక్షేమ ఫలాలు

- సామాజిక సంక్షేమ బోర్డును ఎత్తివేసిన జగన్
- విద్యార్థుల్లో వంశపారపర్యంగా వస్తున్న వ్యాధులు, ఇతర రుగ్మతలకు చికిత్స
- రాష్ట్ర సామాజిక సంక్షేమ బోర్డు చైర్మన్ పోతుల బాలకోటయ్య



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : విజన్ 2047 లక్ష్యంగా పేదలకు సంక్షేమ ఫలాలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందిస్తున్నారని రాష్ట్ర సామాజిక సంక్షేమ బోర్డు చైర్మన్ పోతుల బాలకోటయ్య అన్నారు. మంగళవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో నమ్మకంతో, అభిమానంతో, అశీస్సులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సామాజిక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేశారు. గత ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో సామాజిక సంక్షేమ బోర్డు పేరు కానీ, బోర్డు కానీ రాష్ట్రంలో ఎక్కడా వినిపించిన దాఖాలలు లేవు. గత ప్రభుత్వ పాలనలో ఈ సంక్షేమ బోర్డును రెండు నెలలు కొనసాగించి.. ఈ బోర్డుతో ఎటువంటి పని లేదని, ఈ బోర్డు బడుగులకు కానీ, ఎస్సీలకు కానీ, ఎస్టీలకు కానీ సంక్షేమ పథకాలు అమలు చేయాల్సిన అవసరమే లేదని జీఓ ఎంఎస్ నెం.8 తేది : 16-03-2023 ద్వారా ఈ బోర్డును మూసేశారు. నాటి ముఖ్యమంత్రి నా ఎస్సీ, నా ఎస్టీ అని అరిచి ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన బోర్డుతో పని లేదని మూసేశారు. జీఓ ఎంఎస్ నెం.32 27-06-2023 ద్వారా 04-08-2023 వరకు కొనసాగిస్తూ ఒక చైర్మన్ ను ఏర్పాటు చేశారు. ఈ బోర్డు ద్వారా రావాల్సిన పారితోషికం రావాల్సిందేమో 41 రోజులు నడిపించాడు. మళ్లీ ఈ బోర్డు జీఓ విడుదల చేసి పూర్తిగా నిధులు లేవని సామాజిక దేవాలయమైన గుడికి తాళం వేసేశారు. దీనిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గుర్తించి దాదాపుగా 70 ఏళ్లకు పైగా రాజ్యాంగ పరంగా ముఖ్యంగా ఎస్టీ, ఎస్సీల సంక్షేమానికి సంబంధించిన బోర్డు ఇది అని భావించి జీఓ నెం.284 25-11-2025 ద్వారా బోర్డును తిరిగి ప్రారంభించారు. ఈ రాష్ట్రంలో అణగారిన కులాలకు, ఎస్సీ, ఎస్టీలకు గానీ రాజ్యాంగ బద్ధంగా గానీ, సంక్షేమ పరంగా గానీ అందాల్సిన పథకాలను అందే విధంగా చూడాల్సిన బాధ్యతను బోర్డు భూజాన వేసుకుంది. కింద కులాలకు సంబంధించిన ఉపాధి, సంక్షేమం, భద్రతల మీద ఈ రోజున అంశాల మీద బోర్డు ప్రధానం ఆలోచన చేస్తుంది. మంత్రి నారా లోకేష్ అనాడు యువగళం పాదయాత్ర చేస్తున్న తరుణంలో గన్నవరం వచ్చినప్పుడు మ్యానిఫెస్టోలో త్రీదళ పథకం పెట్టాలని దళిత మ్యానిఫెస్టోను అందజేశాను. నేను ఏదైతే నారా లోకేష్ గారిని కోరానో... అదే బాధ్యతల్లోకే నేను వచ్చాను. శివుడికి ఎంతో ఇష్టమైన మారేడు పత్రాలు లాగానే ఉపాధి, సంక్షేమం, భద్రతను దృష్టిలో పెట్టుకుని కార్యచరణ చేపట్టాం. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల కాలంలో రాష్ట్ర ప్రభుత్వంతో పాటుగా సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయులు గార్ల ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాలు ఇటీవల నూతన సంవత్సరం సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అర్హులైన 4,400 ఎస్సీ లబ్ధిదారులకు లక్ష నుంచి రూ.3 లక్షల వరకు రుణాలు ఇచ్చేందుకు రూ.50 వేల సబ్సిడీతో రూ.63 కోట్లు మంజూరు చేస్తు జీఓ జారీ చేశారు. గతంలో ఎన్ఎఫ్ఎస్‌డీసీ కింద గానీ, ఎన్ఎఫ్ఎస్‌కేవై కింద గానీ పథకాలు తీసుకుని అ రుణానికి వడ్డీ చెల్లించలేక ఆందోళన కార్యక్రమాలను కూడా చేపట్టారు. మంత్రి గారు కూడా అ ధర్నా కార్యక్రమానికి వెళ్లి వారికి హామీ ఇచ్చారు. అలా కట్టాలేని పక్షంలో దళితులు 11,479 మందికి దాదాపు రూ.43 కోట్లు వడ్డీ మాఫీ చేశారు. అసలు కట్టేందుకు ఒక నాలుగు మాసలు వెసులుబాటు కల్పించారు. రాష్ట్రంలోని అన్ని ఎస్సీ సంక్షేమ హాస్టల్లో దాదాపు 1350 మంది శానిటరీ వర్కర్లను కూటమి ప్రభుత్వం జీఓ విడుదల చేసింది. ఇటీవల అనకాపల్లి పర్యటనలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక హస్టల్ ను సందర్శించి దాదాపు 70 వేల మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తామని ప్రకటించారు. విద్యార్థుల్లో వంశపరపర్యంగా వస్తున్న వ్యాధులను, ఇతర రుగ్మతాలను గానీ గుర్తించి వాటికి చికిత్స అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. హాస్టళ్లకు సంబంధించిన వసతి, భోజనం, భద్రత అన్ని విషయాల్లో కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. నా విద్యాభ్యాసం అంత కూడా సాంఘిక సంక్షేమ హాస్టళ్లలోనే జరిగింది. నేను చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి వసతి గృహాల మీద పత్రికల్లో వస్తున్న వార్తలను చూసి మనస్తాపం చెంది.. ప్రతి ఆదివారం "వారం వారం సంక్షేమ ఆదివారం" అని కార్యక్రమాన్ని చేపట్టి రాష్ట్రంలో ఉన్న అన్ని హాస్టళ్లను పరిశీలిస్తున్నాను. అక్కడి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుంటున్నాను. ఈ పర్యటనలు అన్ని ముగిసిన తరువాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి నివేదిస్తాను. గతంలో ఏ ఒక్క మంత్రి గానీ, ఎమ్మెల్యే గానీ సంక్షేమ హాస్టళ్లను పట్టించుకోలేదు. కానీ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత చంద్రపాడులో, అనకాపల్లిలో సంక్షేమ హాస్టళ్లను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సందర్శించారు. ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలతో పాటు రాష్ట్రంలో ఎస్టీ, ఎస్సీ విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన హాస్టళ్లను గానీ, వారి భద్రతలపై ప్రత్యేక చోరవ తీసుకుంటుంది. 2024 ఎన్నికల్లో వైసీపీ తన ఐదేళ్ల అరాచక పాలనను ప్రజలు దృష్టిలో పెట్టుకుని వారికి కేవలం 11 సీట్లు మాత్రమే కట్టబెట్టి కూటమికి 164 సీట్లు కట్టబెట్టి అత్యధిక మెజార్టీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. కూటమి ప్రభుత్వంపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ.. వారికి ఇచ్చిన హామీల్లో దాదాపు 18 నెలల కాలంలోనే 90 శాతం హామీలు అమలు చేసి చూపించింది. అమరావతిలో జనసంచారం జరుగుతుంది.. అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువల వస్తున్నాయి. ఒక రోజునే 17 బ్యాంకులు తమ కార్యాలయాల కోసం శంకుస్థాపనలు చేసుకున్నాయి. గుంటూరులో తెలుగు మహాసభలు నిర్వహిస్తున్నాం.. దేశవిదేశాల నుంచి ప్రముఖులు వస్తున్నారు.. వారి చేత "అమ్మ" అని అనిపిస్తున్నాం. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో "అమ్మ" అనే మాట లేదు.. బూతులు మాత్రమే ఉండేవి. రప్పా.. రప్పా పార్టీతో బడుగులు ఎంత దూరంగా ఉంటే అంతా మంచిదనేది నా సూచన. ఇటీవల జగన్ రెడ్డి పుట్టినరోజు వేడుకల్లో బడుగులే గొర్రెల తలలను నరికి అ రక్తం జగన్ రెడ్డి ఫ్లెక్సీలను ఎందుకు పూయాలి.. నిన్న గన్నవారానికి జగన్ రెడ్డి వచ్చాడు.. వారి పార్టీ నాయకులు దేవినేని అవినాష్, పేర్ని నాని, కొడాలి నాని, విడదల రజిని, అర్కే రోజా పూలబోకేలతో నూతన సంవత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఏ పూలబోకేలే ఎందుకు ఇవ్వాలి... గొర్రెను తీసుకు వెళ్లి ఆయన ముందు బలి ఇవ్వొచ్చు కదా.. రాయలసీమ ఫ్యాక్షన్ గొడవల్లో దాదాపు మరణించిన వారు అంతా కూడా బడుగులు, బలిజలే.. పూస్తేలు తెగిన ప్రతి ఇళ్లు దళితులదే.. తాళిబొట్లు తెగిన ప్రతి అడబిడ్డ బడుగు బలహీనులే.. ఏ పెత్తందారి కుటుంబంలో తాళిబొట్లు తెగిందిలేదు.. నాయకులను అభిమానించవచ్చు.. కానీ నాయకుల పేరు మీద రక్త అభిషేకాలు చేయాల్సిన అవసరం లేదు. 2029 ఎన్నికల్లో 88 సీట్లు మ్యాజిక్ ఫిగర్ దాటగానే పసుపు చొక్క వేసుకునేందుకు భయపడతారని బెదిరిస్తారా..? ఎవరి కళ్లలో ఆనందం చూడటానికి ఇలా విచ్చలవిడిగా మాట్లాడుతున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , మంత్రినారా లోకేష్ కనిపించడం లేదు.. ఎవరికి చెప్పకుండా విదేశాలకు వెళ్లిపోయారు. మహేష్ బాబును చూసి సమంత బుంగా మూతి పెట్టుకున్నట్లుగా వైసీపీ నాయకులు బుంగా మూతి పెట్టుకోవడం ఎంటి..? వారి ఎక్కడికి.. ఎందుకు వెళ్లారో మాకు తెలుసు.. రాష్ట్ర ప్రజలకు తెలుసు.. నిలువు కాళ్ల మీద రాష్ట్ర అభివృద్ధి కోసం ఎంత పరితపిస్తున్నారో మాకు తెలుసు.. రాష్ట్ర ప్రజలకు తెలుసు.. ఒట్టి అబద్ధాలతో కాలం వెలదీస్తున్న వైసీపీ నాయకులు ఇంకా ఎంత కాలం బతుకుతారు ఈ అబద్ధాల మీద అని ప్రశ్నిస్తున్న.. భోగాపురం వెళ్లేందుకు ఎర్ర బస్సుకే దిక్కు ఎయిర్‌పోర్టు ఎందుకు అని మాట్లాడారు.. కానీ, ఇటీవల జరిగిన ట్రైల్ రన్ కార్యక్రమం సందర్భంగా క్రెడిట్ జగన్ రెడ్డికే దక్కుతుందని క్రెడిట్ చోరీ పాల్పడుతున్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతల కోసం కూటమి ప్రభుత్వం చాలా సిరియస్ గా కట్టుబడి ఉంది.. మీరు రాజకీయాల మోజులో పడి.. పార్టీల మోజు పడి.. రప్పా రప్పా మీకేదో నాలుగు రాళ్లు ఇస్తుందని చెప్పి ఏది పడితే అది చేయాటానికి ప్రయత్నిస్తే మీరే నష్టపోతారు. అందుకని కొన్ని రాజకీయ పార్టీలతో జాగ్రత్తగా ఉండాలి.. చాలా ప్రమాదకరం.." అని అన్నారు.

సూర్య
బుధవారం 7 జనవరి 2026

## స్వయం సమృద్ధి దిశగా భారత్!

భారతదేశ వ్యవసాయ రంగంలో ఒక చారిత్రాత్మక మార్పు చోటుచేసుకుంది. చైనాను అధిగమించి ప్రపంచంలోనే అతిపెద్ద వరి ఉత్పత్తిదారుగా భారత్ అవతరించడం మన దేశ ఖ్యాతిని చాటిచెబుతోంది. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ వెల్లడించిన గణాంకాల ప్రకారం, భారతదేశ వరి ఉత్పత్తి 150.18 మిలియన్ టన్నులకు చేరుకోగా, చైనా 145.28 మిలియన్ టన్నుల వద్ద నిలిచింది. ఈ ఘనత సాధించడం వల్ల భారత్ ఇప్పుడు విదేశీ మార్కెట్లకు భారీగా బియ్యాన్ని ఎగుమతి చేసే స్థితికి చేరుకుంది. ఈ సందర్భంగా ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన 25 రకాల పంటలకు చెందిన 184 రకాల మెరుగైన విత్తనాలను కూడా మంత్రి ఆవిష్కరించారు. వీటిలో 122 రకాల ధాన్యాలు, ఆరు రకాల పప్పుధాన్యాలు, 13 రకాల నూనెగింజలతో పాటు చెరకు, పత్తి, జూట్ మరియు పొగాకు రకాలు కూడా ఉండటం విశేషం. ఈ అధిక దిగుబడిని ఇచ్చే విత్తనాలు నేరుగా రైతులకు చేరినప్పుడే వ్యవసాయ రూపురేఖలు మారుతాయని, తద్వారా పప్పుధాన్యాలు మరియు నూనెగింజల ఉత్పత్తిలో కూడా స్వయం సమృద్ధి సాధించవచ్చని మంత్రి ఆకాంక్షించారు.

దేశం ఇటువంటి అద్భుతమైన వృద్ధిని సాధిస్తున్న తరుణంలో, పెరుగుతున్న జనాభా అవసరాలను తీర్చడం కోసం భవిష్యత్తు ప్రణాళికలు చాలా ముఖ్యం. రాబోయే కాలంలో ఆహార భద్రతను నిర్ధారించడానికి సాగు విస్తీర్ణం పెంచడమే కాకుండా, పండించిన పంటను భద్రపరిచేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలి. ముఖ్యంగా కోల్డ్ స్టోరేజీలు, గిడ్డంగులు మరియు రవాణా సౌకర్యాలను గ్రామ స్థాయి నుంచే బలోపేతం చేయాలి. ఇలా చేయడం వల్ల రైతులు పండించిన పంట వృథా కాకుండా నేరుగా వినియోగదారులకు చేరుతుంది. అలాగే దేశంలో నిరుపయోగంగా ఉన్న బంజరు భూములను ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలకు అప్పగించి అభివృద్ధి చేయడం వల్ల ఆధునిక వ్యవసాయ పద్ధతులు అమల్లోకి వస్తాయి. ఈ భూములను సాగులోకి తీసుకురావడం ద్వారా దేశీయ అవసరాలు తీరడమే కాకుండా ఎగుమతుల ద్వారా విదేశీ ఆదాయం కూడా పెరుగుతుంది.


వ్యవసాయ రంగంలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగం నేటి కాలంలో అత్యవసరం. డ్రోన్ టెక్నాలజీ, కృత్రిమ మేధస్సు మరియు సెన్సార్ల సహాయంతో పంటల పెరుగుదలను పర్యవేక్షించడం ద్వారా తక్కువ శ్రమతో ఎక్కువ ఫలితాలను పొందవచ్చు. అలాగే నేల ఆరోగ్యాన్ని కాపాడటానికి రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. మోతాదుకు మించి ఎరువులు వాడటం వల్ల భూమి నిస్సారం కావడమే కాకుండా పర్యావరణానికి కూడా హాని కలుగుతుంది. దీనికి బదులుగా సేంద్రీయ ఎరువులు మరియు శాస్త్రవేత్తలు రూపొందించిన వాతావరణ మార్పులను తట్టుకునే విత్తనాలను ప్రోత్సహించాలి. నీటి సంరక్షణ కోసం సూక్ష్మ సేద్యం మరియు తుంపర సేద్యం వంటి పద్ధతులను అవలంబించడం ద్వారా ప్రతి నీటి బొట్టును సద్వినియోగం చేసుకోవాలి. ఈ సమగ్రమైన మార్పుల ద్వారానే భారతదేశ ప్రపంచ వ్యవసాయ రంగానికి వెన్నెముకగా నిలవడమే కాకుండా, తన కోట్లాది జనాభాకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించగలదు.

భారతదేశం వరి ఉత్పత్తిలో అగ్రస్థానానికి చేరుకోవడం ఒక గొప్ప ఆరంభం మాత్రమే, కానీ ఈ ప్రగతిని నిలబెట్టుకోవడానికి మరియు భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కోవడానికి మరిన్ని నిర్మాణాత్మక చర్యలు అవసరం. దేశంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఆహార డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో, కేవలం వరి మాత్రమే కాకుండా పప్పుధాన్యాలు మరియు నూనెగింజల సాగులో కూడా ఇదే స్థాయి వృద్ధిని సాధించాల్సి ఉంది. దీనికోసం శాస్త్రవేత్తలు రూపొందించిన వాతావరణ మార్పులను తట్టుకోగల విత్తనాలను మారుమూల గ్రామాల్లోని ప్రతి రైతుకు చేరవేయడం అత్యంత కీలకం. అధిక దిగుబడిని ఇచ్చే విత్తనాల వినియోగం ద్వారా తక్కువ భూమిలో ఎక్కువ ఆహారాన్ని పండించే దిశగా అడుగులు వేయాలి. దీనివల్ల పెరుగుతున్న గృహ అవసరాలకు భూమిని కేటాయించినా, మిగిలిన వ్యవసాయ భూముల్లో జనాభాకు సరిపడా పంటలను పండించడం సాధ్యమవుతుంది.మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో రవాణా మరియు గిడ్డంగుల వ్యవస్థను పూర్తిస్థాయిలో ఆధునీకరించాలి. ప్రస్తుతం రైతులు పండించిన పంటలో గణనీయమైన భాగం సరైన నిల్వ సౌకర్యాలు లేక వృధా అవుతోంది. ఈ సమస్యను అధిగమించడానికి ప్రభుత్వం మరియు ప్రైవేట్ భాగస్వామ్యంతో ప్రతి మండల కేంద్రంలో శీతలీకరణ కేంద్రాలను ఏర్పాటు చేయాలి. అంతేకాకుండా, దేశవ్యాప్తంగా నిరుపయోగంగా పడి ఉన్న బంజరు భూములను మరియు సాగుకు వీలులేని ప్రాంతాలను కార్పొరేట్ సంస్థలకు దీర్ఘకాలిక లీజుకు ఇవ్వడం ద్వారా వాటిని సారవంతమైన భూములుగా మార్చవచ్చు. కార్పొరేట్ సంస్థలు తమ వద్ద ఉన్న అపారమైన పెట్టుబడి మరియు సాంకేతికతను ఉపయోగించి ఈ భూముల్లో పెద్ద ఎత్తున సాగు చేపట్టడం వల్ల ఉపాధి అవకాశాలు పెరగడమే కాకుండా దేశ ఆహార ఉత్పత్తి గణనీయంగా పెరుగుతుంది.

వ్యవసాయ రంగంలో సాంకేతిక విప్లవం రావాల్సిన అవసరం ఎంతో ఉంది. కృత్రిమ మేధస్సు మరియు ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ వంటి సాంకేతికతలను ఉపయోగించి నేల స్వభావాన్ని, తేమను మరియు పంటలకు సోకే చీడపీడలను ముందుగానే గుర్తించవచ్చు. డ్రోన్ల ద్వారా ఎరువులు మరియు పురుగుమందులను చల్లడం వల్ల సమయం ఆదా అవ్వడమే కాకుండా రసాయనాల వినియోగం కూడా తగ్గుతుంది. రసాయన ఎరువుల అతి వినియోగం వల్ల నేల సారం దెబ్బతినడమే కాకుండా పండించిన పంటల్లో విషతుల్యాలు చేరుతున్నాయి. కాబట్టి సహజ ఎరువులు మరియు జీవ ఎరువుల వాడకాన్ని ప్రోత్సహిస్తూ భూసారాన్ని కాపాడాలి. తక్కువ ఎరువులతో ఎక్కువ నాణ్యమైన పంటను పొందే విధంగా రైతులను చైతన్యపరచాలి. ఈ విధంగా సాంకేతికత, మౌలిక సదుపాయాలు మరియు ప్రకృతి సిద్ధమైన పద్ధతులను మేళవించడం ద్వారా భారతదేశం ప్రపంచానికి 'ఆహార ధాన్యాగారం'గా శాశ్వతంగా నిలిచిపోతుంది. వ్యవసాయ రంగంలో భారత్ సాధిస్తున్న ఈ విజయాలను సుస్థిరం చేయాలంటే ఉత్పత్తితో పాటు మార్కెటింగ్ మరియు నాణ్యత ప్రమాణాలపైన కూడా ప్రత్యేక దృష్టి సారించాలి. ప్రపంచ మార్కెట్లలో భారతీయ బియ్యానికి మరియు ఇతర ఆహార ఉత్పత్తులకు గిరాకీ పెరుగుతున్న నేపథ్యంలో, అంతర్జాతీయ నాణ్యత ప్రమాణాలను అందుకోవడం చాలా ముఖ్యం. దీని కోసం పంట కోత అనంతర సాంకేతికతలను మెరుగుపరచాలి. రైతులు పండించిన ధాన్యాన్ని మిల్లులకు తరలించే క్రమంలో జరిగే నష్టాన్ని తగ్గించడానికి ఆధునిక రైస్ మిల్లులు మరియు ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయాలి. కేవలం ముడి ధాన్యాన్ని ఎగుమతి చేయడం కంటే, దానిని విలువల ఆధారిత ఉత్పత్తులుగా మార్చి విదేశాలకు పంపడం ద్వారా దేశానికి ఎక్కువ విదేశీ మారక ద్రవ్యం లభిస్తుంది. మరోవైపు దేశీయ అవసరాల దృష్ట్యా, పప్పుధాన్యాలు మరియు నూనెగింజల ఉత్పత్తిలో మనం ఇంకా ఇతర దేశాలపై ఆధారపడటం ఒక సవాలుగా ఉంది. దీనిని అధిగమించేందుకు వరి సాగు చేసే కొన్ని ప్రాంతాలను ఈ ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్ళించేలా రైతులను ప్రోత్సహించాలి. పంట మార్పిడి పద్ధతిని అమలు చేయడం ద్వారా భూసారం పెరగడమే కాకుండా, పప్పుధాన్యాల సాగు వల్ల నేలలో నత్రజని శాతం సహజంగా పెరుగుతుంది. దీనివల్ల రసాయన ఎరువుల అవసరం క్రమంగా తగ్గుతుంది. ప్రభుత్వం ప్రతిపాదించిన వాతావరణ మార్పులను తట్టుకునే విత్తనాల వల్ల భవిష్యత్తులో వచ్చే కరువులు లేదా అకాల వర్షాల ప్రభావాన్ని తగ్గించి, స్థిరమైన దిగుబడిని పొందడం సాధ్యమవుతుంది.చివరగా, వ్యవసాయాన్ని ఒక లాభదాయకమైన వ్యాపారంగా మార్చడానికి డిజిటల్ విప్లవాన్ని రైతు ముంగిటకు తీసుకెళ్లాలి. ఈ-నామ్ వంటి వేదికల ద్వారా రైతులు తమ పంటను దేశంలో ఎక్కడైనా అమ్ముకునే సౌకర్యాన్ని మరింత సులభతరం చేయాలి. సాంకేతికత మరియు కార్పొరేట్ పెట్టుబడుల కలయికతో బంజరు భూములు పచ్చని పొలాలుగా మారితే, అది దేశ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఉత్తేజాన్ని ఇస్తుంది. పర్యావరణాన్ని కాపాడుకుంటూ, రసాయనాల వినియోగాన్ని తగ్గిస్తూ సాగించే ఈ వినూత్న వ్యవసాయ ప్రయాణం భారతదేశాన్ని ప్రపంచ వ్యవసాయ పటంలో తిరుగులేని శక్తిగా నిలబెడుతుంది. మన రైతుల కష్టం, శాస్త్రవేత్తల మేధస్సు మరియు ప్రభుత్వ ముందుచూపు కలగలిసి దేశాన్ని ఆహార భద్రతలో అగ్రగామిగా ఉంచుతాయి.

# పెట్టుబడులలో నంబర్ వన్‌గా ఏ.పీ

- చంద్రబాబు అనుభవం... లోకేష్ ఆలోచనలు కలగలుపు
- దేశ పాయిరిశ్రాయిమిక పటయిలో అగ్రుస్థాయినయిలో నిలుస్తున్న ఏపీ
- బ్యాంక్ ఆఫ్ బరోడా ఫోర్బ్స్ ఇండియా గణాంకాలతో సుస్పష్టం
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, సింగిల్ విండో సిస్టమ్ లతో అభివృద్ధి శరవేగం
- విద్యుత్, డిజిటల్ మౌలిక వసతులపై దృష్టి పెట్టిన ప్రభుత్వం





వాసంశెట్టి సుభాష్
కార్మికశాఖమంత్రి
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

పెట్టుబడుల ఆకర్షణలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నెంబర్ వన్ గా నిలపడంలో ఒకరేమో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అయితే మరొకరు మ్యాన్ ఆఫ్ యాక్షన్. వారే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడైతే మరొకరు ఆయన తనయుడు ,యువ మంత్రి నారా లోకేష్ .ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనికతకు, మంత్రి నారా లోకేశ్ నిబద్ధతకు నిదర్శనంగా.. పెట్టుబడుల ఆకర్షణలో దేశంలోనే ఏపీ నెంబర్ వన్ స్థానంలో నిలిచింది.అనుభువం, మిజున్ కలియిసియిుప్పుడు అభియివృుద్ధి ఎలా ఉయిటుయిదో ఆయిధ్రుప్రుదేుశ్ మరోుసాయిరి నిరూయిపియిచియిది. రాయిజుకీయ ఉద్దయిడుయిడు, సీఎం చయిద్రుబాయిబు నాయియుడు తన సుదీుర్ఘ అనుభయితో.. యువమంత్రి నారా లోకేష్ ఆలోచనలకనుగుణంగా సయిక్షుభయిలో ఉన్న రాయిష్ట్రాయిన్ని అతి తక్కువ కాయిలయిలోనే దేశ పాయిరిశ్రాయిమిక పటయిలో అగ్రుస్థాయినయిలో నియిలిపాయిరు. పాయిరిశ్రాయిమియికుమేత్తుల్లో భరోసా నియిపి 'ఇన్వెయిస్ట్యిమెయిట్ డెుస్టియినేుషుయిన్ ఆఫ్ ఇయిడియిుయా'గా తీయిర్చియిదిద్దాయిరు. సయిక్షేుమం అంటే కేయిమయిలం పథయికాల పయిమిణీ కాదు, సంపద సృష్టి అని నిరూయిపియిస్తుయిన్నాయిరు. ప్రయిుతి గడుయిపుకు ఫయిలాయిలు చేుర్చాయిలయిున్న దృుక్పుథయితో.. నవ్యాయిధ్ర ప్రుదేుశ్యిఅబశ్రీశ్రీయిను నిర్మియిస్తుయిన్నాయిరు. పారిశ్రామికాభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ సరికొత్త చరిత్ర సృష్టించింది. పెట్టుబడులను ఆకర్షించడంలో అగ్రరాష్ట్రాలను వెనక్కి నెట్టి దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది.
. బ్యాంక్ ఆఫ్ బరోడా తాజాగా విడుదల చేసిన నివేదిక, ఫోర్బ్స్ ఇండియా వెల్లడించిన గణాంకాలు ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి.

చంద్రబాబు,లోకేష్ లు తీసుకొచ్చిన స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, సింగిల్ విండో సిస్టమ్ వంటి సంస్కరణల ద్వారా పెట్టుబడిదారుల్లో పెరిగిన నమ్మకమే రాష్ట్రాన్ని టాప్ ప్లేస్‌కు చేర్చడంలో కీలకంగా నిలిచిందని చెప్పాలి. కేవలం 18 నెలల్లో ఏపీకి రూ.25 లక్షల కోట్ల పెట్టుబడులు, 26 లక్షల ఉద్యోగ అవకాశాలను కల్పించడమనేది తండ్రీతనయుల తపన వల్లే సాధ్యమవుతున్నది.ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడులకు గమ్యస్థానంగా మార్చడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ కృషి, వ్యూహాత్మక పనితీరు అద్వితీయం.

2026 ఆర్థిక సంవత్సరం మొదటి మూడు త్రైమాసికాల డేటాను పరిశీలిస్తే.. దేశం మొత్తానికి వస్తున్న పెట్టుబడులలో సింహభాగం ఆంధ్రప్రదేశ్ ఖాతాలోకే చేరుతోంది. తాజా గణాంకాల ప్రకారం, దేశవ్యాప్తంగా ప్రతిపాదిత పెట్టుబడులలో ఆంధ్రప్రదేశ్ వాటా ఏకంగా 25.3 శాతంగా నమోదైంది. అంటే, భారతదేశంలోకి పెట్టుబడి రూపంలో వస్తున్న ప్రతి నాలుగు రూపాయలలో ఒక రూపాయికి పైగా ఒక్క ఏపీకే వస్తోంది. ఇది సామాన్యమైన విషయం కాదు. ఒకప్పుడు గుజరాత్, మహారాష్ట్ర, తమిళనాడు వంటి రాష్ట్రాలు ఈ జాబితాలో ఆధిపత్యం చెలాయించేవి. కానీ నేడు పరిస్థితి మారింది. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ వాటా 25.3 శాతం ఉండగా, ఒడిశా 13.1శాతం, మహారాష్ట్ర 12.8శాతం, తెలంగాణ 9.5శాతం, గుజరాత్ 7.1శాతం పెట్టుబడులను ఆకర్షించాయి. రెండో స్థానంలో ఉన్న ఒడిశా (13.1%), మూడో స్థానంలో ఉన్న పారిశ్రామిక దిగ్గజం మహారాష్ట్ర (12.8%) కంటే ఏపీ దాదాపు రెట్టింపు వాటాను కలిగి ఉండటం గమనార్హం. ఇక పొరుగున ఉన్న తెలంగాణ (9.5%), ప్రధాని సొంత రాష్ట్రం గుజరాత్ (7.1%) ఏపీ దరిదాపుల్లో కూడా లేకపోవడం ఏపీ సాధించిన ప్రగతికి నిదర్శనం.

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే ఈ మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబుకున్న విజనరీ ఇమేజ్, పెట్టుబడిదారుల్లో ఆయన పట్ల ఉన్న నమ్మకం ప్రధాన ఆకర్షణగా నిలుస్తోంది. గతంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నినాదంతో ఏపీని ముందుకు తీస్కెళ్లిన చంద్రబాబు, ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ మంత్రంతో పారిశ్రామికవేత్తలను ఆకర్షిస్తున్నారు.మరోవైపు, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ చొరవ కూడా ఈ విజయానికి కీలక కారణం. దావోస్ వేదికగా జరిగిన ఒప్పందాలు కావచ్చు, అమెరికా పర్యటనల్లో దిగ్గజ కంపెనీలతో జరిపిన చర్చలు కావచ్చు.. లోకేశ్ దూకుడు పెట్టుబడుల వరదకు ద్వారాలు తెరిచింది. పెట్టుబడిదారులకు కావాల్సిన మౌలిక సదుపాయాలు, అనుమతుల్లో జాప్యం లేకపోవడం, ప్రభుత్వాధినేతలే స్వయంగా చొరవ తీసుకుని సమస్యలను పరిష్కరించడం వంటి అంశాలు కార్పొరేట్ వర్గాల్లో భరోసాను నింపాయి.

పెట్టుబడిదారులు గుజరాత్, మహారాష్ట్రలను కాదని ఏపీ వైపు మొగ్గు చూపడానికి కొన్ని బలమైన కారణాలు ఉన్నాయి. ఏపీకి సుదీర్ఘ తీరప్రాంతం ఉంది. ఎగుమతులు, దిగుమతులకు అనువైన ఓడరేవులు ఏపీ సొంతం. ఇది లాజిస్టిక్స్ పరంగా కంపెనీలకు పెద్ద ఊరట. ఏపీ ఇప్పుడు గ్రీన్ ఎనర్జీ హబ్ గా అవతరిస్తోంది. పునరుత్పాదక ఇంధన వనరుల విషయంలో ఏపీ ప్రభుత్వం తీసుకుంటున్న పాలసీలు రిలయన్స్, అదానీ వంటి బడా సంస్థలను ఆకర్షిస్తున్నాయి. పరిశ్రమల స్థాపనకు కావాల్సిన భూమి, నీరు సమృద్ధిగా ఉండటం మరో సానుకూల అంశం. నూతన ప్రభుత్వం తీసుకువచ్చిన పారిశ్రామిక విధానం పెట్టుబడిదారులకు రెడ్ కార్పెట్ పరుస్తోంది. ఇన్సెంటివ్స్ విషయంలో స్పష్టత ఇవ్వడం కలిసొచ్చింది. గుజరాత్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలు ఇప్పటికే పారిశ్రామికంగా సంతృప్త స్థాయికి చేరుకున్నాయనే వాదన ఉంది. అక్కడ భూ సేకరణ క్లిష్టంగా మారడం, ట్రాఫిక్, కాలుష్య సమస్యలు వంటివి కొత్త పెట్టుబడులకు అవరోధంగా మారుతున్నాయి. మరోవైపు తెలంగాణలో హైదరాబాద్ మినహా ఇతర ప్రాంతాలకు పరిశ్రమల విస్తరణ ఆశించినంతగా జరగకపోవడం, రాజకీయ అనిశ్చితి వంటి అంశాలు ఆ రాష్ట్ర వాటా 9.5 శాతానికి పరిమితం కావడానికి కారణమయ్యాయి.

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పెట్టుబడిదారుల స్నేహపూర్వక పాలన, అనుమతుల ప్రక్రియలో వేగం, రంగాల వారీగా ప్రత్యేక విధానాలు ఈ విజయానికి ప్రధాన కారణాలుగా చెప్పాలి.. ముఖ్యంగా ఓడరేవుల అభివృద్ధి, పారిశ్రామిక కారిడార్లు, లాజిస్టిక్స్ నెట్‌వర్క్, విద్యుత్, డిజిటల్ మౌలిక వసతులపై ప్రభుత్వం పెట్టిన దృష్టి పెట్టుబడిదారుల విశ్వాసాన్ని మరింత బలపరిచింది. తయారీ రంగం, పునరుత్పాదక ఇంధనం, ఎలక్ట్రానిక్స్, డేటా సెంటర్లు, మౌలిక వసతుల రంగాల్లో దేశీయంతో పాటు అంతర్జాతీయ పెట్టుబడులు భారీగా ఏపీ వైపు తరలివస్తున్నాయి. పెట్టుబడిదారులతో మంత్రి నారాలోకేష్ నిరంతరం నిర్వహిస్తున్న చర్చలు, స్పష్టమైన విధాన దిశ, పాలనలో పారదర్శకత ఈ ప్రవాహానికి బలమైన పునాదిగా నిలుస్తున్నాయి.కేవలం కాగితాల మీద ఒప్పందాలే కాకుండా, గ్రౌండ్ లెవెల్ లో పనులు మొదలయ్యేలా చూడటంలో ఏపీ ప్రభుత్వం చూపిస్తున్న శ్రద్ధ ఫలితాలను ఇస్తోంది. ఫోర్బ్స్ నివేదిక ఏపీ ప్రతిష్టను అంతర్జాతీయ స్థాయిలో పెంచింది. ఈ పెట్టుబడులు వాస్తవ రూపం దాల్చితే.. రానున్న రోజుల్లో లక్షలాది ఉద్యోగ అవకాశాలు, రాష్ట్ర ఆర్థిక ముఖచిత్రంలో సమూల మార్పులు తథ్యం.

ఏదేమైనా వచ్చే ప్రతి పెట్టుబడి కేవలం గణాంకంగా కాకుండా, క్షేత్రస్థాయిలో ఫ్యాక్టరీలు, ఉద్యోగాలు, ప్రజలకు ఆదాయ అవకాశాలుగా మారాలి. దీర్ఘకాలిక భాగస్వామ్యాలు, యువతకు ఉపాధి కల్పన ప్రాధాన్యతా దిశగా రాష్ట్రంలో ప్రస్తుతం విద్య, ఐటీ, పారిశ్రామిక రంగాల్లో లోకేష్ మార్క్ స్పష్టంగా కనిపిస్తున్నది.

# ట్రంప్ నిరంకుశత్వరౌ ప్రపంచ ప్రజాస్వామ్యానికి చరమగీతమా?

- రిజర్వేషన్ పరిమితిని అధిగమించి అనూహ్య విజయాలు
- అణచివేతకు ప్రతిఘటన, బహుజన పునరాగమన శంఖారావం
- ఎన్నికల రాజకీయ చరిత్రలో ఒక సామాజిక విప్లవం
- స్వాభిమానం సత్తా ఏపాటిదో చాటిన బడుగు జనం
- బీసీ ఎస్సీ ఎస్టీ బలగాన్ని బానిస సంకెళ్ల నుంచి విముక్తి దిశగా అడుగులు



తేజస్విని
హైదరాబాద్

నేటి మారుతున్న ప్రపంచ క్రమంలో, అమెరికా అగ్రరాజ్య హోదాను కేవలం రక్షణ కోసం కాకుండా, ఇతర దేశాల అంతర్గత వ్యవహారాల్లో ప్రత్యక్షంగా జోక్యం చేసుకోవడానికి ఒక సాధనంగా మారుతోంది. గతంలో దౌత్యపరమైన ఆంక్షలు లేదా చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించే పద్ధతి ఉండేది, కానీ ప్రస్తుత ట్రంప్ పరిపాలనలో cఅమెరికా ప్రథమంc అనే నినాదం కాస్తా cఅమెరికా ఆధీనంc అనే దిశగా సాగుతోంది. వెనిజులాలో జరిగిన సైనిక చర్య నుండి గ్రీన్‌లాండ్ వంటి ప్రాంతాలపై చూపిస్తున్న ఆధిపత్యం వరకు, ప్రతి అడుగు ఒక శక్తివంతమైన సామ్రాజ్యవాద విస్తరణను సూచిస్తోంది. ఇది కేవలం ఒకటి రెండు దేశాలకు పరిమితం కాకుండా, ఆసియా నుండి యూరోప్ వరకు ఉన్న అనేక సార్వభౌమ దేశాల ఉనికిని ప్రశ్నార్థకం చేస్తోంది. ఈ కొత్త తరహా విదేశీ విధానం ప్రపంచ ప్రజాస్వామ్య పునాదులను కదిలిస్తోంది. బలహీనంగా ఉన్న దేశాల వనరులను స్వాధీనం చేసుకోవడం, వ్యూహాత్మక ప్రాంతాలను మ్యాప్‌ల ద్వారా తమవిగా ప్రకటించుకోవడం వంటి చర్యలు అంతర్జాతీయ శాంతికి విఘాతం కలిగిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న చిన్న మరియు మధ్యతరహా దేశాలు ఇప్పుడు అమెరికా తదుపరి అడుగు ఎటువైపు ఉంటుందో అని భయాందోళనలకు గురవుతున్నాయి. ఇది ఒక కొత్త ప్రచ్ఛన్న యుద్ధానికి దారితీయడమే కాకుండా, ప్రజాస్వామ్య విలువల కంటే సైనిక బలమే ప్రధానమని నమ్మే ఒక ప్రమాదకరమైన ధోరణిని ప్రపంచవ్యాప్తం చేస్తోంది. అమెరికా అనుసరిస్తున్న ప్రస్తుత విదేశీ విధానాలు మరియు వివిధ దేశాలపై ట్రంప్ ప్రభుత్వం చూపిస్తున్న ఆధిపత్య ధోరణి గురించి మరింత లోతైన వివరణ ఇక్కడ ఉంది.

**వెనిజులా: వ్యూహాత్మక సైనిక దాడి, సంపూర్ణ నియంత్రణ ని** వెనిజులాలో అమెరికా చేపట్టిన చర్యలు అంతర్జాతీయ సమాజంలో పెను సంచలనాన్ని సృష్టించాయి. జనవరి 2026లో అమెరికా కమెండోలు నిర్వహించిన మెరుపు దాడిలో అధ్యక్షుడు నికోలస్ మదురోను మరియు ఆయన భార్యను బంధించి నేరుగా అమెరికాకు తరలించడం అనేది ఒక స్వతంత్ర దేశ సార్వభౌమాధికారాన్ని పూర్తిగా తుడిచిపెట్టడమే. మదురోపై గతంలోనే ఉన్న మాదకద్రవ్యాల అక్రమ రవాణా అభియోగాలను వాడుకుని, అమెరికా తన సైనిక శక్తిని ప్రయోగించి అక్కడ ఒక పెద్ద రాజకీయ మార్పును తీసుకువచ్చింది. ఈ దాడి వెనుక అసలు లక్ష్యం వెనిజులాలోని అపారమైన చమురు నిక్షేపాలు. ప్రపంచంలోనే అత్యధిక చమురు నిల్వలు కలిగిన దేశంగా వెనిజులాను తమ ఆధీనంలో ఉంచుకోవడం ద్వారా, అమెరికా ప్రపంచ ఇంధన మార్కెట్‌ను శాసించాలని చూస్తోంది. అంతేకాకుండా, దక్షిణ అమెరికాలో రష్యా మరియు చైనాలకు అత్యంత సన్నిహిత మిత్రదేశమైన వెనిజులాను దెబ్బతీయడం ద్వారా, ఆ శత్రు దేశాల ప్రభావాన్ని ఈ ప్రాంతం నుండి పూర్తిగా తొలగించాలని ట్రంప్ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం అక్కడ అమెరికా పర్యవేక్షణలో పరిపాలన సాగుతోంది, ఇది ఆ దేశ ప్రజాస్వామ్య అస్తిత్వాన్ని ప్రమాదంలో పడేసింది.

**క్యూబా: ఆర్థిక అణిచివేత –పరోక్ష హెచ్చరికలు :** క్యూబా గత ఆరు దశాబ్దాలుగా అమెరికాకు వ్యతిరేకంగా కమ్యూనిస్ట్ సిద్ధాంతాలతో నిలబడింది. కానీ నేడు, వెనిజులా నుండి వస్తున్న రాయితీ చమురు మరియు ఆర్థిక సాయం నిలిచిపోవడంతో క్యూబా అత్యంత దారుణమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ఈ బలహీనతను ట్రంప్ ప్రభుత్వం ఒక అవకాశంగా తీసుకుంది. క్యూబాను ఒక cవిఫల దేశంcగా ముద్రవేసి, ఆ దేశం తన పద్ధతులను మార్చుకోకపోతే లేదా అమెరికాకు లొంగకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించింది.

అమెరికా తన సముద్ర మార్గాలను ఉపయోగించి క్యూబాపై నౌకాదళ దిగ్బంధనాన్ని విధిస్తోంది. క్యూబాలోని కమ్యూనిస్ట్ వ్యవస్థను కూల్చివేసి, అక్కడ తమకు అనుకూలమైన పెట్టుబడిదారీ వ్యవస్థను ప్రవేశపెట్టడం అమెరికా ఉద్దేశం. cఫ్లోరిడా తీరానికి అతి దగ్గరగా ఉన్న ఈ దేశం మాకు ముప్పుc అనే వాదనతో ట్రంప్ అక్కడ ప్రత్యక్షంగా జోక్యం చేసుకోవడానికి సిద్ధమవుతున్నారు. ఇది ఆ ప్రాంతంలో దశాబ్దాలుగా కొనసాగుతున్న రాజకీయ సమతుల్యతను దెబ్బతీస్తోంది.

**గ్రీన్‌లాండ్: మ్యాప్ వివాదం ,భూభాగ స్వాధీన ప్రయత్నాలు :** గ్రీన్‌లాండ్ విషయంలో ట్రంప్ వైఖరి సామ్రాజ్యవాదానికి పరాకా : ష్టగా నిలిచింది. సోషల్ మీడియాలో గ్రీన్‌లాండ్‌కు అమెరికా జెండా రంగులు వేసి cత్వరలోc అని పోస్ట్ చేయ డం ద్వారా, అమెరికా ఆ భూభాగాన్ని ఆక్రమించుకోవాలనే తన ఉద్దేశాన్ని బహిరంగంగా ప్రకటించింది. డెన్మార్క్ ప్రభుత్వం దీనిని తీవ్రంగా పరిగణించి, cగ్రీన్‌లాండ్ అమ్మకానికి లేదుc అని స్పష్టం చేసినప్పటికీ, ట్రంప్ తన ప్రయత్నాలను ఆపలేదు. గ్రీన్‌లాండ్‌ను అమెరికాలో కలపడం లేదా దానిని తన గుప్పిట్లోకి తీసుకోవడం ద్వారా ఆర్కిటిక్ ప్రాంతంలో తిరుగులేని శక్తిగా ఎదగాలని ఆయన భావిస్తున్నారు.

గ్రీన్‌లాండ్‌లో ఉన్న అపారమైన లిథియం మరియు ఇతర అరుదైన ఖనిజాలు అమెరికా సాంకేతిక రంగానికి ఎంతో కీలకం. వీటితో పాటు, రష్యా మరియు చైనా దేశాలు ఆర్కిటిక్ మహాసముద్రం ద్వారా తమ నౌకలను పంపకుండా అడ్డుకోవడానికి గ్రీన్‌లాండ్ ఒక గొప్ప సైనిక స్థావరంగా ఉపయోగపడుతుంది. ఒక దేశానికి చెందిన భూభాగాన్ని బలవంతంగా లేదా ఆర్థిక ఒత్తిడితో తీసుకోవాలనుకోవడం అంతర్జాతీయ నియమాలను అపహాస్యం చేయడమే.

**కొలంబియా,పనామా: తదుపరి లక్ష్యాలు :** కొలంబియాలో పెరుగుతున్న రాజకీయ ఉద్రిక్తతలను అమెరికాతన ప్రయోజనాలకు అనుకూలంగా మార్చుకుంటోంది. అక్క డ మాదక ద్రవ్యాల నియంత్రణ సరిగ్గా జరగడం లేదని సాకుగా చూపి, వెనిజులా తరహాలోనే సైనిక జోక్యం చేసుకుంటామని ట్రంప్ హెచ్చరించారు. ఇది కొలంబి యా సార్వభౌమాధికారాన్ని నేరుగా సవాలు చేయడమే. తమ మాట వినని నాయ కులను మార్చడానికి అమెరికా చేస్తున్న ఈ ప్రయత్నాలు లాటిన్ అమెరికా దేశాల్లో భయాందోళనలు కలిగిస్తున్నాయి. మరోవైపు, పనామా కాలువపై తిరిగి పూర్తి అధికారం సంపాదించాలని అమెరికా పావులు కదుపుతోంది. ప్రపంచ వ్యాపార మార్గాల్లో కీలకమైన పనామా కాలువను తమ అదుపులోకి తీసుకుంటే, చైనా వంటి దేశాల వ్యాపారాలను అడ్డుకోవచ్చని ట్రంప్ వ్యూహం. ఈ విధంగా దౌత్యపరమైన చర్చల కంటే బెదిరింపులు మరియు సైనిక బలప్రదర్శన ద్వారా దేశాలను అదుపులోకి తీసుకోవడం ప్రజాస్వామ్య విలువలకే ముగింపు పలుకుతోంది.

**మెక్సికో: సరిహద్దు గోడ నుండి సైనిక హెచ్చరికల వరకు :** అమెరికా పొరుగు దేశమైన మెక్సికో విషయంలో ట్రంప్ వైఖరి గతంలో కంటే మరింత కఠినంగా మారింది. సరిహద్దుల్లో గోడ నిర్మించడమే కాకుండా, మెక్సికో లోపల ఉన్న డ్రగ్ కార్టెల్స్‌ను (మాదక ద్రవ్యాల ముఠాలను) అంతం చేయడానికి అమెరికా సైన్యాన్ని పంపిస్తామని ఆయన బహిరంగంగా ప్రకటిస్తున్నారు. ఇది మెక్సికో యొక్క సార్వ భౌమాధికారాన్ని నేరుగా సవాలు చేయడమే. మెక్సికో ప్రభుత్వం దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నప్పటికీ, ఆర్థిక ఆంక్షల ద్వారా ఆ దేశాన్ని లొంగదీసుకోవడానికి అమెరికా ప్రయత్నిస్తోంది. ఈ చర్యల వల్ల ఉత్తర అమెరికా ఖండంలో ఒక విధమైన అభద్రతా భావం నెలకొంది. మెక్సికో నుండి వచ్చే వస్తువులపై భారీగా సుంకాలు విధించడం ద్వారా, ఆ దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసి తన షరతులకు లొంగేలా ట్రంప్ ఒత్తిడి చేస్తున్నారు. ఇది కేవలం భద్రతా పరమైన చర్య మాత్రమే కాదు, పొరుగు దేశాలపై తన పూర్తి ఆధిపత్యాన్ని చాటుకునే ప్రయత్నం.

**_నడా: 51వ రాష్ట్రంగా ప్రకటన** అమెరికాకు అత్యంత నమ్మకమైన మిత్రదేశంగా పేరున్న _నడాకు కూడా ట్రంప్ నుండి హెచ్చరికలు తప్పడం లేదు. _నడా ప్రధాని తమ వాణిజ్య నిబంధనలకు అంగీకరించకపోతే, _నడాను అమెరికాలో 51వ రాష్ట్రంగా కలిపేసుకుంటామని ట్రంప్ చేసిన వ్యాఖ్యలు అంతర్జాతీయ సమాజంలో సంచలనం సృష్టించాయి. ఇది ఒక దేశం యొక్క స్వతంత్ర ఉనికిని గేలి చేయడమే కాకుండా, మిత్రదేశాల మధ్య ఉండాల్సిన దౌత్య గౌరవాన్ని మంటగలుపుతోంది.

_నడాలోని సహజ వనరులు మరియు నీటి నిల్వలపై కన్నేసిన అమెరికా, ఆ దేశాన్ని ఒక స్వతంత్ర దేశంలా కాకుండా తన ఆర్థిక అవసరాలను తీర్చే ఒక విభాగంలా చూడటం ప్రారంభించింది. ఈ విధమైన ధోరణి వల్ల దశాబ్దాలుగా ఉన్న మైత్రి దెబ్బతిని, ఉత్తర అమెరికాలో కొత్త రాజకీయ ఉద్రిక్తతలు మొదలయ్యే అవకాశం ఉంది.ట్రంప్ ప్రభుత్వ విదేశీ విధానాల్లోని నిరంకుశ పోకడలు కేవలం పశ్చిమ దేశాలకే పరిమితం కాకుండా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న వ్యూహాత్మక ప్రాంతాలకు విస్తరిస్తున్నాయి. ఈ ధోరణి ప్రపంచ దేశాల సార్వభౌమాధికారాన్ని ఎలా దెబ్బతీస్తుందో మరిన్ని వివరాలతో ఇక్కడ విశ్లేషించబడింది.

- **ఆసియా దేశాలపై పరోక్ష ఒత్తిడి :** ఆసియా ఖండంలో చైనా ఎదుగుదలను అడ్డుకోవాలనే లక్ష్యంతో, ట్రంప్ ప్రభుత్వం ఫిలిప్పీన్స్, తైవాన్ మరియు దక్షిణ కొరియా వంటి దేశాలను తన రక్షణ గొడుగు కిందకు తెచ్చుకుంటోంది. అయితే, ఇది కేవలం రక్షణ మాత్రమే కాదు, ఆ దేశాల విదేశీ విధానాలను అమెరికా నియంత్రించే స్థాయికి చేరుకుంది. తమ దేశాల్లో అమెరికా సైనిక స్థావరాలను నిర్మించడానికి అంగీకరించని పక్షంలో, ఆ దేశాలకు ఇచ్చే ఆర్థిక సాయాన్ని నిలిపివేస్తామని బెదిరించడం ద్వారా ఒక రకమైన పరోక్ష నియంత్రణను అమెరికా సాధిస్తోంది.

ముఖ్యంగా తైవాన్ విషయంలో, రక్షణ కవచం ఇస్తామనే నెపంతో ఆ దేశంలోని కీలకమైన చిప్ (సెమీకండక్టర్) పరిశ్రమలపై అమెరికా పట్టు సాధించాలని చూస్తోంది. ఇది ఆయా దేశాల ఆర్థిక స్వతంత్రతను దెబ్బతీసే చర్య. ప్రజాస్వామ్య దేశాలుగా చెప్పుకునే ఈ దేశాలు, అమెరికా ఆదేశాలను పాటించకపోతే వెనిజులాకు పట్టిన గతే పడుతుందనే భయాందోళనలో ఉన్నాయి.

- **ఆఫ్రికా ,మధ్యప్రాచ్యం: సహజ వనరుల వేట :** ఆఫ్రికా ఖండంలోని ఖనిజ సంపద కలిగిన దేశాలపై కూడా ట్రంప్ కన్ను పడింది. లిథియం, కోబాల్ట్ వంటి అరుదైన ఖనిజాలు ఉన్న దేశాలలో అమెరికా అనుకూల ప్రభుత్వాలను స్థాపించడానికి పరోక్షంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. గతంలో మధ్యప్రాచ్యంలో చమురు కోసం జరిగిన యుద్ధాల తరహాలోనే, ఇప్పుడు ఆఫ్రికాలో ఖనిజాల కోసం రాజకీయ అస్థిరతను సృష్టించే అవకాశం ఉంది. మధ్యప్రాచ్యంలో ఇజ్రాయెల్‌కు మద్దతు ఇవ్వడం ద్వారా ఇతర అరబ్ దేశాలను తన దారిలోకి తెచ్చుకోవడం అమెరికా వ్యూహం. ఒకవేళ ఏ దేశమైనా అమెరికా ప్రయోజనాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తే, ఆ దేశంపై ఆర్థిక ఆంక్షలు విధించడం లేదా అక్కడి విపక్షలకు మద్దతు ఇచ్చి ప్రభుత్వాన్ని పడగొట్టడం వంటి పద్ధతులను ట్రంప్ ప్రభుత్వం అవలంబిస్తోంది. ఇది ప్రపంచవ్యాప్తంగా అస్థిరతను పెంచుతోంది.

**అంతర్జాతీయ సంస్థల నిర్వీర్యం:** ఈ నిరంకుశ చర్యల వల్ల ఐక్యరాజ్యసమితి మరియు ప్రపంచ వాణిజ్య సంస్థ వంటి అంతర్జాతీయ సంస్థల ప్రాముఖ్యత తగ్గుతోంది. అమెరికా తన ప్రయోజనాల కోసం అంతర్జాతీయ చట్టాలను బేఖాతరు చేయడం వల్ల, ఇతర దేశాలు కూడా అదే బాట పట్టే ప్రమాదం ఉంది. ఇది ప్రపంచాన్ని cబలవంతుడిదే రాజ్యంc అనే అడవి చట్టం వైపు నడిపిస్తోంది. ఒక దేశం తన సొంత నిర్ణయాలు తీసుకునే స్వేచ్ఛను కోల్పోవడం ప్రజాస్వామ్యానికి అతిపెద్ద ముప్పు.

**ప్రపంచం ఎలా గళం విప్పాలి?** ఈ నిరంకుశ పోకడలను అడ్డుకోవడానికి: ప్రపంచ దేశాలు మౌనం విడాలి. కేవలం అమెరికాపై ఆధారపడకుండా, ఐరోపా, ఆసియా మరియు ఆఫ్రికా దేశాలు కలిసి ఒక బహుళ ధ్రువ ప్రపంచాన్ని నిర్మించుకోవాలి. వెనిజులా లేదా గ్రీన్‌లాండ్ వంటి దేశాల విషయంలో జరుగుతున్న అన్యాయాలపై అంతర్జాతీయ వేదికలపై గట్టిగా నిరసన తెలపాలి. ప్రజాస్వామ్యం అనేది కేవలం ఎన్నికలకే పరిమితం కాకుండా, దేశాల స్వయం నిర్ణయాధికారంలో కూడా ఉండాలని ప్రపంచం చాటి చెప్పాలి.

డొనాల్డ్ ట్రంప్ నాయకత్వంలోని అమెరికా తీసుకుంటున్న ఈ చర్యలు ప్రపంచ రాజకీయాల్లో ఒక కొత్త మరియు ప్రమాదకరమైన అధ్యాయాన్ని తెరిచాయి. వెనిజులా అధ్యక్షుడిని బంధించడం, గ్రీన్‌లాండ్ భూభాగాన్ని తమదిగా ప్రకటించుకోవడం, లేదా మిత్రదేశాలను సైతం బెదిరించడం వంటివి కేవలం రాజకీయ వ్యూహాలు మాత్రమే కావుబీ అవి అంతర్జాతీయ చట్టాలను మరియు దేశాల సార్వభౌమాధికారాన్ని తుడిచిపెట్టే చర్యలు. cఅగ్రరాజ్యం ఏది చేసినా చెల్లుతుందిc అనే ధోరణి ప్రపంచవ్యాప్తంగా ఉన్న చిన్న దేశాల్లో అభద్రతా భావాన్ని పెంచుతోంది. ఇది ప్రజాస్వామ్య విలువలకు చరమగీతం పాడుతూ, సైనిక బలం మరియు ఆర్థిక ఒత్తిడి ద్వారా పాలించే నిరంకుశత్వానికి మార్గం సుగమం చేస్తోంది. ఈ విపత్కర పరిస్థితుల్లో ప్రపంచ దేశాలు మౌనం వీడటం అత్యంత ఆవశ్యకం. అమెరికా యొక్క ఏకపక్ష నిర్ణయాలను అడ్డుకోవడానికి ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయ సంస్థలను పునర్నిర్మించాల్సిన అవసరం ఉంది. దేశాలు తమ స్వయం నిర్ణయాధికారాన్ని కాపాడుకోవడానికి ప్రాంతీయ కూటములను బలోపేతం చేసుకోవాలి. కేవలం అమెరికా ప్రయోజనాల కోసం ప్రపంచ శాంతిని పణంగా పెట్టడం సమంజసం కాదు. స్వేచ్ఛ, సమానత్వం మరియు పరస్పర గౌరవం ప్రాతిపదికన నడిచే అంతర్జాతీయ వ్యవస్థను కాపాడుకోవడానికి ప్రపంచ నాయకులు, మేధావులు మరియు పౌర సమాజం ఏకమై పోరాడాలి. లేనిపక్షంలో, మానవజాతి దశాబ్దాల పాటు కష్టపడి నిర్మించుకున్న ప్రజాస్వామ్య వ్యవస్థ అస్తమించే ప్రమాదం ఉంది.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు
గానీ సూర్య దినపత్రిక ఎటిటోరియల్ మెయిల్ ఐడికి గాని
పంపవలసినదిగా మనవి
మెయిల్ : suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185,
M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar,
AyyappaSociety Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# బిజినెస్

## స్టాక్ మార్కెట్ సూచీలు నష్టంతో ముగింపు




దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు రెండో రోజు వరుస నష్టంతో ముగిశాయి. రిలయన్స్ షేర్లు 4%, ట్రెంట్ షేర్లు 8% వరకు నష్టపోయింది. రష్యా చమురు దిగుమతి నేపథ్యంలో వచ్చిన వార్తలతో రిలయన్స్ షేర్లపై ఒత్తిడి ఏర్పడింది. కంపెనీ దీన్ని ఖండించినప్పటికీ ఇంట్రాడేలో షేర్ 5% వరకు నష్టపోయింది. ట్రెంట్ షేర్లు క్యూ3 ఆదాయ అంచనాలు తగలకుండా రూ.4055 వద్ద 8.46% తగ్గాయి. సెన్సెక్స్ ఉదయం 85,331.14 వద్ద ప్రారంభమై రోజంతా నష్టాల్లో కొనసాగింది. ఇంట్రాడేలో కనిష్ట 84,900కు తాకిన సూచీ చివరికి 376.29 పాయింట్ల నష్టంతో 85,063.34 వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా 71.60 పాయింట్ల నష్టంతో 26,178.79 వద్ద ముగిసింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 90.16 వద్ద ఉంది. అంతర్జాతీయ మార్కెట్ల పరిస్థితుల్లో బ్రెంట్ క్రూడ్ 61.84 డాలర్లు, బంగారం 4,449 డాలర్లు వద్ద ట్రేడ్ అవుతోంది. మార్కెట్‌లో ట్రెంట్, రిలయన్స్, ఐటీసీ, కొటక్ మహీంద్రా బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ టాప్ లూజర్లుగా ఉన్నా, ఐసీఐసీఐ బ్యాంక్, హిందుస్థాన్ యూనిలీవర్, సన్‌ఫార్మా, ఎస్‌బీఐ, టీసీఎస్ టాప్ గెయినర్లుగా ఉన్నాయి.మొత్తం దృశ్యం ద్వారా చూస్తే చెప్పాలంటే, అంతర్జాతీయ ఉద్రిక్తల కారణంగా దేశీయ మార్కెట్లో ప్రధాన షేర్లపై అమ్మకాలు పెరిగి సూచీలు నష్టంతో ముగిశాయి.

## కేనన్ టంగ్‌స్టెన్ టోటల్‌అజిలిటీ ప్రారంభం

Canon
Delighting You Always

కేనన్ ఇండియా టంగ్‌స్టెన్ టోటల్‌అజిలిటీని భారత మార్కెట్లో పరిచయం చేసింది. ఇది స్మార్ట్ డాక్యుమెంట్ ప్రాసెసింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత డేటా వెలికితీసే సామర్థ్యం, ఆర్‌పీఏ ఆటోమేషన్, ఇన్వాయిస్ ప్రాసెసింగ్, రియల్-టైమ్ విశ్లేషణలను కలిపి అంతర్గత ప్రాసెస్‌లను సులభతరం చేస్తుంది. ఈ ప్లాట్‌ఫారమ్ అధిక సాంకేతికతతో, పెద్ద మొత్తంలో డాక్యుమెంట్-ఇంటెన్సివ్ వర్క్‌ఫ్లోలను డిజిటల్ విధానంలో మార్చి సంస్థలకు సమర్థత, ఖచ్చితత్వం మరియు పారదర్శకతను పెంచుతుంది. టోటల్‌అజిలిటీ ప్లాట్‌ఫామ్ అనిర్వచనీయ డేటాను నిర్మిత సమాచారంగా మార్చి, వ్యాపార నిర్ణయాలను మెరుగుపరుస్తుంది. ముఖ్యంగా బీఎఫ్‌ఎస్‌ఐ రంగంలో, కేవైసీ, ఆదాయ పత్రాల నుండి డేటాను స్వీకరించి, అనుమతులను రూట్ చేసి, లోన్ ప్రాసెసింగ్‌ను ఆటోమేట్ చేయడం ద్వారా సమయం తగ్గించడమే కాకుండా, రిస్క్ అసెస్‌మెంట్‌ను కూడా బలోపేతం చేస్తుంది. ఈ విధానం వ్యాపారానికి గణనీయమైన ఆర్ఓఐని అందిస్తుంది. ప్లాట్‌ఫామ్‌లో అతి ఆధునిక ఏఐ/యంత్రం లెర్నింగ్ సామర్థ్యాలు ఉన్నాయి, ఇవి డాక్యుమెంట్లలోని సమాచారాన్ని వేగంగా వెలికితీస్తూ, వ్యాపార నిర్ణయాలను త్వరితంగా తీసుకోవడంలో సహాయపడతాయి. 'లో-కోడ్' యూజర్ ఇంటర్‌ఫేస్ వల్ల చిన్న కోడింగ్ మాత్రమే అవసరమవుతుంది, వ్యాపార యూజర్లు స్వతంత్రంగా పనులు అమలు చేయగలుగుతారు, ఐటీ ఆధారాన్ని తగ్గిస్తుంది. టోటల్‌అజిలిటీ ఇప్పటికే నాన్ మరియు అనుమతి పొందిన భాగస్వాముల ద్వారా అందుబాటులో ఉంది. సంస్థలు తమ ప్రస్తుత ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో సులభంగా ఇంటిగ్రేట్ చేసుకోవచ్చు మరియు ఇంటెలిజెంట్ ఆటోమేషన్ ప్రయాణం మొత్తం సమగ్ర సపోర్ట్‌ను పొందవచ్చు. ఇది సంస్థలకు వర్క్‌ఫ్లోలను పూర్తిగా ఆటోమేట్ చేసి, సమర్థత, ఖచ్చితత్వం, మరియు ఆపరేషనల్ ఎక్సలెన్స్‌ను పెంచే మార్గాన్ని అందిస్తుంది.

## ఖేలో ఇండియా బీచ్ గేమ్స్ 2026



ఖేలో ఇండియా బీచ్ గేమ్స్ 2026 ప్రతిష్ఠాత్మకంగా ఘోఘ్లా బీచ్‌లో ప్రారంభమైంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రత్యేక సందేశం ఇచ్చారు. దేశవ్యాప్తంగా 2,100 మంది పాల్గొంటున్నారు. ఈ గేమ్స్ జనవరి 10వ తేదీ వరకు కొనసాగుతాయి. డియ్యూ కేంద్ర పాలిత ప్రాంత ఆధ్వర్యంలో, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా మరియు నేషనల్ స్పోర్ట్స్ ఫెడరేషన్స్ సాంకేతిక పర్యవేక్షణలో జరుగుతున్నాయి. ఈసారి 1,100కి పైగా క్రీడాకారులు ఆరు మెడల్ స్పోర్ట్స్‌లో ఉ బీచ్ వాలీబాల్, బీచ్ సాకర్, బీచ్ సెపాక్ టాక్రా, బీచ్ కబడ్డీ, పెన్‌కాక్ సిలాట్, ఓపెన్ వాటర్ స్విమ్మింగ్ ఉ పోటీ పడతారు. మల్లఖంబ్ మరియు టగ్ ఆఫ్ వార్ నాన్-మెడల్ ఈవెంట్స్‌గా ఉంటాయి. 32 గోల్డ్ మెడల్స్ కోసం పోటీ జరుగుతుంది. ఈ గేమ్స్ కొత్త టాలెంట్‌ను గుర్తించడంలో, అభివృద్ధి చేయడంలో మరియు భారత క్రీడ పరిధిని విస్తరించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ప్రధానమంత్రి మోదీ చెప్పినట్లు, బీచ్ మరియు కోస్టల్ స్పోర్ట్స్ శారీరక సహనం, మానసిక బలం, నిరంతర పరిస్థితులలో ప్రదర్శన సామర్థ్యం అవసరం. ఈ గేమ్స్ ద్వారా అభివృద్ధిస్తున్న విభాగాలు కు ప్రాధాన్యం కల్పించి, యువ క్రీడాకారుల కోసం కొత్త మార్గాలు సృష్టించబడ్డాయి. ఘోఘ్లా బీచ్ బ్లూ ఫ్లాగ్ సర్టిఫికేషన్ పొందిన ప్రదేశంగా ఉండటం, క్రీడలు మరియు పర్యావరణ పరిరక్షణను సమన్వయం చేస్తూ క్రీడా ప్రదర్శనతో సామాజిక అవగాహనను పెంచుతుంది. మొదటి రోజు బీచ్ సాకర్, పెన్‌కాక్ సిలాట్ క్వార్టర్ ఫైనల్స్ మరియు ఇతర ఈవెంట్స్ ప్రారంభమయ్యాయి. దాద్రా ఉ నగర్ హవేలీ మరియు డామన్ ఉ డయ్యూ టీమ్ 15-16తో హిమాచల్ ప్రదేశ్ పై విజయం సాధించింది. కేరళ డిఫెండింగ్ ఛాంపియన్స్ గా 15-28తో కర్ణాటకను ఓడించింది. మొదటి రెండు గోల్డ్ మెడల్స్ పెన్‌కాక్ సిలాట్ తుంగల్ పురుషులు మరియు మహిళలు విభాగాల్లో ఈరోజు నిర్ణయించబడతాయి. ఈ గేమ్స్ ద్వారా భారత క్రీడ మౌలిక వసతులు, యువత క్రీడా అవకాశాలు, సమగ్ర అభివృద్ధి సాధించబడతాయి.

## క్యాలిఫోర్నియా బాదం: శరీర బరువు నియంత్రణకు సహాయం

california almonds
Almond Board of California

యూగోవ్ సర్వే ప్రకారం, భారతీయులలో 7 మంది లో 10 మంది క్యాలిఫోర్నియా బాదం శరీర బరువు నియంత్రణలో సహాయపడుతుందని భావిస్తున్నారు. కొత్త సంవత్సరంలో ఆరోగ్య మరియు ఫిట్‌నెస్ లక్ష్యాలను సాధించడంలో బాదం కీలక్ పొందింది. సర్వే 16 నగరాల్లో నిర్వహించబడింది, ఇందులో 92% మంది ఆరోగ్యం మరియు పోషణపై మక్కువ చూపారు, 51% మంది రోజువారీ వ్యాయామం చేస్తారు, 63% మంది బరువు నియంత్రణ ప్రయత్నాల్లో పాల్గొన్నారు. సర్వే ప్రకారం, భారతీయులలో 40% మంది ప్రతిరోజూ బాదం తింటారు, 30% మంది ఉ దయం తినడం అలవాటు, 22% మంది బ్రేక్‌ఫాస్ట్‌లో చేర్చారు, 43% మంది ప్రతి నెల బాదం కొనుగోలు చేస్తే, 44% మంది వారానికి లేదా పది రోజులకు ఒకసారి కొంటారు. 30% మంది నానబెట్టి లేదా నానబెట్టి త్రువతా తినడం ఇష్టపడతారు, 25% మంది రా బాదం తినడం ఇష్టపడుతున్నారు. బాదం ప్రాధాన్యం పోషక విలువలతో సంబంధం కలిగి ఉంది. 52% మంది బాదాన్ని ఆరోగ్య మరియు వెల్నెస్‌లో, 41% మంది రోగనిరోధక శక్తి కోసం, 39% మంది ప్రోటీన్ కోసం తీసుకుంటారు. 75% మంది ప్రతిరోజూ అవసరమైన పోషకాల కోసం, 84% మంది ఆరోగ్యకరమైన ఆహారం అని అంగీకరిస్తారు. 40% మంది క్యాలరీలు లేదా మాక్రోలను కూడా గమనిస్తారు. బాదం 15 ముఖ్యమైన పోషకాలతో భోజనాలను సమృద్ధి చేస్తుంది. 70% మంది బాదం శరీర బరువు నియంత్రణకు సహాయపడుతుందని భావిస్తున్నారు, 82% మంది రెగ్యులర్‌గా తినడం ద్వారా క్రేవింగ్స్ నియంత్రణ మరియు బరువు నియంత్రణలో మెరుగుదల సాధించారని తెలిపారు. 85% మంది ఇతరులకు బాదం తినాలని సిఫార్సు చేస్తారు. ప్రతిరోజూ ఉదయం లేదా బ్రేక్‌ఫాస్ట్‌లో తీసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన అలవాట్లను కొనసాగించడంలో బాదం సహాయపడుతుంది.

## లార్డ్స్ మార్క్ ఇండస్ట్రీస్ ఎఫ్డిఎ గుర్తింపు



లార్డ్స్ మార్క్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, భారతదేశంలోని వేగంగా ఎదుగుతున్న విభిన్న వ్యాపార సంస్థలలో ఒకటి, 153 ఆర్థోపెడిక్ ఉ త్పత్తుల కోసం యునైటెడ్ స్టేట్స్ ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్డిఎ) గుర్తింపు పొందడం ద్వారా ఒక కొత్త మైలురాయిని సాధించింది. ఇది భారతీయ వైద్య పరికర తయారీదారుల కోసం కొత్త ప్రమాణాన్ని సృష్టించింది మరియు సంస్థ వైద్య పరికరాలను గ్లోబల్ ప్రమాణాల ప్రకారం ఉత్పత్తి చేయగల సామర్థ్యాన్ని ప్రదర్శించింది. సంస్థ యొక్క సిల్వాసా తయారీ కేంద్రం అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన వ్యవస్థలపై ఆధారపడి ఉంటుంది. ఈ కేంద్రం నాణ్యత నిర్వహణ వ్యవస్థలు, ధృవీకృత ప్రాసెస్‌లు, పూర్తి ట్రేసబిలిటీ, మరియు ఎఫ్డిఎ అంగీకారం కోసం రూపొందించబడిన అనుసరణ ఫ్రేమ్‌వర్క్‌లతో పని చేస్తుంది. ఈ విధానం, సంస్థ అంతర్జాతీయ మార్కెట్లలో ఎగుమతి కోసం సిద్ధమైన అత్యుత్తమ వైద్య పరికరాలను తయారు చేయడంలో తన దీర్ఘకాలిక కట్టుబాటును చూపిస్తోంది. ఎఫ్డిఎ గుర్తింపు పొందిన ఉత్పత్తుల విస్తృతమైన వీటిలో ఆర్థోపెడిక్ బ్రేస్‌లు, స్పైన్ మరియు సర్వికల్ సపోర్ట్‌లు, మణికట్టు మరియు మోకాలు బ్రేస్‌లు, కంప్రెషన్ స్టాకింగ్స్, హార్నియా బెల్ట్స్, సర్జికల్ ఉద్యాన రీహాబిలిటేషన్ ఉత్పత్తులు, డిజైనర్ ఎలాస్టిక్ బాండేజ్‌లు, శరీరాన్ని మద్దతు చేసే పరికరాలు మరియు ఇతర ఆరోగ్య సంరక్షణ ఉ త్పత్తులు ఉన్నాయి. ఇవి సంస్థ యొక్క తయారీ సామర్థ్యాలను, వైవిధ్యాలను, మరియు విభిన్నతను ప్రతిబింబిస్తాయి. ఈ ఎఫ్డిఎ గుర్తింపు లార్డ్స్ మార్క్ ఇండస్ట్రీస్‌కు యునైటెడ్ స్టేట్స్, లాటిన్ అమెరికా, మిడిల్ ఈస్ట్ వంటి అత్యంత నియంత్రిత అంతర్జాతీయ మార్కెట్లలో ప్రాప్తిని మరింత బలోపేతం చేస్తుంది. సంస్థ ఆర్థోపెడిక్ పరిష్కారాలను చెల్లుబాటు అయ్యే ధరలో, నియంత్రణకు అనుగుణంగా, ఆసుపత్రులు, డిస్ట్రిబ్యూటర్లు మరియు సంస్థల సరఫరా విభాగాలతో విస్తరించడానికి సిద్ధంగా ఉ ంది. యుఎస్ ఆధారిత సహాయ సంస్థ లార్డ్స్ మార్క్ గ్లోబల్ ఎల్ఎల్సి ద్వారా, లార్డ్స్ మార్క్ ఇండస్ట్రీస్ భారతీయ వైద్య పరికర తయారీదారుల ప్రత్యేక సమూహంలో చేరింది, భారతదేశ గ్లోబల్ మెడ్‌టెక్ పరిశ్రమలో తన స్థానం పెంపొందించడంలో కీలకంగా మారింది.

## ట్రెండ్స్ సంక్రాంతి స్పెషల్ షాపింగ్ ఆఫర్




ఆంధ్రప్రదేశ్‌లో ట్రెండ్స్, రిలయన్స్ రిటైల్ ఆధ్వర్యంలో, సంక్రాంతి పండుగను ఫ్యాషన్, సంప్రదాయం మరియు ఆనందంతో జరుపుకునేందుకు "ట్రెండ్స్ సంక్రాంతి స్పెషల్ క్యాంపైన్ ప్రారంభించింది. ఈ ప్రత్యేక ఆఫర్‌లో, రూ. 3,499/- పైగా షాపింగ్ చేసిన కస్టమర్లకు అద్భుతమైన గిఫ్ట్ అందుతాయి. "సంక్రాంతి షాపింగ్ ఇప్పుడు మరింత లాభదాయకం." అనే ట్యాగ్‌లైన్ ద్వారా, కస్టమర్లకు పండుగ కొనుగోలు మరింత ఆనందకరంగా, గుర్తుండిపోయేలా చేస్తారు. ట్రెండ్స్ పండగలో ఫ్యాషన్‌ను ప్రజలకు అందించే ప్రయత్నంలో ముందంజలో ఉంది. మెట్రోలు, మినీ మెట్రోలు, టియర్ 1, 2 పట్టణాలు సహా దేశవ్యాప్తంగా విస్తరించి, స్టైల్, ఇంకా అందుబాటులో ఉన్న ధరల్లో వస్త్రాలు మరియు యాక్సెసరీస్‌ను అందిస్తుంది. కస్టమర్లు ట్రెండ్స్‌లో ఆధునిక, సృజనాత్మక షాపింగ్ అనుభవాన్ని పొందవచ్చు. ఈ సంక్రాంతి, ట్రెండ్స్‌లో మహిళలు, పురుషులు, పిల్లల వస్త్రాలు మరియు ఫ్యాషన్ యాక్సెసరీస్ విస్తృత శ్రేణిలో అందుబాటులో ఉంటాయి. పండుగ సమయంలో కుటుంబం మొత్తం కోసం ట్రెండ్స్ ఒకే చోట ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ లొకేషన్లలో ఉత్తమ ఫ్యాషన్ గమ్యస్థానంగా మారుతుంది. ట్రెండ్స్ 2000+ స్టోర్లతో, 1000+ నగరాలలో 100+ జాతీయ, అంతర్జాతీయ బ్రాండ్లు మరియు 20 ప్రత్యేక స్వంత బ్రాండ్లను అందిస్తుంది. అవాసా, రియో, ఫిగ్, ఫ్యూజన్, నెటవర్క్, నెటిప్లే, డీఎన్ఎంఎక్స్, పెర్ఫార్మాక్స్ వంటి బ్రాండ్లు మహిళలు, పురుషులు, పిల్లల కోసం ప్రత్యేకంగా రూపొందించబడ్డాయి. ఈ సంక్రాంతి, ట్రెండ్స్ వద్ద కస్టమర్లు సంప్రదాయం, ఫ్యాషన్, విలువను అనుభవిస్తూ కొనుగోలు సంతోషాన్ని పొందవచ్చు.

## థింక్ గ్యాస్ పైప్‌లైన్ పునరుద్ధరణ పూర్తి



అనంతపురంలోని శ్రీ నగర్ వాటర్ ట్యాంక్ సమీపంలో మరమ్మతుల కోసం అనధికార జేసీబీ తవ్వకం సమయంలో థింక్ గ్యాస్ పైప్‌లైన్ దెబ్బతింది. కంపెనీ అత్యవసర ప్రతిస్పందన బృందం వెంటనే ప్రభావిత ప్రాంతాన్ని వేరు చేసి, గ్యాస్ సరఫరాను తక్షణమే పునరుద్ధరించి ప్రజల భద్రతను కాపాడింది మరియు ఆస్తులకు నష్టాన్ని తగ్గించింది. థింక్ గ్యాస్ అనంతపుర్ జిల్లాలో గృహాల కోసం పైప్డ్ నేచురల్ గ్యాస్ మరియు రవాణా కోసం కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ సరఫరా కోసం బలమైన పైప్‌లైన్ నిర్మాణాన్ని ఏర్పాటు చేసింది. పైప్‌లైన్ మార్గంలో స్పష్టమైన గుర్తింపు, హెచ్చరిక సైన్‌లు, అత్యవసర సంప్రదింపు బోర్డులు ఉన్నప్పటికీ, ఖనిజం చేసిన కాంట్రాక్టర్ ముందస్తు సమాచారం ఇవ్వకపోవడం మరియు ఘటన తరువాత నివేదిక సమర్పించకపోవడం గమనార్హం. ప్రభుత్వ నియమాల ప్రకారం, ఎవరైనా త్రవ్వకం చేయాలనుకుంటే "డయల్ బిఫోర్ యూ డిగ్ ద్వారా నగర గ్యాస్ సంస్థ లేదా మునిసిపల్ అధికారులకు కి ముందే సమాచారం అందించాలి. ఈ ఉల్లంఘన కారణంగా, థింక్ గ్యాస్ బాధ్యులపై అధికారిక ఫిర్యాదు దాఖలు చేసింది.సంస్థ అన్ని కాంట్రాక్టర్లు, ఏజెన్సీలు, వ్యక్తులు ఈ భద్రతా నియమాలను పాటించమని పునరావృతంగా హెచ్చరిస్తోంది, మరియు త్రవ్వకం ముందు 1800 2022 999 ఫ్రీ నంబర్ ద్వారా సంప్రదించాలని సూచిస్తుంది.

## ఎంజీ విండ్సర్ 2025 భారత నంబర్ వన్




జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా సంస్థ 2025 సంవత్సరంలో ఎంజీ విండ్సర్ మోడల్‌ను 46,735కు పైగా విక్రయించి భారతదేశంలో అత్యధికంగా అమ్ముడైన ఈవీగా నిలిచింది. కొత్త కస్టమర్లు, విలువైన వినియోగదారుల అవసరాలకు సరిపోయే విస్తృత స్థలం, అధిక సౌకర్యం, ఆధునిక సాంకేతికతతో ఈ వాహనం మార్కెట్‌లో ప్రత్యేక గుర్తింపు పొందింది. నెలకు సగటున సుమారు 4,000 యూనిట్ల విక్రయాలతో స్థిరమైన వృద్ధిని సాధించగా, కంపెనీ మొత్తం ఈవీ అమ్మకాలు గత సంవత్సరంతో పోలిస్తే 111 శాతం పెరిగాయి. రెండు బ్యాటరీ ఎంపికలు, దీర్ఘ ప్రయాణ సామర్థ్యం, విలాసవంతమైన అంతర్గత సదుపాయాలతో ఎంజీ విండ్సర్ భారతదేశంలో స్థిరమైన రవాణా దిశగా వినియోగదారులను ప్రోత్సహిస్తున్న ప్రధాన వాహనంగా నిలిచింది.

## మార్కోలైన్స్‌కు భారీ రహదారి ఒప్పందాలు

Markolines


మార్కోలైన్స్ పేవ్‌మెంట్ టెక్నాలజీస్ సంస్థ దేశవ్యాప్తంగా రహదారి సంరక్షణ పనుల కోసం మొత్తం పన్నులతో కలిపి పన్నెండు కోట్ల ముప్పై రెండు లక్షల రూపాయలకు పైగా విలువైన కొత్త ఒప్పందాలను సాధించింది. ఈ తాజా ఆర్డర్లతో సంస్థకు అమలులో లేని పనుల నిల్వ మూడు వందల ఆరవై ఐదు కోట్ల రూపాయలకు మించి చేరింది. వివిధ ఎక్స్‌ప్రెస్‌వేలు, మౌలిక వసతుల సంస్థల నుంచి వచ్చిన ఈ పనులు నిర్దిష్ట కాలవ్యవధిలో పూర్తి చేయనున్నట్లు వెల్లడించింది. ఆధునాతన సాంకేతిక ఆధారిత రహదారి సంరక్షణ పరిష్కారాల్లో తన నైపుణ్యం పట్ల సంస్థపై మౌలిక సదుపాయ అభివృద్ధి సంస్థల విశ్వాసం మరింత పెరిగిందని యాజమాన్యం తెలిపింది. ఈ పనుల ద్వారా రహదారుల దీర్ఘాయువు, భద్రత మరియు నిర్వహణ వ్యయాల సమర్థత మెరుగుపడనున్నాయి.

## ది బాడీ షాప్ భారీ సీజన్ ఆఫర్లు




సౌందర్యం మరియు వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తుల కోసం ప్రసిద్ధి చెందిన ది బాడీ షాప్ సంస్థ తన సీజన్ ముగింపు అమ్మకాలను ప్రారంభించి, వినియోగదారులకు ఆకర్షణీయమైన రాయితీలు అందిస్తోంది. డిసెంబర్ ఇరవై ఎనిమిదవ తేదీ నుంచి ప్రారంభమైన ఈ అమ్మకాలు ఒక నెల పాటు కొనసాగనున్నాయి. పరిమళాలు, మేకప్, చర్మ సంరక్షణ, జుట్టు సంరక్షణ మరియు శరీర సంరక్షణ విభాగాల్లోని ఎన్నో ప్రాచుర్యం పొందిన ఉత్పత్తులపై యాభై శాతం వరకు తగ్గింపులు అందుబాటులో ఉన్నాయి. ప్రత్యేక సందేశ స్వారం మరియు శరీర ఉత్పత్తులు కూడా ఈ రాయితీల్లో భాగంగా ఉన్నాయి. నైతికంగా సేకరించిన పదార్థాలు, పర్యావరణానికి అనుకూలమైన తయారీ విధానాలతో ఈ అమ్మకాలు వినియోగదారులకు ఆదా కల్పించడంతో పాటు అవగాహనతో కూడిన సౌందర్య సంరక్షణకు తోడ్పడుతున్నాయి.

## గోద్రేజ్ కొత్త డిజైన్ ఫ్రిజ్ ఆవిష్కరణ




భారత గృహాల రూపురేఖలు మారుతున్న నేపథ్యంలో గోద్రేజ్ సంస్థ ఆధునిక డిజైన్ మరియు సాంకేతికతను మేళవించి కొత్త రిఫ్రిజిరేటర్ శ్రేణిని ప్రవేశపెట్టింది. మృదువైన వంపులతో కూడిన తలుపు ఆకృతి, సహజ ప్రేరణతో రూపొందిన అలంకరణలు, వివిధ గృహ అలంకరణలకు సరిపోయే రంగులతో ఈ ఫ్రిజ్‌లు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఉష్ణోగ్రత నియంత్రణను తలుపు హ్యాండిల్‌పై స్పర్శ నియంత్రణ ద్వారా నిర్వహించే సదుపాయం దేశంలోనే తొలిసారి అందించబడింది. విభిన్న సామర్థ్యాలతో అందుబాటులో ఉన్న ఈ శ్రేణి వినియోగదారులకు సౌలభ్యం, స్మార్ట్ కూలింగ్ మరియు ఆధునిక జీవనశైలికి అనుకూలంగా అనుభూతిని అందించడమే లక్ష్యంగా రూపొందించబడింది.

## మారుతున్న ఉద్యోగ ప్రపంచం కొత్త దిశ




రెండువేల ఇరవై ఐదు సంవత్సరం ఉద్యోగ రంగంలో స్థిరత్వం కంటే నిరంతర పునర్నిర్మాణం ప్రధాన లక్షణంగా నిలిచిందని ఈ సంవత్సరాంత విశ్లేషణ తెలియజేస్తోంది. ఆర్థిక అనిశ్చితి, ఉద్యోగుల అంచనాల మార్పు, మిశ్రమ పని విధానాలు మరియు లవచిక సంస్థలను కొత్త సమతుల్యత వైపు నడిపించాయి. బహుళ తరాల ఉద్యోగ బలగాన్ని గుర్తించి సమగ్రతను వ్యూహాత్మకంగా అమలు చేసిన సంస్థలే స్థిరమైన పనితీరును సాధించాయి. నాయకత్వ లోతు, సంస్థ సంస్కృతి, నమ్మకం, న్యాయం మరియు అవకాశాలే ఉద్యోగుల నిలుపుదలలో కీలకంగా మారాయి. సాంకేతిక మార్పుల వేగంతో నైపుణ్యాభివృద్ధి అత్యవసరమై, నియామకాల్లో మించిన ప్రాధాన్యం పొందింది. ఉద్యోగ అనుభవం కొలిచే వ్యాపార ప్రమాణంగా మారుతుండగా, కృత్రిమ మేధస్సు బీమా రంగంలో వేగం మరియు ఖచ్చితత్వాన్ని పెంచింది. సాఫ్ట్ పదవీ విరమణ, లవచిక పని విధానాలు, కొత్త కార్మిక చట్టాలు ఉద్యోగ భద్రతను బలోపేతం చేశాయి. రెండువేల ఇరవై ఆరు దిశగా సాంకేతిక నైపుణ్యాలు మరియు సాధికార వ్యక్తుల సమన్వయంతో భవిష్యత్తుకు సిద్ధమైన కార్యాలయాల నిర్మాణమే ప్రధాన లక్ష్యంగా నిలుస్తోంది.

## ప్రపంచ ప్రథమ శుద్ధి కేంద్రంలో ఫీడ్ ప్రారంభం

LARSEN & TOUBRO

ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖ రిఫైనరీలో ప్రపంచంలోనే తొలిసారిగా అమలైన అత్యాధునిక అవశేష శుద్ధి కేంద్రంలో ఫీడ్ ప్రారంభాన్ని ఎల్ అండ్ టీ విజయవంతంగా సాధించింది. ఈ కేంద్రం దేశీయ ముడిచమురులో మిగిలే అవశేషాల నుంచి అధిక విలువైన ఇంధన ఉత్పత్తులను తయారు చేయడంతో పాటు కఠిన ఉద్గార ప్రమాణాలకు అనుగుణమైన ఇంధనాన్ని అందిస్తుంది. జాతీయ శక్తి స్వావలంబన కార్యక్రమంలో కీలక భాగంగా నిలిచిన ఈ ప్రాజెక్ట్ అత్యంత సంక్లిష్ట సాంకేతికతలతో నిర్మించబడింది. మహమ్మారి కాలం, సరఫరా అంతరాయాలు మరియు పరిమిత స్థలంలో నిర్మాణ సవాళ్లను అధిగమిస్తూ, ఆధునిక మాడ్యులర్ నిర్మాణ పద్ధతులు మరియు అత్యుత్తమ భద్రతా ప్రమాణాలతో ప్రాజెక్టును పూర్తి చేయడం ద్వారా దేశ ఇంజినీరింగ్ రంగంలో ఎల్ అండ్ టీ మరో మైలురాయిని నెలకొల్పింది.

## రాడో ఐక్యత సందేశం కొత్త ప్రచారం



ప్రఖ్యాత గడియార సంస్థ రాడో తన కొత్త ప్రచారంలో కత్రినా కైఫ్ మరియు హృతిక్ రోషన్‌లను ఒకే వేదికపైకి తీసుకువచ్చి భిన్నతల్లో ఐక్యతను ప్రతిబింబించింది. కత్రినా మృదుత్వం, సౌందర్యం మరియు సున్నితత్వాన్ని ప్రతినిధ్యం వహించే వాతావరణంలో కనిపించగా, హృతిక్ శక్తి, దృఢత్వం మరియు సాహసాన్ని ప్రతిబింబించే సహజ నేపథ్యంలో దర్శనమిచ్చారు. ఈ రెండు విభిన్న ప్రపంచాలను కలిపే కేంద్ర బిందువుగా రాడో లంగరు చిహ్నం నిలిచింది, ఇది ఖచ్చితత్వం, విశ్వసనీయత మరియు స్థిరత్వానికి ప్రతీకగా చూపబడింది. భిన్న మార్గాలు, భిన్న శక్తులు ఒకే సమన్వయానికి చేరే ప్రయాణాన్ని ఈ ప్రచారం ద్వారా రాడో సున్నితంగా ఆవిష్కరించి, కాలాతీతమైన అందం మరియు అనుసంధాన తత్వాన్ని ప్రతిపాదించింది.

## గెలాక్సీ బుక్6 ఆధునిక ఏఐ శక్తి




సామ్‌సంగ్ గెలాక్సీ బుక్6 సిరీస్, ఇంటెల్ కోర్ అల్ట్రా సిరీస్ 3 ప్రాసెసర్లతో, సులభమైన స్లిమ్ డిజైన్, దీర్ఘకాలిక బ్యాటరీ జీవితంతో, అధునాతన ఏఐ ఆధారిత ప్రొడక్టివిటీ మరియు పనితీరును అందిస్తోంది. గెలాక్సీ బుక్6 అల్ట్రా, ప్రో మరియు స్టాండర్డ్ వేరియంట్లలో అధిక-వేగ సిపియు, జిపియు, ఎన్‌పియు సామర్థ్యాలతో మల్టీటాస్కింగ్, వేగవంతమైన ప్రాసెసింగ్, మరియు ఏఐ ఆధారిత స్మార్ట్ ఫీచర్ల సాధ్యమవుతాయి. ఎన్విడియా జిఫోర్స్ ఆర్టిఎక్స్ 5070/5060 జిపియు, కొత్త వేపర్ చాంబర్ కూలింగ్, స్లిమ్ ఫ్రేమ్‌యూ ఫినిష్ మరియు గెలాక్సీ ఏఐ ద్వారా రోజువారీ ప్రొడక్టివిటీ, భద్రత మరియు ఉపయోగకర అనుభవం అందిస్తుంది. విండోస్ 11 సెక్యూర్డ్-కోర్ మరియు సామ్‌సంగ్ నాక్స్ భద్రతతో, దీర్ఘకాలిక నమ్మకత్వంతో, వాడుకదారుల సౌకర్యంతోనూ పని, సృజనాత్మక పనుల కనెక్టివిటీపై దృష్టి పెట్టవచ్చు.

## ఎంపిసి ఎలక్ట్రానిక్స్‌కు టీజీఎస్‌కో ఆమోదం




హైదరాబాద్‌కు చెందిన ఎంపిసి ఎలక్ట్రానిక్స్ సంస్థకు తెలంగాణ విద్యుత్ ఉత్తర సంస్థ రహదారి మరియు వీధి దీపాల కోసం లైటింగ్ సరఫరాదారుగా మళ్లీ అనుమతి ఇచ్చింది. ఈ అనుమతి మూడు సంవత్సరాలపాటు చెల్లుబాటు అవుతూ విద్యుత్ కేంద్రాలు మరియు అనుబంధ సౌకర్యాలలో నిర్వహణ, నిర్మాణ అవసరాల కోసం లైటింగ్ పరికరాల సరఫరాకు వర్తిస్తుంది. కఠినమైన సాంకేతిక ప్రమాణాలు, చట్టపరమైన నిబంధనలు మరియు పనితీరు ప్రమాణాలను సంస్థ నిరంతరం పాటించడం వల్ల ఈ పునరుద్ధరణ లభించింది. శక్తి పొదుపు, భద్రత మరియు దీర్ఘకాలిక ప్రయోజనాలను అందించే పరిష్కారాలతో రాష్ట్ర మౌలిక వసతుల అభివృద్ధికి సంస్థ తన వంతు సహకారం కొనసాగించనుంది.

## జీరో-ఫారెక్స్ డైమండ్ రిజర్వ్ కార్డ్




ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ జీరో-ఫారెక్స్ డైమండ్ రిజర్వ్ క్రెడిట్ కార్డును ప్రారంభించింది, ఇది అంతర్జాతీయ ప్రయాణికులు మరియు ప్రీమియం లైఫ్‌స్టైల్ కోసం రూపొందించబడింది. ఈ కార్డ్‌లో అన్ని అంతర్జాతీయ ఖర్చులపై ఫారెక్స్ మార్కప్ రాహిత్యం, హోటల్ మరియు ఫ్లైట్ బుకింగ్‌లపై రివార్డ్ పాయింట్లు, దేశీయ మరియు అంతర్జాతీయ లాంజ్ యాక్సెస్, గోల్ఫ్ రౌండ్లు, మూవీ బిగ్-వన్-గెట్-వన్, ట్రిప్ రద్దు కవర్, సామాను మరియు విమాన ప్రయాణం ఇన్సూరెన్స్ వంటి ప్రయోజనాలు, భద్రత మరియు జీవనశైలి అనుకూలతలున్నాయి. 8.5% ప్రామాణిక వడ్డీ రేట్లు, ఏటీఎం వద్ద 0% వడ్డీ, రివార్డ్ పాయింట్లకు లైఫ్‌టైమ్ వాలిడిటీ, ఇంధన సర్‌ఛార్జ్ రాయితీలు మరియు ₹6 లక్షల వార్షిక ఖర్చులపై ఫ్రీ రిన్యువల్ ఫీ తో, ఈ కార్డ్ అంతర్జాతీయ ప్రయాణికులకు మరియు ప్రీమియం జీవనశైలి కోసం అనువైన ఎంపికగా ఉంది.

## ప్రయాణాలలో భారతదేశం ఉబర్ 2025




2025లో భారతదేశంలో ఉబర్ వినియోగం అతి పెద్దగా పెరిగింది, మొత్తం 11.6 బిలియన్ కిలోమీటర్లు ప్రయాణించబడింది, ఇది 2024కి కంటే 26.5 శాతం ఎక్కువలే అత్యధికంగా సాయంత్రం 6 గంటలకు, శుక్రవారం ఎక్కువగా బుకింగ్ అయ్యాయి, నవంబర్ నెలలో ట్రిప్‌లు ఎక్కువగా జరిగాయి, మరియు డిసెంబర్ 12, 2025 ఒకే రోజు అత్యధిక బుకింగ్స్ నమోదు చేయబడింది. ముంబై, కోల్‌కతా బెట్టర్ ప్రయాణాలకు ప్రసిద్ధి చెందగా, భువనేశ్వర్, త్రివేండ్రమ్ ఆఫీస్ గంటల్లో ఎక్కువగా ఉ పయోగించబడ్డాయి. ఆగ్ర, మైసూరు, పురి, లొనావాలా ప్రధానంగా టూరిస్టుల ప్రయాణాలకు ఉ పయోగించబడ్డాయి. ఉబర్ జులు 365 మిలియన్ కిలోమీటర్లు ప్రయాణించగా, ఉబర్ బ్లాక్ 34 మిలియన్ల కిలోమీటర్లు సేవలు అందించాయి. ఉబర్ కూరియర్, ఉబర్, పెట్ సేవలు విస్తృతంగా ఉపయోగించబడ్డాయి. కోచి నగరం అత్యుత్తమ రైడర్ రేటింగ్ 4.91తో ముందంజలో, త్రివేండ్రమ్, పూణే, చెండీగఢ్ తదితర నగరాలు తర్వాత ఉన్నాయి. ఢిల్లీ, హైదరాబాదు, బెంగళూరు, ముంబై, పూణే అత్యధిక ఉబర్ రైడ్స్ కలిగిన నగరాలు, భువనేశ్వర్, త్రివేండ్రమ్, జైపూర్, అహ్మదాబాద్, చెండీగఢ్ వేగవంతమైన నగరాలు, మరియు ముంబై-పూణే, ఢిల్లీ-ఆగ్ర, బెంగళూరు-మైసూరు ప్రధాన అంతర్జాతీయ మార్గాలు.

## ఆక్సిస్ బ్యాంక్ కొత్త 'సేఫ్టీ సెంటర్'ప్రారంభం

AXIS BANK

ఆక్సిస్ బ్యాంక్ డిజిటల్ ఫ్రాడ్ పెరుగుదలను ఎదుర్కొనేందుకు 'సేఫ్టీ సెంటర్'ను ప్రారంభించింది, ఇది ఖాతాదారులకు పూర్తిగా నియంత్రణ ఇచ్చే రియల్-టైమ్ భద్రతా ఫీచర్లను అందిస్తుంది. ఎమ్ఎంఐ షీల్డ్ వంటి ప్రత్యేక ఫీచర్ ద్వారా బ్యాంక్ సందేశాల నిజమైన సోర్స్‌ను ధ్రువీకరించవచ్చు. ఖాతాదారులు ఇంటర్నెట్ బ్యాంకింగ్ ట్రస్ట్‌ను అదిచేయడం, ఫండ్ ట్రాన్స్‌ఫర్, యుపిఐ చెల్లింపులు నిలిపివేయడం, కొత్త పేయీలను అడ్డుకోవడం, ట్రాన్సాక్షన్ పరిమితులను సెట్ చేయడం వంటి నియంత్రణలను పొందవచ్చు. ఈ సెంటర్ ద్వారా భద్రతా సెట్టింగ్స్ తక్షణం అమలవుతాయి, కస్టమర్ సపోర్ట్ లేదా బ్రాంచ్ అవసరం లేకుండా ఖాతాలను సురక్షితంగా ఉంచవచ్చు. ఇది డిజిటల్ ఫ్రాడ్ ప్రమాదాన్ని తగ్గిస్తూ, బ్యాంకింగ్ అనుభవాన్ని సౌకర్యవంతం చేస్తుంది. ఎమ్ఎంఐ షీల్డ్, ఇన్-యాప్ ఓటీపీ వంటి ఆధునిక భద్రతా ఫీచర్లు,సురక్షిత బ్యాంకింగ్ ఇనిషియేటివ్‌లో భాగంగా ఖాతాదారులకు భవిష్యత్తుకి తగిన, మరింత భద్రమైన డిజిటల్ ఎకోసిస్టమ్‌ను అందిస్తాయి.




## బాధ్యతను నిర్వర్తించడంలో

# వాయు నాణ్యత నిర్వహణ కమిషన్ విఫలం



● దిల్లీ కాలుష్యం పై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు ● కాలుష్య నియంత్రణ సంస్థపై సుప్రీం ప్రశ్నల వర్షం
● రెండు వారాల్లో నిపుణుల సమావేశాన్ని నిర్వహించాలని ఆదేశం

ఢిల్లీ : దిల్లీలో ఎయిర్ పొల్యూషన్ నివారణ విషయంలో ఃవాయు నాణ్యత నిర్వహణ కమిషన్ః పనితీరుపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. దిల్లీ సరిహద్దుల్లో ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి టోల్ ప్లాజాల తాత్కాలిక మూసివేత లేదా తరలింపుపై దాఖలైన పిటిషన్పై మంగళవారం చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్మాల్యా బాగ్చీలతో కూడిన ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా అత్యున్నత ధర్మాసనం ఃవాయు నాణ్యత నిర్వహణ కమిషన్ః పై అసహనం వ్యక్తం చేసింది. టోల్ ప్లాజాల తరలింపు లేదా మూసివేత అంశంపై నిర్ణయం తీసుకోవడానికి కమిషన్ రెండు నెలల సమయం కోరగా, కోర్టు దానిని తీవ్రంగా తప్పుబట్టింది.ఃసీఏక్యూఎం తన విధులను సక్రమంగా నిర్వర్తించడంలో విఫలమవుతోంది. ముందు కాలుష్యానికి గల కారణాలను గుర్తించాలని, ఆ తర్వాతే పరిష్కారం కోసం ప్రయత్నించాలి. జనవరి 2న సమావేశం నిర్వహించి, మళ్లీ రెండు నెలల సమయం కావాలని అడగడం ఆమోదయోగ్యం కాదు. రెండు వారాల్లో నిపుణుల సమావేశం నిర్వహించాలి. కాలుష్యం తీవ్రత పెరగడానికి గల ప్రధాన కారణాలపై నివేదిక సమర్పించాలి. ఇన్ని రోజులు గడిచినా కాలుష్యానికి గల అసలు కారణాలను గుర్తించారా? పబ్లిక్ డొమైన్లో చాలా సమాచారం అందుబాటులో ఉందని నిపుణులు వ్యాసాలు రాస్తున్నారు. ప్రజలు తమ అభిప్రాయాలను మాకు మెయిల్ చేస్తున్నారు. కమిషన్ ఏం చేస్తోంది? భారీ వాహనాలు కాలుష్యానికి పెద్ద ఎత్తున కారణమవుతున్నాయని అందరికీ తెలుసు. అయితే వాటిని ఎలా నియంత్రించాలి అనేదే మొదటి ప్రశ్న. కాలుష్య సమస్యకు సంబంధించి దశలవారీగా దీర్ఘకాలిక పరిష్కారాలను పరిగణనలోకి తీసుకోవాలి. టోల్ ప్లాజాల అంశాన్ని కూడా సమగ్రంగా పరిశీలించాలి. టోల్ ప్లాజాల సమస్యతో పాటు, కాలుష్య నివారణకు ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా దీర్ఘకాలిక పరిష్కారాలను దశలవారీగా అమలు చేయాలిః అని సుప్రీంకోర్టు సూచించింది.

రైతులను నిందించడం సరికాదు : సుప్రీం కోర్టు బస్సులు, ట్రక్కులు, పంట వ్యర్థాల దహనం తదితర కారణాల వల్ల దిల్లీలో కాలుష్య సమస్య తీవ్రమవుతోందని అధికారులు నివేదికలో పేర్కొనడంపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. కాలుష్యానికి బస్సులు, ట్రక్కులే కారణమని చెప్పడం చాలు సులభమమని పేర్కొంది. కానీ, వాటిని నిలిపివేస్తే సామాన్య పౌరులు ఎలా ప్రయాణిస్తారని ప్రశ్నించింది. కాలుష్యం ప్రస్తావన వచ్చినప్పుడల్లా రైతులను నిందించడం సరికాదంటూ వ్యాఖ్యానించింది. ఈ సమస్యపై ఊహలకు బదులు శాస్త్రీయ ఆధారాలు సమర్పించాలని సీఏక్యూఎంను ఆదేశించింది.
కొవిడ్ సమయంలో రైతులు పెద్ద మొత్తంలో పంట వ్యర్థాలను తగలబెట్టారని, అయినప్పటికీ దిల్లీలో కాలుష్య సమస్య రాలేదని సుప్రీం కోర్టు ప్రస్తావించింది. ప్రస్తుత కాలుష్యానికి పంట వ్యర్థాల దహనం, వాహనాలు మాత్రమే కాకుండా ఇంకా సంక్లిష్టమైన కారణం ఉండొచ్చని అభిప్రాయం వ్యక్తం చేసింది. ఈ సమస్యకు గల ప్రధాన కారణాన్ని గుర్తించగలిగారా? అని అధికారులను ప్రశ్నించింది. కాలుష్య సమస్యపై లోతైన విశ్లేషణ చేయాల్సిన అవసరముందని సుప్రీం కోర్టు సూచించింది. ముందుగా కాలుష్యానికి గల ప్రధాన కారణాలను గుర్తించాలని, తర్వాత దాన్ని ఎదుర్కొనేందుకు సమర్థవంతమైన పరిష్కారాలను కనుగొనాలని ఆదేశించింది. కాలుష్య నివారణ చర్యలపై ప్రజల్లోనూ అవగాహన కల్పించాలని సూచించింది.
ఃవాయు కాలుష్యంతో భారత్కు అతి పెద్ద ముప్పుఃఇటీవల కొవిడ్ అనంతరం భారత్కు ఎదురవుతున్న అతిపెద్ద ప్రమాదం వాయు కాలుష్యమేననీ పరిశోధకులు తెలిపారు. దీన్ని నివారించడానికి సత్వరం కార్యాచరణ చేపట్టకపోతే పరిస్థితి ఏటేటా దిగజారిపోతుందని హెచ్చరించారు. వాయు కాలుష్యం వల్ల కంటికి కనిపించకుండా శ్వాసకోశ వ్యాధులు ఏకమవుతున్నాయని, ఏదో ఒకరోజు అవన్నీ నిశబ్ధ సునామీలా విరుచుకుపడతాయని వెల్లడించారు. బ్రిటన్లోని భారత సంతతి శ్వాసకోశ వ్యాధి నిపుణులు మనీశ్ గౌతమ్, రజయ్ నారాయణ్లతో పాటు బ్రిటిష్ మిడ్ల్యాండ్ మెట్రోపాలిటన్ విశ్వవిద్యాలయ ఆస్పత్రి ఆచార్యుడు డెరెక్ కానల్లీ ఈ విషయాలను తెలియజేశారు. పూర్తి కథనం కోసం ఈ లింక్పై క్లిక్ చేయండి.న్యూఢిల్లీ : భారత్పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో కేంద్రంపై కాంగ్రెస్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది. ట్రంప్ మెప్పు పొందేందుకు మోదీ చేసిన పనుల వల్ల ఎలాంటి మేలు జరగలేదని తీవ్ర విమర్శలు చేసింది. బలవంతపు కౌగిలింతలు, ప్రచార కార్యక్రమాలు, సోషల్ మీడియా పోస్టులు భారత్కు చాల తక్కువ మేలు చేశాయని ఆరోపించింది. ఈ మేరకు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ ఎక్స్లో పోస్ట్ చేశారు. ҫవైట్హౌస్లో ప్రధానమంత్రి మోదీకి ఉన్న మంచి స్నేహితుడు భారత్ పట్ల తన అస్థిర విధానాన్ని కొనసాగిస్తున్నాడు. రష్యా నుంచి చమురు కొనుగోలును ఆపకపోతే భారతదేశం నుంచి అమెరికా దిగుమతులపై సుంకాలను పెంచుతామని ఆయన మరోసారి బెదిరించారు. నమస్తే ట్రంప్, హౌడీ మోదీ కార్యక్రమాలు, బలవంతపు కౌగిలింతలు, అమెరికా అధ్యక్షుడిని ప్రశంసిస్తూ చేసిన సోషల్ మీడియా పోస్ట్ల వల్ల ఎలాంటి మేలు జరగలేదు.ҫ అని అన్నారు.ఃఅయినా ప్రధానమంత్రి నుంచి ఒక్క మాట కూడా రావడం లేదుఃమరోవైపు భారత్పై అమెరికా అధ్యక్షుడు చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ అధికార ప్రతినిధి సుప్రియా శ్రీనాథె మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం భారతదేశ గౌరవాన్ని కాపాడలేకపోతుందని విమర్శించారు. ҫట్రంప్ భారతదేశాన్ని అవమానిస్తూ, ఎగతాళి చేస్తున్నారు. అమెరికా ఒత్తిడితో తనను సంతోషపెట్టడానికి రష్యా చమురు దిగుమతిని ప్రధాని మోదీ తగ్గించారని ట్రంప్ అన్నారు. ఇలాంటి వారు నా దేశాన్ని ఎగతాళి చేస్తున్నారు. అయినా కానీ ప్రధానమంత్రి నుంచి ఒక్క మాట కూడా రావడం లేదు. భారత గౌరవాన్ని కాపాడేందుకు వీరిని ఎదిరించలేని మోదీ ఓ బలహీనమైన, పిరికివాడు.ҫ అని ఆమె ఎక్స్లో పోస్ట్ చేశారు.
రష్యాతో వ్యాపారం కొనసాగిస్తే సుంకాలను మరింత వేగంగా పెంచుతానని ట్రంప్ వార్నింగ్ అంతకుముందు రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఆగ్రహం వ్యక్తం చేశారు. రష్యా చమురు అంశంలో భారత్ తమకు సహకరించకపోతే సుంకాలను పెంచుతానని బెదిరింపులకు దిగారు. ప్రధాని నరేంద్ర మోదీ చాలా మంచి వ్యక్తి అని, తాను సంతోషంగా లేనన్న విషయం ఆయనకు తెలుసు అని ట్రంప్ వ్యాఖ్యానించారు. తనను సంతోషపెట్టడం చాలా ముఖ్యమని, రష్యాతో వ్యాపారం కొనసాగిస్తే సుంకాలను మరింత వేగంగా పెంచుతానని ట్రంప్ హెచ్చరించారు. అది భారత్కు మంచిది కాదన్నారు. ఈ మేరకు ట్రంప్ మాట్లాడిన ఆడియో క్లిప్పు శ్వేతసౌధం సామాజిక మాధ్యమం ఎక్స్లో షేర్ చేసింది. భారత్–అమెరికా మధ్య వాణిజ్య చర్చలు జరుగుతున్న వేళ టారిఫ్లు పెంచుతానని ట్రంప్ బెదిరింపులు రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. కొన్ని నెలల కిందట మోదీ తనతో మాట్లాడుతూ రష్యా నుంచి చమురు కొనుగోళ్లను ఆపేస్తానని హామీ ఇచ్చినట్లు ప్రకటించి ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడు తాజాగా బెదిరింపులకు దిగారు.రష్యా చమురు కొనుగోళ్లపై భారత్ వాదన
కాగా, రష్యా నుంచి చమురు కొనుగోళ్లను భారత్ సమర్థించుకుంటూనే వస్తోంది. దేశీయ ఇంధన అవసరాల దృష్ట్యా తక్కువ ధరకు లభిస్తున్న చమురును కొనుగోలు చేయడం తప్పనిసరని దిల్లీ స్పష్టం చేస్తోంది. ఉక్రెయిన్ యుద్ధం తర్వాత రష్యా చమురుపై పశ్చిమ దేశాలు ఆంక్షలు విధించడంతో, భారత్ రాయితీ ధరలకు చమురును దిగుమతి చేసుకుంటోంది. అయితే దీనిపై వాషింగ్టన్లో అసంతృప్తి పెరుగుతోంది. భారత్ రష్యాతో వాణిజ్య సంబంధాలు కొనసాగించడం అమెరికా ఆంక్షల ప్రభావాన్ని తగ్గిస్తున్నాయన్న వాదన వినిపిస్తోంది.

# ఎస్ఐఆర్లో ఈసీ ఉపయోగిస్తోంది బీజేపీ అభివృద్ధి చేసిన అప్లికేషన్నే

● బెంగాల్లో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియపై మమతా బెనర్జీ ఫైర్ ● ఎన్నికల సంఘం తప్పుడు విధానాలను అవలంబిస్తోందని ఆరోపణ

బెంగాల్ : బంగాల్లో జరుగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్)ప్రక్రియపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ధ్వజమెత్తారు. బంగాల్లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కోసం బీజేపీ ఐటీ సెల్ అభివృద్ధి చేసిన మొబైల్ అప్లికేషన్ను ఈసీ వినియోగిస్తోందని సీఎం ఆరోపించారు. దక్షణ 24 పరగణ జిల్లాలో మీడియాతో మాట్లాడిన ఆమె ఓటరు జాబితా సవరణ కోసం కేంద్ర ఎన్నికల సంఘం తప్పుడు విధానాలను అవలంబిస్తోందని అన్నారు. అర్హత కలిగిన ఓటర్లను చనిపోయిన వారిగా పేర్కొంటూ ఓటరు జాబితా నుంచి వారి పేరును తొలగిస్తోందని తెలిపారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఆరోగ్యం క్షణించిన వారిని బలవంతంగా విచారణకు పిలుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈసీ చర్యలు అప్రజాస్వామికం, రాజ్యాంగ విరుద్ధమని మమత తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో పాల్గొనేటప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరోవైపు ఈసీకి వ్యతిరేకంగా టీఎంసీ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. సర్ ప్రక్రియను చట్టవిరుద్ధ, ఏకపక్ష విధానాలతో ఈసీ చేపడుతోందని పిటిషన్లో పేర్కొంది. మరోవైపు ఎస్ఐఆర్ ప్రక్రియ రాష్ట్రంలోని ఓటర్లను మరింత ఇబ్బందులకు గురిచేస్తోందని మమతా బెనర్జీ ఆరోపించారు.
ҫఎస్ఐఆర్ నిర్వహణ కోసం ఈసీ అన్ని రకాల తప్పుడు విధానాలను అవలంబిస్తోంది. అర్హత కలిగిన ఓటర్లను ఃచనిపోయినః వారిగా గుర్తించి, వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారిని, వికలాంగులను విచారణలకు హాజరు కావాలని బలవంతం చేస్తోంది. ఈ ప్రక్రియ కోసం ఈసీ, బీజేపీ అభివృద్ధి చేసిన ఐటీ మొబైల్ అప్లికేషన్లను ఉపయోగించుకుంటోంది. ఇది చట్టవిరుద్ధం, రాజ్యాంగ విరుద్ధం, అప్రజాస్వామికం. ఇది ఇలా కొనసాగకూడదుҫ మమతా బెనర్జీ, బంగాల్ ముఖ్యమంత్రి అన్నారు
బీజేపీ మార్గదర్శకత్వంలోనే ఎన్నికల సంఘం(ఈసీ) పనిచేస్తోందని అంతకుముందు కూడా మమతా బెనర్జీ ఆరోపించారు. ఎస్ఐఆర్ పేరుతో ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. అదే విధంగా బంగాల్లో నిర్వహించిన ప్రత్యేక ముమ్మర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో చాలా తప్పులున్నాయని పేర్కొన్నారు. చట్టపరంగా ఓటు హక్కు కలిగిన అనేక మంది ఓట్లను తొలగించారని మండిపడ్డారు. కనీసం రెండేళ్లు పట్టే ఓటరు గణన ప్రక్రియ కేవలం రెండు నెలల్లోనే పూర్తిచేయడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటంటూ ప్రశ్నించారు. ఏకపక్షంగా, లోపభూయిష్టంగా ఉన్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కసరత్తు (ఎస్ఐఆర్)ను బంగాల్లో నిలిపివేయాలని ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్కుమార్కు మమతా ఇదివరకే విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత రూపంలో సర్ను కొనసాగిస్తే చాలా మంది తమ ఓటుహక్కును కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు.
ధ్రువీకరణ ప్రక్రియకు వారు అనర్హులు!
మరోవైపు ఎస్ఐఆర్ విచారణల కోసం నియమించిన కేంద్ర అధికారులపై కూడా మమత ఇదివరకే తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. స్థానిక భాషపై అవగాహన లేని



వారిని పరిశీలకులుగా నియమించడం సరికాదన్నారు. వారు రెండో దశ ధ్రువీకరణ ప్రక్రియ నిర్వహించడానికి అనర్హులని పేర్కొన్నారు. రాష్ట్రంలోకి బీజేపీ బయట రాష్ట్రాల నుంచి ప్రజలను తీసుకొచ్చే ప్రయత్నాలు చేస్తోందని, వీరిని గుర్తించి నిలువరించాలని బీఎల్ఏలకు మమత దిశానిర్దేశం చేశారు.
ఈసీ అధికారుల సమీక్ష
ఇదిలా ఉండగా, త్వరలో ఎన్నికలు నిర్వహించనున్న బంగాల్, అసోం, కేరళ, తమిళనాడుతో పాటు కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరిలలో సన్నాహాలపై ఈసీ అధికారులు సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలు రాష్ట్రాల అధికారులు హాజరయ్యారు.



# తొక్కిసలాట కేసులో టీవీకే అధినేత విజయ్కు సీబీఐ సమన్లు


● 41 మందిని బలిగొన్న విషాదంపై సీబీఐ దర్యాప్తు ● జనవరి 12న హాజరుకావాలంటూ టీవీకే చీఫ్కు ఆదేశాలు
● సుప్రీంకోర్టు ఆదేశాలతో విచారణ

చెన్నై: తమిళనాడు ప్రముఖ సినీ నటుడు, ఃతమిళగ వెట్రి కళగంః అధినేత విజయ్కు కేంద్ర దర్యాప్తు సంస్థ నుంచి పిలుపు వచ్చింది. గత సెప్టెంబర్లో కరూర్లో జరిగిన ఘోర తొక్కిసలాట ఘటనకు సంబంధించి ఆయనను విచారించేందుకు సీబీఐ సిద్ధమైంది. ఈ కేసులో వివరణ ఇచ్చేందుకు జనవరి 12న (సోమవారం) తమ ఎదుట హాజరుకావాలని విజయ్కు సీబీఐ అధికారులు సమన్లు జారీ చేశారు. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ విషాద ఘటనపై సుప్రీంకోర్టు సీబీఐ విచారణకు ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే విచారణ వేగవంతం చేసిన అధికారులు ఇప్పుడు ఏకంగా పార్టీ అధినేతకే నోటీసులు జారీ చేశారు.
అసలేం జరిగింది?
సెప్టెంబర్ 27న కరూర్ వేదికగా జరిగిన టీవీకే బహిరంగ సభ పెను విషాదంగా మారింది. ఆ రోజు జరిగిన తొక్కిసలాటలో ఏకంగా 41 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 60 మందికి పైగా తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ ఘటనపై దేశవ్యాప్తంగా తీవ్ర విమర్శలు వచ్చాయి. భద్రతా వైఫల్యాలే దీనికి కారణమని ఆరోపణలు వెల్లువెత్తాయి. ఇప్పుడు ఈ మరణాలపై సీబీఐ కూపీ లాగుతోంది.
సామర్థ్యానికి మించి జనం
ఘటన జరిగిన రోజు అక్కడ పరిస్థితులు దారుణంగా ఉన్నాయని దర్యాప్తులో తేలింది. సభ నిర్వహించిన మైదానం సామర్థ్యం కేవలం 10,000 మంది మాత్రమే. కానీ అక్కడికి ఏకంగా 30,000 మందికి పైగా జనం పోటెత్తారు. నిర్వాహకులు సరైన అంచనా వేయలేకపోయారు. కనీసం ఆహారం, తాగునీటి సౌకర్యాలు కూడా ఏర్పాటు చేయలేదు. దీంతో జనం ఆకలిదప్పులతో అలమటించారు. ఇది కూడా తొక్కిసలాట తీవ్రత పెరగడానికి ఒక కారణమైంది.
విజయ్ ఆలస్యం, సహనం కోల్పోయిన జనం
విజయ్ రాక ఆలస్యం కావడం వల్లే పరిస్థితి చేయి దాటిపోయిందని అధికారులు భావిస్తున్నారు. షెడ్యూల్ ప్రకారం విజయ్ మధ్యాహ్నం 12 గంటలకు వేదిక వద్దకు రావాల్సి ఉంది. కానీ ఆయన వచ్చేసరికి సాయంత్రం 7 గంటలు అయ్యింది. దాదాపు 7 గంటల పాటు జనం ఎండలో, ఆకలితో పడిగాపులుగాశారు. ఆయన వచ్చే సమయానికి జనసంద్రం వెల్లువలా మారింది. ఆయన ప్రచార రథంతో పాటు బయట నుంచి కూడా జనం ఒక్కసారిగా తోసుకువచ్చారు.
చెప్పులు విసిరారు, చెట్లు ఎక్కారు
విజయ్ రాకతో అక్కడ గందరగోళం నెలకొంది. ఆయన్ను చూసేందుకు జనం చెట్లు, ఇళ్ల పైకప్పులు ఎక్కారు. కరెంట్ స్తంభాలు కూడా ఎక్కడంతో, షాక్ కొట్టకుండా అధికారులు విద్యుత్ సరఫరా నిలిపివేశారు. చీకటి పడటం, తోపులాట జరగడంతో పరిస్థితి అదుపు తప్పింది. విజయ్ దృష్టిని ఆకర్షించడానికి కొందరు ఆయన ప్రచార రథంపైకి చెప్పులు విసిరారు. జనం ఒకరినొకరు నెట్టుకోవడంతో చాలా మంది స్పృహతప్పి పడిపోయారు. పరిస్థితిని అదుపు చేయడానికి పోలీసులు లాఠీచార్జ్ చేయాల్సి వచ్చింది.
**క్షమాపణలు చెప్పిన విజయ్ :** ఘటన జరిగిన నెల రోజుల తర్వాత విజయ్ బాధిత కుటుంబాలను కలిశారు. చెన్నై సమీపంలోని మహాబలిపురం రిసార్ట్లో బాధితులతో సమావేశమయ్యారు. ఈ ఘటన పట్ల ఆయన పశ్చాత్తాపం వ్యక్తం చేశారు. ҫమిమ్మల్ని వెంటనే కలవలేనందుకు నాకు చాలా గిల్టీగా అనిపించింది. అప్పుడు నా బుర్ర పనిచేయలేదు. ఏం ఆలోచించలేకపోయాను. ఇప్పుడు మిమ్మల్ని కలిశాక నా మనసు కుదుటపడిందిҫ అని విజయ్ బాధితులతో ఎమోషనల్ అయ్యారు. మృతుల కుటుంబాలకు రూ.20 లక్షలు, గాయపడిన వారికి రూ.2 లక్షల చొప్పున పరిహారం కూడా ప్రకటించారు.అరెస్టులు, విడుదల ఈ ఘటనకు బాధ్యుడిగా టీవీకే కరూర్ పశ్చిమ జిల్లా కార్యదర్శి మతియళగన్ను పోలీసులు మొదట అరెస్ట్ చేశారు. ఏర్పాట్లలో లోపాల వల్లే ఈ ప్రమాదం జరిగిందని ఆరోపించారు. అయితే కోర్టు ఆయన జ్యుడీషియల్ కస్టడీని పొడిగించేందుకు నిరాకరించడంతో తర్వాత విడుదలయ్యారు.
ఇప్పుడు నేరుగా విజయ్కే సీబీఐ నోటీసులు రావడంతో, సోమవారం విచారణలో ఏం జరుగుతుందన్నది ఆసక్తికరంగా మారింది.

# అమెరికాకు కొలంబియా అధ్యక్షుడు సవాల్

● సైనిక చర్యకు దిగితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయంటూ వార్నింగ్
●మాతృభూమి కోసం అవసరమైతే ఆయుధాలు చేతపడతానన్నా కొలంబియా అధ్యక్షుడు పెట్రో

న్యూఢిల్లీ : వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోను నిర్బంధించిన అనంతరం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన వ్యాఖ్యలకు కొలంబియా అధ్యక్షుడు గుస్తావో పెట్రో ఘాటుగా స్పందించారు. తమ దేశంపై అమెరికా సైనిక చర్య చేపడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. తాను ఆయుధాన్ని పట్టుకోనని గతంలో ప్రమాణం చేశానని, కానీ మాతృభూమి కోసం అవసరమైతే వాటిని మళ్లీ చేతపడతానన్నారు. ఃనన్ను తీసుకెళ్లండి. ఇక్కడే మీ కోసం ఎదురు చూస్తున్నాః అని గతంలో మదురో సవాల్ చేసినట్లుగానే వ్యాఖ్యానించారు. లాటిన్ అమెరికాలోని మెక్సికో, క్యూబా, కొలంబియాలను ఉద్దేశిస్తూ పద్ధతి మార్చుకోకపోతే వెనెజువెలా పరిస్థితే ఎదుర్కోవాల్సి వస్తుందని ట్రంప్ హెచ్చరించిన నేపథ్యంలో పెట్రో ఈ విధంగా స్పందించారు.
**గెరిల్లా పోరాటంలో పాల్గొన్న కొలంబియా అధ్యక్షుడు!**
మరోవైపు వెనెజువెలాపై దాడిని తీవ్రంగా ఖండించిన కొలంబియా అధ్యక్షుడు పెట్రో తమ రైతులపై (అమెరికా) బాంబులు వేస్తే, పర్వత ప్రాంతాల్లో వేలాది మంది గెరిల్లాలు ఉద్యమిస్తారని వ్యాఖ్యానించారు. దేశంలో అనేక మంది అభిమానించే అధ్యక్షుడిని నిర్బంధిస్తే, ప్రజల ఊరుకోరని, ఆగ్రహానికి గురవుతారని పేర్కొన్నారు. 1990కి ముందు పెట్రో గెరిల్లా పోరాటంలో పనిచేశారు. ఇదిలా ఉండగా, బెదిరింపులు, బలప్రయోగం అనేవి అంతర్జాతీయ సంబంధాల్లో ఆమోదయోగ్యం కాదని కొలంబియా విదేశీ వ్యవహారాల శాఖ పేర్కొంది. చర్చలు, సంప్రదింపుల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని సూచించింది. హింస, బలప్రయోగం ద్వారా ప్రజాస్వామ్యాన్ని రక్షించలేమనే విషయాన్ని అర్థం చేసుకోవాలని కోరింది.
ధైర్యముంటే అధ్యక్ష భవనానికి వచ్చి నన్ను తీసుకెళ్లండి!
వెనెజువెలా అధ్యక్షుడు నికొలస్ మదురోను అమెరికా బలగాలు నిర్బంధించే కొన్ని నెలల క్రితం అమెరికా అధ్యక్షుడిని ఉద్దేశిస్తూ మదురో చేసిన ప్రసంగం వైరల్గా మారింది. ఃధైర్యముంటే అధ్యక్ష భవనానికి వచ్చి తనను తీసుకెళ్లండిః అని మదురో అందులో సవాల్ విసిరినట్లు వీడియోలో ఉంది. అయితే అలాగే చేసిన అమెరికా సైన్యం వెనెజువెలా అధ్యక్ష భవనంలోకి వెళ్లి ఆయన్ను అరెస్టు చేసి తీసుకుపోవడం గమనార్హం.
అంతకుముందు వెనెజువెలా అధ్యక్షుడిని అరెస్టు చేసేందుకు సాయం చేస్తే ఇదివరకు ప్రకటించిన నజరానాను 50 మిలియన్ డాలర్ల(సుమారు రూ.450 కోట్లు)కు పెంచుతున్నట్లు అమెరికా ప్రకటించింది. దీనిపై తీవ్రంగా స్పందించిన మదురో, అమెరికాను ఉద్దేశిస్తూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఃవచ్చి నన్ను తీసుకెళ్లండి. మీకోసం నేను మిరాఫ్లోర్లోనే (వెనెజువెలా అధ్యక్ష భవనం) ఎదురు చూస్తున్నా. ఆలస్యం




చేయొద్దుః అని ఉద్వేగ ప్రసంగంలో సవాల్ విసిరారు.
ఆపరేషన్ ఃఆబ్జల్యూట్ రిజాల్వ్ః ఎలా చేశారో తెలుసా?
వెనెజువెలా అధ్యక్షుడు మదురో వ్యాఖ్యలతో పాటు అమెరికా ఆపరేషన్కు సంబంధించిన వీడియోను వైట్హౌస్ సోషల్ మీడియాలో పోస్టు చేసింది. ఆయనకు ఆ అవకాశం వచ్చిందంటూ వ్యంగ్యాస్త్రం విసిరింది. దేశీయ, విదేశ బెదిరింపుల నుంచి అమెరికా పౌరులను ట్రంప్ యంత్రాంగం ఎప్పుడూ రక్షిస్తుందని పేర్కొంది. అంతకుముందు కూడా ఇటువంటి వీడియోను ట్రంప్ కూడా తన సొంత సామాజిక మాధ్యమ వేదిక ట్రూత్ సోషల్లో పోస్టు చేశారు.

# 'నాటో' కథ ముగిసినట్లేనా

● గ్రీన్ లాండ్ను అమెరికా స్వాధీనం చేసుకుంటే అదే గతి
● నాటో కూటమిపై డెన్మార్క్ ప్రధానమంత్రి మెటె ఫ్రెడరిక్సన్ సంచలన వ్యాఖ్యలు
● గ్రీన్ లాండ్తో కూడిన ఆర్కిటిక్ ప్రాంత భద్రత, శాంతి, స్వేచ్ఛలను డెఈయూ దేశాలు పరిరక్షించుకుంటాయని వ్యాఖ్య.



న్యూఢిల్లీ : నాటో కూటమిపై డెన్మార్క్ ప్రధానమంత్రి మెటె ఫ్రెడరిక్సన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తమ దేశంలోని గ్రీన్లాండ్ను అమెరికా స్వాధీనం చేసుకుంటే, నాటో సైనిక కూటమి ఉనికి ముగిసిపోతుందన్నారు. 'నాటో' కూటమిలో ఉన్న తమ దేశంపై సైనిక దాడి చేయాలని అమెరికా నిర్ణయించుకుంటే, కూటమికి సంబంధించిన భావనే ముగిసిపోతుందని ఆమె పేర్కొన్నారు. ఇలాంటి చర్యల వల్ల రెండో ప్రపంచ యుద్ధం ముగిసిన నాటి నుంచి తమకు భద్రతను కల్పిస్తున్న నాటో కూటమి ఉనికి ప్రశ్నార్థకంగా మారే ముప్పు ఉంటుందని మెటె ఫ్రెడరిక్సన్ హెచ్చరించారు. వెనెజువెలాపై సైనిక దాడి చేసిన మరుసటి రోజు (ఆదివారం) అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 'గ్రీన్లాండ్ణ అంశాన్ని లేవనెత్తారు. ఖనిజ నిక్షేపాలకు నెలవైన గ్రీన్లాండ్ను అమెరికా అదుపులోకి తేవాల్సిన అవసరం ఉందని, దానిపై 20 రోజుల్లోగా మాట్లాడుదామన్నారు. గ్రీన్లాండ్ భద్రతపై డెన్మార్క్ పెద్దగా శ్రద్ధ పెట్టడం లేదన్నారు. ట్రంప్ వ్యాఖ్యలపై స్పందిస్తూ డెన్మార్క్ ప్రధానమంత్రి ఫ్రెడరిక్సన్ ఈ కామెంట్స్ చేశారు. తమ దేశాన్ని, తమ దేశంలోని గ్రీన్లాండ్ను ఈవిధంగా ట్రంప్ హెచ్చరించడాన్ని సీరియస్గా తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. గ్రీన్లాండ్తో కూడిన ఆర్కిటిక్ ప్రాంత భద్రత, శాంతి, స్వేచ్ఛలను డెన్మార్క్, యూరోపియన్ యూనియన్ (ఈయూ) దేశాలు పరిరక్షించుకుంటాయని స్పష్టం చేశారు.
**ఆక్రమణకు అమెరికా యత్నిస్తే తీవ్ర పర్యవసానాలు :** గ్రీన్లాండ్ ప్రధాని ట్రంప్ వ్యాఖ్యలపై గ్రీన్లాండ్ ప్రధానమంత్రి జెన్స్ ఫ్రెడరిక్ నీల్సన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రీన్లాండ్ను అమెరికా అంత ఈజీగా ఆక్రమించుకోలేదని, తీవ్ర పర్యవసానాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. రాత్రికి రాత్రి గ్రీన్లాండ్ను స్వాధీనం చేసుకోవాలనే ఆలోచనలు పక్కన పెట్టి, తమతో ఉన్న దీర్ఘకాలిక సంబంధాల పునరుద్ధరణపై అమెరికా ప్రభుత్వం ఫోకస్ పెడితే బాగుంటుందని హితవు పలికారు. గ్రీన్లాండ్ను వెనెజువెలాతో పోల్చి చూడటం సరికాదన్నారు. అమెరికా వైఖరి విషయంలో యావత్ డెన్మార్క్ దేశం ఐక్యంగా ముందుకు సాగాలని జెన్స్ ఫ్రెడరిక్ నీల్సన్ పిలుపునిచ్చారు.
**గ్రీన్లాండ్ చుట్టూ చైనా, రష్యా నౌకలు :** ట్రంప్ గ్రీన్లాండ్ ప్రాంతానికి చైనా, రష్యా సైన్యాలతో ముడిపెడుతూ ఇటీవలే ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ ప్రాంతం చుట్టూ ఆర్కిటిక్ మహా సముద్ర జలాల్లో చైనా, రష్యా యుద్ధ నౌకలు మోహరించి ఉన్నాయన్నారు. ఈనేపథ్యంలో అమెరికా జాతీయ భద్రత కోసం గ్రీన్లాండ్ను శత్రుదుర్భేధ్యంగా మార్చాల్సిన అవసరం ఉందన్నారు. ఆ పనిని డెన్మార్క్ చేయలేకపోతోందని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఇందుకోసం అమెరికా సహాయాన్ని యూరోపియన్ యూనియన్ (ఈయూ) తీసుకోవాలని సూచించారు. గ్రీన్లాండ్ తమది అని డెన్మార్క్ చెప్పుకుంటున్నప్పటికీ, ఆ ప్రాంతంపై డెన్మార్క్ ప్రభుత్వం పెద్దగా ఖర్చేం చేయలేదన్నారు. గ్రీన్లాండ్కు సైనిక భద్రత లేని పరిస్థితి నెలకొందని ట్రంప్ పేర్కొన్నారు. 300 ఏళ్ల క్రితం కూడా గ్రీన్లాండ్ తమ పరిధిలోనే ఉండేదని డెన్మార్క్ వాదిస్తోందని, అలా అయితే తాము కూడా కొన్ని బోట్లతో అక్కడే నివసించే వాళ్లమని ఆయన ఎద్దేవా చేశారు. ఈ అంశాలపై లోతైన చర్చ జరగాల్సిన అవసరం ఉందని అమెరికా ప్రెసిడెంట్ కామెంట్ చేశారు.
**ట్రంప్ వాదనలో నిజమెంత ?**
ఆర్కిటిక్ మహా సముద్ర ప్రాంతంలో గ్రీన్లాండ్ ద్వీపం ఉంది. అది డెన్మార్క్ దేశంలోని ఒక స్వయం పాలిత ప్రాంతం. గ్రీన్లాండ్ సరిహద్దుల విషయానికొస్తే, అత్యంత సమీపంలో కెనడా దేశం ఉంది. కెనడా దేశం, గ్రీన్లాండ్ మధ్యలో హన్స్ ఐలాండ్ అనే చిన్న ద్వీపం ఉంది. దీని భూభాగం విషయంలో కెనడా, డెన్మార్క్ (గ్రీన్లాండ్) దేశాల మధ్య శతాబ్దాల పాటు విభేదాలు కొనసాగాయి. చివరకు 2022లో ఈ ఐలాండ్ను రెండు దేశాలు చెరో సగం పంచుకున్నాయి. అసలు విషయం ఏమిటంటే హన్స్ ఐలాండ్లో జనం ఎవరూ నివసించరు. అంతా మంచుతో కప్పబడి ఉంటుంది. చైనాతో కానీ, రష్యాతో కానీ గ్రీన్లాండ్కు నేరుగా సరిహద్దులేం లేవు. కానీ గ్రీన్లాండ్కు అత్యంత దూరంగా, అమెరికాకు చెందిన అలస్కాకు సమీపంలో ఆర్కిటిక్ మహా సముద్ర జలాల్లో, మంచురాశుల కింద చైనా, రష్యా జలాంతర్గాములు మోహరించి ఉన్నాయి. రష్యా, చైనా కలిసి ఈ ప్రాంతంలో సంయుక్త సైనిక విన్యాసాలు కూడా చేస్తుంటాయి. తమ టార్గెట్ అమెరికా కాదని, శాస్త్రీయ, వాణిజ్య లక్ష్యాలతోనే ఇవన్నీ చేస్తున్నామని రష్యా, చైనా అంటున్నాయి. అయితే అసలు వ్యూహం మాత్రం వ్యూహాత్మక సైనిక లక్ష్యాలే అని పరిశీలకులు అంటున్నారు. కానీ గ్రీన్లాండ్పై రష్యా, చైనా సైన్యాలు ఫోకస్ పెట్టాయనే ట్రంప్ వాదనలో వాస్తవికత లేదని తేల్చి చెబుతున్నారు.గ్రీన్లాండ్కు అత్యంత దూరంలో చైనా, రష్యా నౌకలు : రక్షణ రంగ నిపుణుడు "ఆర్కిటిక్ సముద్రంలో చైనా, రష్యా నౌకల ఉనికి ఉండొచ్చు. కానీ అవి గ్రీన్లాండ్కు అత్యంత దూరంలో ఉంటాయి. బైనాక్యులర్తోనూ ఆ నౌకల నుంచి గ్రీన్లాండ్ను చూడలేరు" అని డానిష్ ఇన్స్టిట్యూట్ ఫర్ ఇంటర్నేషనల్ స్టడీస్కు చెందిన రక్షణ రంగ నిపుణుడు ఉల్రిక్ ప్రమ్ గాడ్ గతేడాది ఓ నివేదికలో ప్రస్తావించారు.
గ్రీన్లాండ్లో అమెరికా వైమానిక స్థావరం ఇప్పటికే గ్రీన్లాండ్లో అమెరికాకు ఒక వైమానిక స్థావరం ఉంది. దాన్ని 'పిటుఫ్ఫిక్ స్పేస్ బేస్ణ అంటారు. గతంలో 'థ్యూల్ ఎయిర్ బేస్ణ అని పిలిచేవారు. 1951లో డెన్మార్క్, అమెరికా మధ్య కీలకమైన రక్షణ ఒప్పందం కుదిరింది. నాటో కూటమి దేశాల సైనిక ప్రయోజనాల కోసం గ్రీన్లాండ్లో వైమానిక స్థావరం ఏర్పాటుకు ఆనాడు అమెరికాకు డెన్మార్క్ అనుమతిని మంజూరు చేసింది. శత్రుదేశాల క్షిపణుల రాకపై నాటో దేశాలకు ముందస్తు సందేశాలను చేరవేయడం, గగనతల దాడులపై ఎప్పటికప్పుడు అలర్టు పంపడం వంటి పనులను ఈ వైమానిక స్థావరం నుంచి చేస్తుంటారు. 2025 సంవత్సరంలో అమెరికా నుంచి ఎఫ్–35 యుద్ధ విమానాలను సైతం డెన్మార్క్ కొనుగోలు చేసింది. డెన్మార్క్ గడ్డపై అమెరికా సైనిక స్థావరాల ఏర్పాటు ప్రతిపాదనతో కూడిన బిల్లుకు డెన్మార్క్ పార్లమెంటు గతేడాది ఆమోదాన్ని తెలిపింది. డెన్మార్క్ని వైమానిక స్థావరాలను వినియోగించుకునే అవకాశాన్ని అమెరికాకు కల్పించాలని ఆనాడు నిర్ణయించారు. తాజాగా ట్రంప్ వ్యాఖ్యలతో డెన్మార్క్, అమెరికా మధ్య గ్యాప్ పెరిగింది. పరస్పర విశ్వాస భావనకు విఘాతం కలిగించేలా ట్రంప్ సర్కారు వైఖరి ఉందని పరిశీలకులు అంటున్నారు.
**గ్రీన్లాండ్ ఆసూన్న పోస్ట్ వైరల్ :** డెన్మార్క్ రియాక్షన్ కేటీ మిల్లర్ గతంలో ట్రంప్ ప్రభుత్వంలో అధికారిగా సేవలు అందించారు. ప్రస్తుతం అమెరికా ప్రభుత్వంలో హోం ల్యాండ్ సెక్యూరిటీ అడ్వైజర్గా ఉన్న స్టీఫెన్ మిల్లర్ను కేటీ మిల్లర్ పెళ్లి చేసుకున్నారు. కేటీ మిల్లర్ ప్రస్తుతం సోషల్ మీడియా పోడ్కాస్టర్గా పని చేస్తున్నారు. గత శనివారం రోజు వెనెజువెలాపై అమెరికా సైనిక చర్య జరిగింది. సరిగ్గా అదే రోజున గ్రీన్లాండ్కు సంబంధించి కేటీ మిల్లర్ పెట్టిన ఒక సోషల్ మీడియా పోస్ట్ వైరల్ అయింది. ఆ పోస్ట్లో 'సూన్ణ అనే ఒకే ఒక పదం ఉంది.ఆ పనిని డెన్మార్క్ చేయలేకపోతోందని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఇందుకోసం అమెరికా సహాయాన్ని యూరోపియన్ యూనియన్ (ఈయూ) తీసుకోవాలని సూచించారు. గ్రీన్లాండ్ తమది అని డెన్మార్క్ చెప్పుకుంటున్నప్పటికీ, ఆ ప్రాంతంపై డెన్మార్క్ ప్రభుత్వం పెద్దగా ఖర్చేం చేయలేదన్నారు. గ్రీన్లాండ్కు సైనిక భద్రత లేని పరిస్థితి నెలకొందని ట్రంప్ పేర్కొన్నారు. 300 ఏళ్ల క్రితం కూడా గ్రీన్లాండ్ తమ పరిధిలోనే ఉండేదని డెన్మార్క్ వాదిస్తోందని, అలా అయితే తాము కూడా కొన్ని బోట్లతో అక్కడే నివసించే వాళ్లమని ఆయన ఎద్దేవా చేశారు. దీనికితోడుగా ఒక ఫొటో ఉంది. అందులోని గ్రీన్లాండ్ భూభాగంపై ఎరుపు, తెలుపు, నీలం రంగులు ఉన్నాయి. ఫొటోపై 'సూన్ణ అనే క్యాప్షన్ రాసి ఉంది. దీంతో త్వరలోనే గ్రీన్లాండ్పైనా అమెరికా సైనిక చర్య చేపడుతుందనే పుకార్లు ప్రచారంలోకి వచ్చాయి.




# సచివాలయంలో 14వ ఎస్ఐపీబీ సమావేశం

● పెట్టుబడుల వరదతో ఏపీ బ్రాండ్‌కు కొత్త ఊపిరి ● రూ.8.55 లక్షల కోట్ల పెట్టుబడులకు, 8.23 లక్షల ఉద్యోగ అవకాశాలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన 14వ రాష్ట్ర స్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు (ఎస్ఐపీబీ) సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో పరిశ్రమలు, పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్, ఇంధన రంగాలకు చెందిన పలు కీలక పెట్టుబడి ప్రతిపాదనలకు ఆమోదం తెలపనున్నారు. గతంలో నిర్వహించిన 13 ఎస్ఐపీబీ సమావేశాల్లో మొత్తం రూ.8.55 లక్షల కోట్ల పెట్టుబడులకు, 8.23 లక్షల ఉద్యోగ అవకాశాలకు ప్రభుత్వం ఆమోదం తెలిపిన విషయం ఈ సందర్భంగా ప్రస్తావనకు వచ్చింది. 2025 ఏడాదిలో రాష్ట్రానికి అద్భుత స్థాయిలో పెట్టుబడులు వచ్చాయని, అదే ఉత్సాహం, వేగంతో 2026లో కూడా పనిచేయాలని ముఖ్యమంత్రి సూచించారు. రాష్ట్రాభివృద్ధికి మంత్రులు, అధికారులు సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేశారని ప్రశంసిస్తూ, గత ప్రభుత్వ పాలనలో దెబ్బతిన్న ఏపీ బ్రాండ్‌ను తిరిగి నిలబెట్టగలిగామని చంద్రబాబు స్పష్టం చేశారు. భారీ పరిశ్రమలు పెద్ద ఎత్తున ఆంధ్రప్రదేశ్ వైపు అడుగులు వేస్తున్నాయని, ఇది ప్రభుత్వ విధానాలపై పెట్టుబడిదారులకు పెరిగిన నమ్మకానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు.

టాటా, జిందాల్, బిర్లా, అదానీ, రిలయెన్స్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి ప్రముఖ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడం ఏపీకి లభించిన విశ్వసనీయతను చాటుతోందని సీఎం పేర్కొన్నారు. ఎలాంటి చిన్న పొరపాటు కూడా తావివ్వకుండా మంత్రులు, అధికారులు పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. 2025లో అందరూ కలిసికట్టుగా టీమ్ వర్క్ చేశామని, అందుకే స్పష్టమైన ఫలితాలు వచ్చాయని ఆయన గుర్తు చేశారు. విద్యుత్ రంగంలో ప్రభుత్వం చేసిన కృషిని ప్రస్తావించిన చంద్రబాబు, 13 పైసలు విద్యుత్ ఛార్జీలు తగ్గించడంతో పాటు, రూ.4,500 కోట్ల ట్రూఅప్ ఛార్జీల భారాన్ని ప్రజలపై మోపకుండా ప్రభుత్వమే భరించిందన్నారు. విద్యుత్ కొనుగోలు ధరలను మరింత తగ్గించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని, 2029 నాటికి యూనిట్ విద్యుత్ కొనుగోలు ధరను రూ.3.70కు తగ్గించడమే లక్ష్యమని వివరించారు.

# నేడు ఢిల్లీకి సీఎం

● అమిత్ షాతో భేటీ
● అమరావతికి చట్టబద్ధతపై చర్చ ఉండే అవకాశం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ వెళ్లనున్నారు. బుధవారం సీఎం ఢిల్లీ పర్యటన ఖరారు అయింది. కేంద్ర హోం మంత్రి అమిత్ షా తో చంద్రబాబు భేటీ కానున్నారు. ఈ నెల 31వ తేదీ నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఫిబ్రవరి 1న అదివారం 2026-27 వార్షిక బడ్జెట్ ను ప్రవేశ పెట్టనున్నారు. ఇదే సమయంలో కీలక బిల్లులను సభలో ప్రవేశ పెట్టేందుకు కేంద్రం సిద్దమైంది. ఈ క్రమంలో అమిత్ షా తో చంద్రబాబు భేటీలో అమరావతికి చట్టబద్ధత పైన తుది నిర్ణయం జరిగే అవకాశం ఉంది.సీఎం చంద్రబాబు ఢిల్లీ వెళ్లనున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా తో భేటీ కానున్నట్లు తెలుస్తోంది. బడ్జెట్ సమావేశాల ప్రారంభం వేళ.. 2026-27 బడ్జెట్ పైన కేంద్రం కసరత్తు చేస్తోంది. ఈ సమయంలో ఏపీకి కేంద్రం నుంచి మద్దతు కోరుతూ ఇప్పటికే చంద్రబాబు గత ఢిల్లీ పర్యటనలో కేంద్ర మంత్రులకు వినతులు ఇచ్చారు. ఈ భేటీలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తోనూ సమావేశం అయ్యారు. ఏపీకి కేంద్రం అమలు చేస్తున్న ప్రాయోజిత పథకాల్లో ప్రాధాన్యత పెరిగేలా చంద్రబాబు ప్రయత్నాలు చేస్తున్నారు. అదే విధంగా హౌసింగ్ తో పాటుగా రహదారులు, రైల్ కనెక్టివిటీ గురించి ఈ సమావేశంలో కొత్త ప్రతిపాదనలు అందించే అవకాశం కనిపిస్తోంది. ఇక, కీలక మైన అమరావతికి చట్టబద్ధత పైనా చర్చించనున్నట్లు సమాచారం. ఇప్పటికే 2024 నుంచి అమరావతి ఏపీ రాజధానిగా కేంద్రం చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంట్ లో చట్టం చేసేందుకు వీలుగా ఏపీ ప్రభుత్వం కేంద్ర హోం శాఖకు లేఖ రాసింది. 2014-2024 వరకు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉంది. దీంతో.. 2024 జూన్ 2 నుంచి అమరావతి ఏపీ శాశ్వత రాజధానిగా గుర్తిస్తూ ఈ పార్లమెంట్ లో బిల్లు ప్రతిపాదించేందుకు కసరత్తు జరుగుతోంది. ఈ అంశం పైన ప్రధానంగా చర్చించి.. తుది నిర్ణయం తీసుకునే అవకాశం కనిపిస్తోంది. అదే విధంగా కేంద్రం ఈ సమావేశాల్లో కీలక బిల్లులు ప్రతిపాదించనుంది. జమిలి ఎన్నికల పైన బిల్లు తీసుకొచ్చే ఆలోచన చేస్తోంది. దీంతో.. మిత్రపక్షాలతోనూ ఈ అంశాల పైన బీజేపీ నాయకత్వం చర్చిస్తోంది. దీంతో.. ఈ సారి ఢిల్లీ పర్యటనలో చంద్రబాబు సమావేశాలు.. నిర్ణయాలు కీలకంగా మారనున్నాయి.

## నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన

### రాష్ట్ర హోమ్ శాఖ మంత్రి వంగలపూడి అనిత



ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో, మేజర్ న్యూస్ : రాష్ట్ర సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక సేవల శాఖ అసోసియేషన్ రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌డైరీని హోం మంత్రి వంగలపూడి అనిత ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, శివరాం, మస్తాన్‌తో పాటు ఇతర అసోసియేషన్ సభ్యులు, వివిధ జిల్లాల అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు హోం మంత్రి అనితకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రెవెన్యూ ఉద్యోగుల సంఘం సభ్యులు హోం మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. సంఘం అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు రెవెన్యూ శాఖకు సంబంధించిన నూతన సంవత్సర డైరీని మంత్రికు అందజేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ ఉద్యోగులు కూడా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర మహిళా విభాగం సభ్యులు హోం మంత్రి అనితను మర్యాదపూర్వకంగా కలిశారు. వారి సంఘం తరపున రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్లను మంత్రి ఆవిష్కరించారు.

### స్పెషల్షోలకు అనుమతివ్వండి

## హైకోర్టులో చిత్ర నిర్మాతల పిటిషన్లు



హైదరాబాద్ : సంక్రాంతి పండుగకు ప్రేక్షకులను అలరించేందుకు పలు తెలుగు సినిమాలు సిద్ధమవుతున్నాయి. ముఖ్యంగా అగ్ర కథానాయకులు ప్రభాస్ ది రాజాసాబ్, మెగాస్టార్ చిరంజీవి మన శంకరవరప్రసాద్‌గారు చిత్రాలు వరుసగా ఒకదాని తర్వాత ఒకటి విడుదల కానున్నాయి. భారీ బడ్జెట్‌తో రూపొందిన ఈ చిత్రాల టికెట్ ధరలు పెంచుకునేందుకు అవకాశం కల్పించాలంటూ ఇప్పటికే తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశాయి. ఈ క్రమంలో రెండు చిత్రాల నిర్మాతలు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు.సింగిల్ జడ్జి తీర్పును సవాల్ చేసిన నిర్మాతలు : తాజాగా రాజాసాబ్, మన శంకరవరప్రసాద్ గారు చిత్ర నిర్మాతలు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. టికెట్ ధరల పెంపు, ప్రత్యేక షోలకు అనుమతి ఇవ్వాలని అప్పీలు దాఖలు చేశారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ టీజీ విశ్వప్రసాద్, షైన్ స్క్రీన్స్ సాహు గారపాటి టికెట్ ధరలు పెంచకుండా సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేశారు. గతంలో సింగిల్ జడ్జి ఉత్తర్వులను సస్పెండ్ చేయాలని అప్పీలులో నిర్మాతలు పేర్కొన్నారు.హోం శాఖ కార్యదర్శికి సూచించండి : టికెట్ ధరల పెంపు, ప్రత్యేక షోలకు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. దీనికోసం హోంశాఖ కార్యదర్శి సీవీ ఆనంద్కు దరఖాస్తు చేసుకున్నట్లు చిత్ర నిర్మాతలు వెల్లడించారు. తమ విజ్ఞప్తిని పరిశీలించేలా హోంశాఖ కార్యదర్శికి సూచించాలని వారు న్యాయస్థానాన్ని కోరారు. అత్యవసర పిటిషన్ కింద విచారణకు స్వీకరించాలని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు కోరారు. న్యాయవాదుల విజ్ఞప్తిని హైకోర్టు నిరాకరించింది. చిత్రనిర్మాతల పిటిషన్లపై రేపు మంగళవారం విచారణ చేస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది.సింగిల్ స్క్రీన్లో ప్రీమియర్కు రూ.800 : జనవరి 9న ది రాజాసాబ్ సినిమా విడుదల కానుండగా, ఒకరోజు ముందుగానే అంటే జనవరి 8న రాత్రి ప్రత్యేకంగా ప్రీమియర్‌లను ఏర్పాటు చేసేందుకు చిత్ర బృందం సన్నాహాలు చేస్తోంది. తెలంగాణలో ఉదయం 4 గంటల షోకు కూడా అనుమతి ఇవ్వాలని పిటిషన్లో కోరింది. స్పెషల్ ప్రీమియర్ టికెట్ ధరను సింగిల్ స్క్రీన్‌లో రూ.800 (ట్యాక్స్‌తో కలిపి) మల్టీప్లెక్స్‌లలో రూ.1000 (ట్యాక్స్‌తో కలిపి) పెంచుకునేలా అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేసింది. జనవరి 9 నుంచి 11 వరకూ సింగిల్ స్క్రీన్‌లో రూ.105 (పన్నులతో కలిపి) 12 నుంచి 18వ తేదీ వరకూ రూ.62 (పన్నులతో కలిపి) మల్టీప్లెక్స్‌లో వరుస తేదీల్లో రూ.132, రూ.89 మేర పెంచుకునేలా అనుమతి ఇవ్వాలని కోరింది. దీనిపై విచారణను మంగళవారం చేపడతామని న్యాయస్థానం తెలిపింది. తదుపరి కోర్టు ఇచ్చే ఆదేశాలను అనుసరించి చిత్ర బృందాలు టికెట్ ధరల విషయంలో ముందుకు వెళ్లనున్నాయి.

# సోషల్ మీడియాలో సద్విమర్శలను స్వాగతిస్తాం...

● విద్వేషపూరిత వ్యాఖ్యలు చేసేవారిపై కఠిన చర్యలు ● మహిళలపై అసభ్య పోస్టులపై నిఘా పెట్టాలి ● ఇతర రాష్ట్రాలు, దేశాల్లో అమలు చేస్తున్న చట్టాలపై అధ్యయనం చేయాలి ● సోషల్ మీడియాపై మంత్రుల బృందం సమావేశంలో మంత్రి నారా లోకేష్



అమరావతి: సోషల్ మీడియాలో కుట్ర పూరిత విద్వేష పోస్టులు పెట్టేవారిపై కఠినంగా వ్యవహరించాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. సోషల్ మీడియా జవాబుదారీతనం, పౌరుల రక్షణను బలోపేతం చేయడం అనే అంశంపై రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన మంత్రుల బృందం సమావేశంలో మంత్రి లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐటీ యాక్ట్ 2000 సేఫ్ హార్బర్, బ్లాకింగ్ పవర్స్, ఐటీ రూల్స్ 2021 కంప్లయన్స్ అండ్ ట్రేసబిలిటీ, డిపీడీపీ యాక్ట్- 2023 డేటా ప్రొటెక్షన్ ఫ్రేమ్ వర్క్, జ్యుడీషియల్ సేఫ్ గార్డ్స్ ఫ్రెష్ స్పీచ్ ? ప్రైవసీ లపై చర్చించారు. మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ప్రభుత్వ నిర్ణయాలపై సద్విమర్శలను స్వాగతిస్తాం, ఉద్దేశపూర్వక విద్వేష వ్యాఖ్యలను సహించం. ఏఐ ఆధారిత డీప్ ఫేక్ అసభ్య కంటెంట్ ను అరికట్టాలి, నిర్ణీత వయసు ఆధారిత సోషల్ మీడియాకు వచ్చేలా నిబంధనలు రూపొందించాలి. మహిళలపై అవమానకర, అసభ్య పోస్టులు పెట్టే వారిపై నిఘా పెట్టాలి. ప్రజాభీష్టాన్ని అడ్డుకోవడం మా ఉద్దేశం కాదు, అదే సమయంలో ఫ్రీడమ్ ఆఫ్ స్పీచ్ పేరుతో ఆర్గనైజ్డ్ గా దురుద్దేశపూర్వక పోస్టులు పెడుతున్నారు. దీనిని ఎట్టి పరిస్థితుల్లో సహించం. ప్రతిపక్షాలు ధర్నా చౌక్ లాంటి ప్రదేశాల్లో నిరసన తెలియజేయడానికి ప్రభుత్వం అవకాశం ఇస్తుంది. గతంలో జ్యుడీషియరీతో పాటు కొంతమందిని టార్గెట్ చేసి అసభ్య పోస్టులు పెట్టారు. విదేశాల్లో ఉండి అభ్యంతర పోస్టులు పెట్టే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటుచేస్తాం. ఇందుకోసం బలమైన లీగల్ ఫ్రేమ్ వర్క్ ఏర్పాటు చేయాలి. ఉద్దేశపూర్వకంగా తప్పుడు పోస్టుల కట్టడికి కేంద్రప్రభుత్వం సహయోగ్ ఇంటిగ్రేషన్ పోర్టల్ ప్రవేశపెట్టింది. మాజీ ముఖ్యమంత్రి భార్యపై పోస్టు చేస్తే మా పార్టీ వాడైనా జైలుకు పంపించాం. వ్యక్తిత్వ హననం, వ్యక్తిగతమైన వ్యాఖ్యలు, ముఖ్యంగా మహిళల పట్ల అసభ్యకర పోస్టులు పెట్టేవారిపై కఠినంగా వ్యవహరిస్తాం. సోషల్ మీడియాలో సెకన్ల వ్యవధిలో కంటెంట్ స్ప్రెడ్ అవుతోంది. ఫలితంగా వెనువెంటనే ప్రభావం చూపుతుంది. కాంట్రవర్సీ ఎక్కువగా జనంలోకి వెళుతోంది. ఉద్దేశపూర్వకంగా వివాదాస్పద వ్యాఖ్యలు చేసేవారిపై నిఘా పెట్టాలి. ఇతర రాష్ట్రాలు, ఇతర దేశాలలో అమలు చేస్తున్న చట్టాలను అధ్యయనం చేయాలి. ఆస్ట్రేలియా, ఈయూ, యూకేలలో ఇండిపెండెంట్ రెగ్యులేషన్స్ అమలు చేస్తూ హెవీ పెనాలిటీస్ విధిస్తున్నారని చెప్పారు. హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ... సోషల్ మీడియా పోస్టులకు సంబంధించి కేసు నమోదు, చార్జిషీటుకు సమయం పడుతోంది. సైబర్ క్రైమ్ కెపాసిటీ బిల్డింగ్ చేయాల్సిన అవసరం ఉంది. నెలరోజుల్లో చార్జిషీటు ఏర్పాటుచేసేలా చర్యలు చేపట్టాలి. అటువంటి వ్యక్తుల సోషల్ మీడియా ఎకౌంట్లను సస్పెండ్ చేయడంపై దృష్టిపెట్టాలి. రిటైర్డ్ జడ్జిలు, న్యాయకోవిదుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని లీగల్ ఫ్రేమ్ వర్క్ ఏర్పాటు చేస్తామని అన్నారు. రాష్ట్రస్థాయి కోఆర్డినేషన్ సెల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఐ? పీఆర్ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, హోంమంత్రి వంగలపూడి అనిత, ఐ ? పీఆర్ డైరెక్టర్ కె.ఎస్ విశ్వనాథన్, ఆకే రవికృష్ణ (ఐజీ, ఈగల్, ఇన్ చార్జ్, సైబర్ క్రైమ్), కుమార్, సీహెచ్ వెంకటేశ్వర్లు (డిప్యూటీ సెక్రటరీ, లా డిపార్ట్ మెంట్), పి.కిరణ్ కుమార్ (జాయింట్ డైరెక్టర్, ఐ పిఆర్), పి.జయరావు, చీఫ్ జనరల్ మేనేజర్ (సోషల్ మీడియా డిజిటల్ మీడియా, డిజిటల్ కార్పొరేషన్), ఒ.మధుసూదన (చీఫ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్, ఐ పిఆర్), ప్రాసిక్యూషన్ డైరెక్టర్ రామకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




# జగన్ పబ్లిసిటీ కోసం రూ. 22 కోట్ల ప్రజాధనం వృధా

● ప్రచార పిచ్చితోనే పాస్ పుస్తకాలపై జగన్ ఫోటో ● రాజముద్ర, క్యూఆర్ కోడ్‌తో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ ● ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్

అద్దంకి: ఎన్నికల హామీల్లో భాగంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తామన్న హామీని అమలు చేస్తున్నామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో పబ్లిసిటీ పిచ్చితో పట్టాదారు పాస్ పుస్తకాలపై జగన్ రెడ్డి ఫొటోను ముద్రించారని మంత్రి ఆరోపించారు. పాస్ పుస్తకాలపై జగన్ బొమ్మ వేయడం కోసం వైసీపీ ప్రభుత్వ పెద్దలు సుమారు రూ. 22 కోట్ల ప్రజాధనాన్ని అనవసరంగా ఖర్చు చేశారని మండిపడ్డారు. మంగళవారం నాడు ప్రకాశం జిల్లా జే. పంగులూరు మండలం చందలూరు గ్రామంలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక రైతులకు రాష్ట్ర ప్రభుత్వ అధికారిక చిహ్నమైన రాజముద్రతో ఉన్న నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, భూముల రీసర్వే పూర్తయిన గ్రామాల్లో ప్రభుత్వం కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీని ప్రారంభించిందన్నారు. కూటమి ప్రభుత్వం అందజేస్తున్న పాస్ పుస్తకాలు రాజముద్రతో పాటు క్యూఆర్ కోడ్‌తో అత్యంత పారదర్శకంగా రూపొందించినవని వివరించారు. గత ప్రభుత్వ పెద్దలు చేసిన తప్పులను సరిదిద్ది, ప్రజలకు భూ వివాదాలు లేకుండా చేయడమే కూటమి ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని మంత్రి స్పష్టం చేశారు. నూతన పాస్ పుస్తకాల పంపిణీ సమయంలో పట్టాదారుల వివరాలు తప్పుగా నమోదైతే వాటిని తక్షణమే సరిచేసుకునే అవకాశం కల్పించామని తెలిపారు. తహసీల్దార్ల లాగిన్ ద్వారా లబ్ధిదారుల ఆధార్‌తో పాటు ఇతర వివరాలను పరిశీలించి, పాస్ పుస్తకాలలో ఉన్న తప్పులను అక్కడికక్కడే సరిదిద్దే విధంగా ఏర్పాట్లు చేశామని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఇచ్చిన హామీ నెరవేర్చిన మంత్రి గొట్టిపాటి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ సందర్భంగా గతంలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ చందలూరు పాఠశాలను సందర్శించారు. ఆ సమయంలో మధ్యాహ్న భోజనం బయట ఆవరణలో కూర్చొని తినడం ఇబ్బందిగా ఉందని విద్యార్థులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. భోజనం కోసం ప్రత్యేక డైనింగ్ హాల్ ఏర్పాటు చేయాలని వారు కోరారు. విద్యార్థుల అభ్యర్థనకు స్పందించిన మంత్రి గొట్టిపాటి రవి కుమార్ డైనింగ్ హాల్ నిర్మాణానికి రూ. 35 లక్షలు కేటాయించి, పనులు ప్రారంభింపజేశారు. నేడు చందలూరు పర్యటనలో భాగంగా జడ్పీ హైస్కూల్‌లో నిర్మించిన భోజనశాలను ఆయన అధికారికంగా ప్రారంభించారు. ఇచ్చిన మాట ప్రకారం భోజనశాలను ఏర్పాటు చేసినందుకు మంత్రి గొట్టిపాటి రవి కుమార్‌కు విద్యార్థిని, విద్యార్థులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

విద్యార్థులకు 373 సైకిళ్లు పంపిణీ రాష్ట్రంలోని ప్రతి పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. అలాగే ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను



కూడా కూటమి ప్రభుత్వం ఇటీవల మెగా డీఎస్సీ ద్వారా భర్తీ చేసిందని ఆయన పేర్కొన్నారు. జే.పంగలూరు మండలం చందలూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఉచిత సైకిళ్లను పంపిణీ చేశారు.

రోటరీ క్లబ్ లేక్ డిస్ట్రిక్ట్ మెయినాబాద్, అసిస్ట్, ప్రీమియర్ ఎనర్జీస్ సంస్థల ఆర్థిక సహకారంతో మొత్తం 373 మంది విద్యార్థులకు సైకిళ్లు అందజేశారు. ఇప్పటి వరకు సీఎస్ఆర్ నిధుల ద్వారా ప్రీమియర్ ఎనర్జీస్ సంస్థ సుమారు 600కు పైగా సైకిళ్లను విద్యార్థులకు అందించినట్లు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు.

# బాలికల సంక్షేమంపై రాజీ పడే ప్రసక్తే లేదు

● పేద విద్యార్థుల సంక్షేమంపై సీఎం ప్రత్యేక శ్రద్ధ ● విద్యార్థులకు వసతి గృహాల్లో మెరుగైన సంక్షేమం, సౌకర్యాలు అందిస్తున్నాం ● గుంటూరులో సామాజిక పరివర్తన బాలికల కళాశాల వసతి గృహంలో మంత్రి డా.స్వామి ఆకస్మిక తనిఖీ




అమరావతి / గుంటూరు : బాలికల సంక్షేమం, ఆరోగ్యం, భద్రత అంశాల్లో కూటమి ప్రభుత్వం రాజీ పడే ప్రసక్తే లేదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. మంగళవారం నాడు గుంటూరులో సామాజిక పరివర్తన బాలికల కళాశాల వసతి గృహంలో మంత్రి డిఎస్ బీవీ స్వామి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలో వంటగది, మరుగుదొడ్లుతో పాటు ప్రాంగణమంతా మంత్రి పరిశీలించారు. అనంతరం విద్యార్థినిలతో ముఖాముఖి నిర్వహించి సమస్యలు అడిగి తెలుసుకున్న మంత్రి వారితో కలిసి భోజనం చేశారు. వసతి గృహంలో పరిశుభ్రత, పారిశుధ్యం మెరుగుపరచాలని మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ.....పేద విద్యార్థుల సంక్షేమంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. విద్యార్థులకు వసతి గృహాల్లో మెరుగైన సంక్షేమం, సౌకర్యాలు అందిస్తున్నాం. పేద



విద్యార్థుల సంక్షేమం ఆరోగ్యం భద్రత విషయంలో కూటమి ప్రభుత్వం రాజీపడే ప్రసక్తే లేదు. బాలికల భద్రత, ఆరోగ్యంపై సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. విద్యార్థులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రుల కలలు నెరవేర్చాలని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. మంత్రితో పాటు ఎమ్మెల్యే గల్లా మాధవి, గుంటూరు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, కలెక్టర్ తమీమ్ అన్సారియా వసతిగృహం తనిఖీలో పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యలపై యాజమాన్య నిర్లక్ష్యం

### నేడు టీజీ ఎస్‌పీడీసీఎల్ కార్పొరేట్ ఆఫీస్ వద్ద నిరసన




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్త యాజమాన్యం ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తోందని తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. గతంలో జరిగిన పీఎన్‌సీ సమావేశాల్లో అంగీకరించిన అంశాలను ఇప్పటికీ అమలు చేయకపోవడం వల్ల ఉద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని అసోసియేషన్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ నేపథ్యంలో యాజమాన్యానికి సమ్మె నోటీసు అందజేస్తున్నామని టీజీఎస్పీడీసీఎల్ ఎస్టి ఎస్సీ ఉద్యోగ సంఘాల అధ్యక్షులు ఆనంద్ బాబు, ప్రధాన కార్యదర్శి జీ. బీచుపల్లి తెలిపారు. తమ ప్రధాన డిమాండ్లు ప్రమోషన్లలో రిజర్వేషన్లు, కాన్సీక్వెన్షియల్ సీనియారిటీపై కోర్టు కేసుల్లో కావాలనే జాప్యం, 20142022 కాలానికి ఇయర్-వైజ్ డీపీసీ ప్యానెల్స్ సిద్ధం చేయకపోవడం, అర్హులైన ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు న్యాయమైన పదోన్నతులు కల్పించకపోవడం, ఆర్టిజన్లపై వివక్షపూరిత చర్యలు, సస్పెన్షన్లు , మహబూబ్‌నగర్ లో చీఫ్ ఇంజనీర్ జోన్ ఏర్పాటు , 2004కు ముందు నియామకులకి జీపీఎఫ్ వర్తింపజేయడం, పెండింగ్‌లో ఉన్న మెడికల్, అత్యవసర బదిలీల పరిష్కారం పై విద్యుత్ యాజమాన్యానికి విన్నవించిన పట్టించుకోలేదని, ఈ క్రమంలో నేడు మధ్యాహ్నం లంచ్ అవర్ డెమాన్‌స్ట్రేషన్‌లో పాల్గొంటున్నామని అప్పటికీ సమస్యలు పరిష్కరించకపోతే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తాం అని వారు విద్యుత్ శాఖ యాజమాన్యాన్ని హెచ్చరించారు.

# స్మార్ట్ వ్యవసాయంతో రైతు ఆదాయం పెంపు

● ప్రతి నీటి చుక్కను ఆదాయంగా మారుస్తాం ● స్మార్ట్ ఇరిగేషన్‌తో సుస్థిర వ్యవసాయం దిశగా ఆంధ్రప్రదేశ్ ● ఆటోమేషన్ మైక్రో ఇరిగేషన్‌తో దిగుబడులు పెంపే లక్ష్యం ● వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగం సాంకేతికత, ఖచ్చితత్వం, స్థిరమైన అభివృద్ధి దిశగా ముందడుగు వేస్తోందని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. మంగళవారం విజయవాడలోని గవర్నర్ పేట నందు గల సమగ్ర జలవనరుల నిర్వహణ ? రైతు శిక్షణ కేంద్రంలోని సమావేశ మందిరంలో రాష్ట్ర ఉద్యానశాఖ ఆధ్వర్యంలో సూక్ష్మ సాగునీటిలో ఆటోమేషన్ ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ నీటి వనరుల తగ్గుదల, వాతావరణ మార్పులు, సాగు వ్యయాల పెరుగుదల వంటి సవాళ్ల మధ్య రైతును కాపాడాలంటే వ్యవసాయాన్ని స్మార్ట్ వ్యవసాయంగా మార్చాల్సిన అవసరం ఉందని చెప్పారు. దేశానికి మార్గదర్శకమైన మైక్రో ఇరిగేషన్‌ను మరింత బలోపేతం చేస్తూ, “పర్ డ్రాప్ మోర్ క్రాప్” నుంచి “పర్ డ్రాప్ మోర్ రిటర్న్స్” దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని పేర్కొన్నారు. ఇకపై నీరు, ఎరువుల వినియోగం ఊహలపై కాకుండా సెన్సర్లు, డేటా, ఆటోమేషన్ ఆధారంగా జరగడంతో 2030 శాతం నీటి ఆదా, కార్మిక వ్యయాల తగ్గింపు, దిగుబడి,నాణ్యత పెరుగుదల సాధ్యమవుతాయని చెప్పారు. ఉద్యాన, తోట, షేడ్ నెట్, గ్రీన్ హౌస్ మరియు అధిక విలువైన పంటలకు ఈ పథకం అత్యంత ఉపయోగకరమని వివరించారు. చిన్న, సన్నకారు మరియు ఎస్సీ ఎస్టీ రైతులకు 55%, ఇతర రైతులకు 45% సబ్సిడీ అందిస్తూ, ఇప్పటికే ఉన్న డ్రిప్‌లలోనూ ఆటోమేషన్ అమర్చుకునే వీలుందని చెప్పారు. ఎంపానెల్ చేసిన కంపెనీల ద్వారానే పారదర్శక అమలు, స్థిర ధరలు, అధికారి తనిఖీ అనంతరమే చెల్లింపులు, ప్రతి భాగంపై “ఏపీ ఎంఐపీ ముద్ర తప్పనిసరిగా ఉంటుందని పేర్కొన్నారు. వారంటీ, సర్వీస్ సపోర్ట్, త్వరితగతిన ఫిర్యాదు పరిష్కారం కల్పిస్తూ రైతును ఎప్పుడూ భరోసాగా నిలబెడతామని స్పష్టం చేశారు. నీటి, విద్యుత్, ఎరువుల ఖర్చులు తగ్గి, దిగుబడులు పెరిగి, రైతు ఆదాయం స్థిరపడేలా ఆటోమేషన్ ఆధారిత మైక్రో ఇరిగేషన్ వ్యవసాయ సంస్కరణగా నిలుస్తుంది. స్మార్ట్ వ్యవసాయంతో ఆంధ్రప్రదేశ్‌ను దేశానికి ఆదర్శంగా నిలబెడదామని మంత్రి అచ్చెన్నాయుడు గారు అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్, ఉద్యాన శాఖ డైరెక్టర్ కె.శ్రీనివాసులు, తదితరులు







# తెలుగు రాష్ట్రాల నడుమ జల జగడాలు

**ఏపీ లో ప్రాజెక్టులు అక్రమమంటున్న తెలంగాణ**


**సముద్రంలో కలుస్తున్న వృథా నీటినే వాడుకుంటున్నామన్న ఏపీ**

**ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మధ్య నదీ జలాల వివాదాలు ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పటి కంటే.. 2014లో రాష్ట్ర విభజన జరిగిన తర్వాత మరింత పెరిగాయి. ఈ రెండు రాష్ట్రాల మధ్య ప్రధానంగా కృష్ణా నది, గోదావరి నదిలపైనే వివాదం ఉంది. నీటి వాటా ఎంత, ఎవరు ఎంత నీరు వాడాలి, కొత్త ప్రాజెక్టులు చట్టబద్ధమా కాదా, అనధికారంగా నీటిని మళ్లిస్తున్నారా అనే విషయాలపైనే ప్రధానంగా గొడవలు జరుగుతున్నాయి. పెన్నా, వంశధార లాంటి నదులపై కూడా వివాదాలు ఉన్నప్పటికీ, అవి ఆంధ్రప్రదేశ్‌కు ఇతర రాష్ట్రాలతో ఉన్నవి. తెలుగు రాష్ట్రాల మధ్య అసలు పెద్ద వివాదాలు మాత్రం కృష్ణా, గోదావరి నదులపైనే ఉన్నాయి. ఈ సమస్యలను పరిష్కరించడానికి కేంద్ర ప్రభుత్వం ట్రిబ్యునల్స్, రివర్ మేనేజ్‌మెంట్ బోర్డులు ఏర్పాటు చేసింది. మరిన్ని వివరాలలోకి వెళితే...**

తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదాలు నడుస్తున్న సంగతి తెలిసిందే. గత నెల రోజులుగా తెలంగాణలో నదీ జలాలపైనే తీవ్ర చర్చ జరుగుతుంది. బీఆర్ఎస్ హయాంలో నీటి పంపకాల విషయంలో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగింది అని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. మరోవైపు కాంగ్రెస్ పార్టీ నీటి పంప కాల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని దాని ఫలితంగా తెలంగాణకు తీరని అన్యాయం జరుగుతుంది అని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. ఇలాంటి తరుణంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య దశాబ్దకాలంగా కొనసాగుతున్న కృష్ణా, గోదావరి నదీ జలాల వివాదాల పరిష్కారం విషయంలో కేంద్ర చొరవచూపింది. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ఓ ఉన్నతస్థాయి నిపుణుల కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ అసెంబ్లీలో రేపు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కృష్ణా నదీ జలాలపై పవర్ పాయింట్ ప్రెజంటేషన్ ఇవ్వనున్నారు. అయితే ఇటీవల ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ తెలంగాణకు వాటాగా రావాల్సిన నదీ జలాలపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉండటం వలన ఆ నీటిని వాడుతోందని ఆరోపించింది. అంతేకాదు పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టు డీపీఆర్ ను ఏకాస్త్రం వెనక్కి పంపించింది అంటూ సంచలన ఆరోపణ చేసింది. ఈ నేపథ్యంలో కృష్ణా జలాలపై ఇరు రాష్ట్రాల నీటి వాటాల గురించి మంత్రి ఉత్తమ్ కుమార్ క్లారిటీ ఇవ్వనున్నారు.

**కృష్ణా నది జలాల వివాదం:** కృష్ణా నది మొత్తం 1,400 కిలోమీటర్లు మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల గుండా ప్రవహిస్తుంది. మొదట 1969లో ఏర్పాటైన బచావత్ ట్రిబ్యునల్ 1 ప్రకారం కృష్ణా నదిలో అందుబాటులో ఉన్న నీరు 2,060 టిఎంసి గా లెక్కించారు. అందులో మహారాష్ట్రకు 560 టిఎంసి , కర్ణాటకకు 700 టిఎంసి , ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 800 టిఎంసి కేటాయించారు. తర్వాత 2010లో బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ -2 మొత్తం నీటిని 2,578టిఎంసి గా పెంచింది. అప్పట్లో మహారాష్ట్రకు 666 టిఎంసి కర్ణాటకకు 907 టిఎంసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 1,005 టిఎంసి ఇచ్చారు.

2014 రాష్ట్ర విభజన తర్వాత ఈ 1,005 టిఎంసి ని జిల్లాల ఆధారంగా పంచారు. అందులో ఆంధ్రప్రదేశ్‌కు సుమారు 512 టిఎంసి (66%), తెలంగాణకు సుమారు 299 టిఎంసి (34%) ఇచ్చారు. అయితే ఇక్కడే




అసలు వివాదం మొదలైంది. తెలంగాణ ప్రభుత్వం తమకు 299 టిఎంసి చాలా తక్కువ అని అంటుండగా.. ఆంధ్రప్రదేశ్ మాత్రం ఇది ట్రిబ్యునల్ నిర్ణయం కాబట్టి మార్చలేమని చెబుతోంది.

శ్రీశైలం, నాగార్జున సాగర్ లాంటి ఉమ్మడి ప్రాజెక్టుల్లో నీటిని ఎవరు ఎప్పుడు వాడాలి అనే విషయంలో కూడా తరచూ గొడవలు జరుగుతున్నాయి. పట్టిసీమ, పులిచింతల వంటి ప్రాజెక్టుల ద్వారా ఏపీ నీటిని మళ్లిస్తోందని తెలంగాణ ఆరోపిస్తుండగా.. పాలమూరురంగారెడ్డి లిఫ్ట్ స్కీమ్ తెలంగాణ నీటిని వాడుతుందని ఏపి ఆరోపిస్తోంది. 2025లో కేంద్రం జోక్యంతో కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు , రియల్‌టైమ్ నీటి లెక్కల కోసం టెలిమెట్రీ సిస్టమ్ అమలుపై ఇరు రాష్ట్రాల మధ్య అంగీకారం కుదిరింది.

**గోదావరి నది జలాల వివాదం:** ఇక గోదావరి నది మొత్తం 1,465 కిలోమీటర్లు మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ గుండా ప్రవహిస్తుంది. ఈ నదిలో మొత్తం నీరు సుమారు 3,200 టిఎంసి లుగా ఉంటుందని అంచనా. 1969లో ఏర్పాటైన గోదావరి ట్రిబ్యునల్ ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 1,480 టిఎంసి కేటాయిం చారు. రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌కు సుమారు 960 టిఎంసి (65%), తెలంగాణకు సుమారు 520 టిఎంసి (35%) ఇచ్చారు.అయితే ఇక్కడ ప్రధాన వివాదం పోలవరం ప్రాజెక్టు. పోలవరం వల్ల తమ రాష్ట్రంలో ముంపు ప్రాంతాలు పెరుగుతాయని తెలంగాణ వాదిస్తోంది. ఆంధ్రప్రదేశ్ మాత్రం ఇది జాతీయ ప్రాజెక్టు, కేంద్ర అనుమతులతోనే నిర్మిస్తున్నామని చెబుతోంది. అలాగే గోదావరి నీటిని కృష్ణాకు మళ్లించే బనకచెర్ల ప్రాజెక్టుపై తెలంగాణ తీవ్ర అభ్యంతరం తెలపగా.. ఏపీ వెనక్కి తగ్గి ఆ ప్రాజెక్టు డీపీఆర్ లు క్యాన్సిల్ చేసింది. అయితే అదే ప్రాజెక్టును పేరు మార్చి నల్లమల సాగర్ గా కేంద్రానికి మరో కొత్త డీపీఆర్ పంపగా.. దానిపై తెలంగాణ తీవ్ర అభ్యంతరం తెలుపుతోంది. ట్రిబ్యునల్ ప్రకారం 1,486 టిఎంసి మాత్రమే అనుమతి ఉందని, అంతకంటే ఎక్కువ నీటిని ఏపీ మళ్లిస్తోందని టిఎస్ ఆరోపిస్తోంది. 2025లో కేంద్రం గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు ఏర్పాటు, టెలిమెట్రీ అమలు పై నిర్ణయం తీసుకుంది. ఈ అంశాలపై సిడబ్ల్యూసి కూడా పరిశీలన చేస్తోంది.

**ఫలితం ఏమైందంటే..** మొత్తానికి తెలుగు రాష్కట్రాల మధ్య నదీ జలాల వివాదం ఇప్పటికీ పూర్తిగా పరిష్కారం కాలేదు. కృష్ణా నదిలో 299 టిఎసం వెసర్స్ 512 టిఎంసి , గోదావరిలో 520 టిఎంసి వెసర్స్ 960 టిఎంసి అనే నంబర్లే ప్రధాన సమస్యగా ఉన్నాయి. రాజకీయ ఒత్తిళ్లు, ఎన్నికల ప్రభావం వల్ల ఈ వివాదాలు ఇంకా కొనసాగుతున్నాయి. అయితే 2025 నాటికి కేంద్ర ప్రభుత్వం బోర్డులు, కమిటీల ద్వారా సమస్యను పరిష్కరించే దిశగా అడుగులు వేస్తోంది. తుది నిర్ణయాలు వస్తేనే ఈ నదీ జలాల వివాదానికి పూర్తిస్థాయి పరిష్కారం దొరుకుతుంది నీటి పారుదలరంగ నిపుణులు భావిస్తున్నారు.



**కమిటీకి చైర్మన్‌గా సీడబ్ల్యూసీ చైర్మన్:** ఇకపోతే కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు మేరకు ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీకి కేంద్ర జలవనరుల సంఘం (సీడబ్ల్యూసీ)చైర్మన్ ఈ నూతన కమిటీకి కూడా చైర్మన్‌గా వ్యవహరించనున్నారు. మరోవైపు కృష్ణా, గోదావరి నదీ యాజమాన్య బోర్డుల (కేఆర్ఎంబీ, జీఆర్ఎంబీ) చైర్మన్లు, జాతీయ జల అభివృద్ధి సంస్థ (ఎన్‌డబ్ల్యూడీఏ) చీఫ్ ఇంజినీర్‌తో పాటు ఇరు రాష్ట్రాల జలవనరుల శాఖల ఉన్నతాధికారులు సైతం ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారని కేంద్రం ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.

**కమిటీ ప్రధాన లక్ష్యాలు :** ఈ కమిటీ ప్రధానంగా రాష్ట్ర విభజన చట్టం–2014లోని సెక్షన్ 89 ప్రకారం పెండింగ్‌లో ఉన్న అంశాలపై దృష్టి సారిస్తుంది. రెండు రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల నికర పంపిణీ, శ్రీశైలం , నాగార్జునసాగర్ వంటి ఉమ్మడి ప్రాజెక్టుల వద్ద టెలిమెట్రీ వ్యవస్థల ఏర్పాటు, ప్రాజెక్టుల నిర్వహణ బాధ్యతల బదిలీ వంటి అంశాలను ఈ కమిటీ క్షుణ్ణంగా పరిశీలిస్తుంది. ముఖ్యంగా బనకచర్ల హెడ్ రెగ్యులేటర్ , పోలవరం వంటి వివాదాస్పద అంశాలపై సాంకేతిక నివేదికలను సిద్ధంచేసి ప్రభుత్వానికి సమర్పిస్తుంది.

**ప్రాధాన్యత, పర్యవసాన్యాలు :** కేంద్ర జలశక్తి శాఖ మంత్రి , ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల మధ్య జరిగిన భేటీలో తీసుకున్న నిర్ణయం మేరకు ఈ కమిటీని ఏర్పాటు చేశారు. గతంలో ట్రిబ్యునళ్లలో విచారణలు ఏళ్ల తరబడి సాగగా, ఇప్పుడు ఈ సాంకేతిక కమిటీ ద్వారా త్వరితగతిన సమస్యలను పరిష్కరించే అవకాశం ఉంది. కృష్ణా బోర్డు కార్యాలయాన్ని ఆంధ్రప్రదేశ్‌కు, గోదావరి బోర్డు కార్యాలయాన్ని తెలంగాణకు తరలించే ప్రక్రియపై కూడా ఈ కమిటీ సమన్వయం చేయనుంది. ఈ కమిటీ నిర్ణయాలు రెండు రాష్ట్రాల రైతులకు మేలు చేకూర్చడంతో పాటు, అనవసరమైన రాజకీయ ఘర్షణలను తగ్గించగలవని కేంద్రం ఆశిస్తోంది.

**కృష్ణా జల వివ్యాదాల ట్రైబ్యునల్–2 గడువు పొడిగింపు** ఇదిలా ఉంటే గతేడాది జూలైలో కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో ఈ కమిటీ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే.ఇటీవల డిసెంబర్‌లో తెలంగాణ ప్రభుత్వం తమ ప్రతినిధులను నామినేట్ చేయడంతో కమిటీ ఏర్పాటు ప్రక్రియ వేగవంతమైంది. ఇరు రాష్ట్రాల మధ్య నీటిని సమానంగా పంచడం, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు, కొత్త ప్రతిపాదనలు వంటి కీలక అంశాలపై ఈ కమిటీ సమగ్రంగా అధ్యయనం చేసి, పరిష్కార మార్గాలను సూచిస్తుంది. ఇదే సమయంలో కృష్ణా జల వివాదాల ట్రైబ్యునల్–2 (కేడబ్ల్యూడీటీ–2) గడువును కూడా కేంద్రం 26 జూలై వరకు పొడిగించింది.

**గత11 ఏళ్లుగా..** గత 11 ఏళ్లుగా తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదాలున్నాయి . సహకార సమాఖ్య విధానంతో ఈ సమస్య పరిష్కారానికి అనేక సూచనలు చేసింది. దీనిపై అనేక సార్లు అధికారులను కృష్ణా, గోదావరి బోర్డులు సమావేశం నిర్వహించాయి. రెండు రాష్ట్రాల నుంచి వారి వారి వాదనలు విన్నాయి . అంతే కాకుండా 2025 జూలై 16న ఢిల్లీలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన ఏపీ, తెలంగాణ రాష్ట్రాల సీఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డిలతో కీలక భేటీ కూడా నిర్వహించారు.

**పోలవరం – బనకచర్ల..** ఇటీవల తీవ్ర వివాదస్పదమైన పోలవరం,బనకచర్ల ప్రాజెక్టుతో పాటు వరదల సమయంలో మిగులు జలాలపై కూడా భేటీలో చర్చ జరిగింది. టెక్నికల్ సమస్యలు పరిష్కారమైతేనే నీటి కేటాయింపులపై తుది నిర్ణయానికి వచ్చి రెండు రాష్ట్రాలకు న్యాయం చేయడానికి వీలుంటుంది. అందులో భాగంగానే 2025 జూలై 16న జరిగిన భేటీలో ముందు సాంకేతిక నిపుణులను నియమించి ఆచరణ సాధ్యమైన సూచనలు చేయాలని కోరారు. ఈ నేపథ్యంలోనే.. ఏపీ, తెలంగాణ మధ్య ఇతర వివాదాల పరిష్కారానికి ఈ కమిటీ కృషి చేయనుంది.

గొట్టిపాటి న్యాగేశ్వరర్యావు
ఏపీ బ్యూరో ప్రతినిధి – ఒంగోలు


## లబ్దికోసం కేసీఆర్ యత్నం

తెలుగుగు రాష్ట్రాల మధ్య జలవివాదం సృష్టించి.. తద్వారా లబ్ధి పొందాలని భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ ప్రయత్నిస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. నీటి వాటాలపై చర్చ దృష్ట్యా ప్రజాప్రతినిధులకు అవగాహన కోసం 'నీళ్లు–నిజాలు' అంశంపై ప్రజాభవన్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి "ప్రధానంగా నీళ్ల హక్కుల కోసమే తెలంగాణ ఉద్యమం జరిగింది. కృష్ణా, గోదావరి జలాలను సక్రమంగా వాడుకుంటే ఎంతో అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచి ఉండేది. నీళ్ల కోసం ఉమ్మడి రాష్ట్రంలో పీజేఆర్ స్వంత ప్రభుత్వాన్ని నిలదీశారు. గతంలో నీళ్ల విషయంలో ఎన్నో పొరపాట్లు జరిగాయి. ఆ పొరపాట్లను సరిదిద్దుకుంటూ ముందుకు వెళ్తున్నాం. ఉమ్మడి ఏపీకి కృష్ణా జలాల్లో 811 టీఎంసీలు కేటాయించారు. రాష్ట్రం విడిపోయినప్పుడు కృష్ణా జలాల్లో ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలు అని చెప్పారు. తెలంగాణకు 299 టీఎంసీలు చాలని అంగీకరిస్తూ పదేళ్ల కాలానికి కేసీఆర్ సంతకం చేశారు. కేసీఆర్ పెట్టిన సంతకం ఏపీకి అడ్వాంటేజ్‌గా మారింది. అప్పుడు ఏపీకి 66శాతం, తెలంగాణకు 34 శాతం జలాలకు ఆయన అంగీకరించారు. తదుపరి బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ తీర్పు రాకుండా వాయిదా వేయిస్తున్నారు. నదీపరివాహకం ప్రకారం చూస్తే.. కృష్ణా జలాల్లో తెలంగాణకు 71శాతం రావాలి. నదీ పరివాహకం ప్రకారం జలాలు కావాలని వాదించాల్సి ఉండగా.. కేసీఆర్ అలా అడగలేదు. కృష్ణాలో 299 టీఎంసీలకు కేసీఆర్ అంగీకరించారని ఇవాళ కేఆర్ఎంబీ అంటోంది.

## వివ్యాదాలు పరిష్కరించుకుందాం : చంద్రబాబు

తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదాలు శాశ్వతంగా పరిష్కారం కావాలన్నదే తన లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టంచేశారు. రెండు రాష్ట్రాలూ సమైక్యంగా ఉంటేనే తెలుగు జాతి పురోగతి సాధ్యమవుతుందన్నారు. కలసి ఉంటే సమస్యలను సులువుగా పరిష్కరించుకోవచ్చుని.. మన మధ్య విద్వేషాలు ఉండకూడదని సూచించారు. గోదావరి నదిలో కావలసినంత నీరుందని.. ఈ నదిపై ఎన్ని ప్రాజెక్టులు కట్టుకున్నా నీటికి కొరతే ఉండదని స్పష్టంచేశారు. రాష్ట్ర విభజన తర్వాత గోదావరి నదిపై తెలంగాణ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టుకుంటుంటే తానెప్పుడూ అడ్డు చెప్పలేదని గుర్తుచేశారు. గుంటూరు శివారులో సోమవారం ముగిసిన ప్రపంచ తెలుగు మహాసభలకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదాలను ప్రస్తావించారు. ఇది రాజకీయ వేదిక కాదు కాబట్టి వీటి లోతుల్లోకి వెళ్లడం లేదని, ఐక్యత గురించే మాట్లాడతానని తెలిపారు. 'మనం రెండు రాష్ట్రాలుగా ఉన్నా, తెలుగే మనకు మాతృభాష. తెలుగు వారంతా ఐకమత్యంగా ఉంటేనే అగ్రస్థానంలో నిలుస్తాం. నాడు సాగునీటి వ్యవస్థకు దారి చూపింది ఎన్టీఆరే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆయన హయాంలో అనేక ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. ఆ తర్వాత నేను ముఖ్యమంత్రిగా కల్వకుర్తి ఎత్తిపోతల, నెట్టెంపాడు వంటి ప్రాజెక్టులను పూర్తి చేశాను. కృష్ణా డెల్టా ఆధునికీకరణతో నీటిని పొదుపు చేసి 20 టీఎంసీల నీటిని తెలంగాణకు కేటాయించి భీమా లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేశా. అలీసాగర్, గుప్త, దేవాదుల ఎత్తిపోతల వంటి పథకాలను చేపట్టాం. ఆంధ్ర ప్రాంతంలో చాగల్నాడు, పుష్కర, తాటిపూడి వంటి లిఫ్ట్ ప్రాజెక్టులు తెచ్చాం. పట్టిసీమ ప్రాజెక్టుతో కృష్ణా డెల్టాకు నీరు అందించాం. అన్నారు చంద్రబాబు

**గోదావరి నుంచి 3 వేల టీఎంసీల నీరు వృథా :** ప్రతి ఏడాది గోదావరి నుంచి 3 వేల టీఎంసీల నీరు వృథాగా సముద్రంలోకి పోతోంది. గతేడాది కృష్ణా, గోదావరి నదుల నుంచి సుమారు 6,282 టీఎంసీలు సముద్రంలో కలిశాయి. గోదావరిలో పుష్కలంగా ఉన్న నీళ్లను తెలంగాణ వాడుకున్నా, కాళేశ్వరం ప్రాజెక్టు కట్టినా నేనెప్పుడూ అభ్యంతరం చెప్పలేదు. దేశంలో నీటి సమస్యల పరిష్కారం కావాలన్నదే నా అభీష్టం. అందుకోసం నదులన్నింటినీ అనుసంధానించి నీటిని పూర్తిగా వినియోగించుకోవాలి. గంగానది నుంచి కావేరి వరకూ నదుల అనుసంధానం జరగాలి. ఏపీలో కృష్ణా–గోదావరి నదుల అనుసంధానం జరిగింది. అలాగే రాష్ట్రంలోని అన్ని నదుల అనుసంధానమూ జరగాలి. గోదావరిలో నీళ్లు తెలంగాణ వాడుకున్నా ఇబ్బందేమీ లేదు. తెలుగు ప్రజల మధ్య విభేదాలు వద్దు. నా జీవితాశయం ఒక్కటే.. రెండు తెలుగు రాష్ట్రాలూ సహకారంతో కలిసే ఉండాలి' అని చంద్రబాబు ఉద్ఘాటించారు.



# స్మిత్ రికార్డు సెంచరీ

CRICKET.com.au

MOST RUNS SCORED IN THE ASHES

| PLAYER | RUNS | INNINGS | AVG. |
|---|---|---|---|
| D. BRADMAN | 5028 | 63 | 89.78 |
| S. SMITH | 3682 | 73 | 57.53 |
| J. HOBBS | 3636 | 71 | 54.26 |
| A. BORDER | 3222 | 73 | 55.55 |
| S. WAUGH | 3173 | 72 | 58.75 |



సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో జరుగుతున్న ఐదవ యాషెస్ టెస్టు మూడవ రోజున ఆస్ట్రేలియా కెప్టెన్ స్టీవ్ స్మిత్ తన 37వ టెస్ట్ సెంచరీని సాధించాడు. ఈ సందర్భంగా, అతను తన అద్భుతమైన ఇన్నింగ్స్‌తో రెండు రికార్డులను బద్దలు కొట్టాడు. తన 37వ సెంచరీతో, టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక సెంచరీల విషయంలో రాహుల్ ద్రవిడ్‌ను అధిగమించాడు. ఈ కుడిచేతి వాటం బ్యాటర్ అజేయంగా 129 పరుగులు చేశాడు మరియు టెస్ట్ మ్యాచ్ నాలుగవ రోజున తన ఇన్నింగ్స్‌ను కొనసాగించనున్నాడు.స్మిత్ ద్రవిడ్‌ను అధిగమించాడు ఈ ఆస్ట్రేలియా బ్యాటర్ ఐదవ యాషెస్ టెస్టులో భారత దిగ్గజాన్ని అధిగమించాడు. టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక సెంచరీలు సాధించిన బ్యాటర్ల జాబితాలో అతను ఇప్పుడు ఆరవ స్థానంలో ఉన్నాడు. ఈ జాబితాలో భారతదేశానికి చెందిన సచిన్ టెండూల్కర్ (51), దక్షిణాఫ్రికాకు చెందిన జ్వాక్ కల్లిస్ (45), ఆస్ట్రేలియాకు చెందిన రికీ పాంటింగ్ (41), ఇంగ్లాండ్‌కు చెందిన జో రూట్ (41) మరియు శ్రీలంకకు చెందిన కుమార సంగక్కర (38) మాత్రమే అతని కంటే ముందున్నారు. యాషెస్‌లో అత్యధిక సెంచరీల పరంగా రెండవ స్థానం 36 ఏళ్ల స్మిత్ యాషెస్‌లో తన 13వ సెంచరీని సాధించి, 1908 మరియు 1930 మధ్య కెరీర్లో 12 యాషెస్ సెంచరీలు సాధించిన ఇంగ్లాండ్ దిగ్గజం జాక్ హాబ్స్‌ను అధిగమించాడు. 37 యాషెస్ టెస్టుల్లో 19 సెంచరీలు సాధించిన డాన్ బ్రాడ్‌మాన్ కంటే మాత్రమే స్మిత్ ఇప్పుడు వెనుకబడి ఉన్నాడు. డాన్ బ్రాడ్‌మాన్ (ఆస్ట్రేలియా): 37 మ్యాచ్‌లు, 19 సెంచరీలు

స్టీవ్ స్మిత్ (ఆస్ట్రేలియా): 41 మ్యాచ్‌లు, 13 సెంచరీలు


జాక్ హాబ్స్ (ఇంగ్లాండ్): 41 మ్యాచ్‌లు, 12 సెంచరీలు

స్టీవ్ వా (ఆస్ట్రేలియా): 45 మ్యాచ్‌లు, 10 సెంచరీలు

ఎస్‌సిజిలో అత్యధిక పరుగులు చేసిన వారిలో రెండవ స్థానం స్మిత్ ఈ రోజు విధ్వంసం సృష్టించాడు, తన అద్భుతమైన ఇన్నింగ్స్ సమయంలో రికార్డులను బద్దలు కొట్టాడు. అతను ఇప్పుడు సిడ్నీ క్రికెట్ గ్రౌండ్ (ఎస్‌సిజి)లో 1206 పరుగులు సాధించాడు. మరియు రికీ పాంటింగ్ చేసిన 1480 పరుగుల కంటే మాత్రమే వెనుకబడి ఉన్నాడు. అలాగే, యాషెస్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో అతను రెండవ స్థానానికి చేరుకున్నాడు, ఈ టోర్నమెంట్‌లో ఇప్పటివరకు 3682 పరుగులు చేశాడు. ఆస్ట్రేలియా పటిష్టమైన స్థితిలో ఇంగ్లాండ్ చేసిన 384 పరుగులకు సమాధానంగా, టెస్టు మూడవ రోజు ముగిసే సమయానికి ఆస్ట్రేలియా 518/7 పరుగులు చేసి, 134 పరుగుల ఆధిక్యాన్ని సాధించింది.



# పడిక్కల్ రికార్డు ఫామ్




న్యూజిలాండ్‌తో జరగబోయే సిరీస్ కోసం జట్టులో వన్డే జట్టు నుండి దేవదత్ పడిక్కల్‌ను పక్కన పెట్టడం అతని అద్భుతమైన ఫామ్ను ఎలాంటి ఆటంకం కలిగించలేదు, మరియు ఈ ఎడమచేతి వాటం బ్యాటర్ విజయ్ హజారే ట్రోఫీ మ్యాచ్లో మరో యాభైకి పైగా పరుగులు సాధించాడు. అహ్మదాబాద్‌లోని గుజరాత్ కాలేజ్ గ్రౌండ్లో, రాజస్థాన్తో జరిగిన మ్యాచ్లో ఈ ఎడిషన్లో తన ఐదవ సెంచరీని కోల్పోయినప్పటికీ, ఈ ఎడమచేతి వాటం బ్యాటర్ రికార్డుల పుస్తకాల్లో తన పేరును లిఖించుకుని, ఒక ప్రత్యేకమైన ఘనతను సాధించాడు.అతను 91 పరుగులు చేసి మానవ్ సుథార్ బౌలింగ్లో అవుటయ్యాడు. ఈ ఎడమచేతి వాటం బ్యాటర్ 34 ఇన్నింగ్స్‌లో 13 సెంచరీలు సాధించాడు, అతని కంటే ముందు కేవలం కొద్దిమంది మాత్రమే ఉన్నారు - మహారాష్ట్రకు చెందిన అంకిత్ బావనే (99 మ్యాచ్లలో 15) మరియు రుతురాజ్ గైక్వాడ్ (57 మ్యాచ్లలో 14). పడిక్కల్ ఆరు ఇన్నింగ్స్‌లో 600 కంటే ఎక్కువ పరుగులు సాధించాడు.ఈ ఎడమచేతి వాటం ఆటగాడు 2018లో రాష్ట్ర జట్టు తరఫున తన లిస్ట్ 'ఎ' అరంగేట్రం చేశాడు మరియు ఈ టోర్నమెంట్లో నిలకడగా రాణించే ఆటగాళ్లలో ఒకడిగా ఎదిగాడు. 2019–20 ఎడిషన్లో 11 ఇన్నింగ్స్‌లో 609 పరుగులు చేశాడు, ఇది టోర్నమెంట్లో అతని రెండవ ప్రదర్శన మాత్రమే. ఆ తర్వాత 2020–21 ఎడిషన్లో ఏడింటి ఇన్నింగ్స్‌లో 737 పరుగులు చేశాడు, ఈ క్రమంలో వరుసగా నాలుగు సెంచరీలు సాధించాడు. ఇప్పుడు, ఈ సీజన్లో ఆరు ఇన్నింగ్స్‌లో 600 పరుగులతో, ఆ 25 ఏళ్ల ఆటగాడు విజయ్ హజారే ట్రోఫీ మూడు సీజన్లలో 600 పరుగులు చేసిన మొదటి బ్యాటర్గా నిలిచాడు.పడిక్కల్ యొక్క లిస్ట్ 'ఎ' సగటు అద్భుతంగా ఉంది. అతను 38 ఇన్నింగ్స్‌లో 83.62 సగటుతో పరుగులు చేశాడు, ఇది ఈ ఫార్మాట్లో కనీసం 2000 పరుగులు చేసిన ఏ బ్యాటర్ అయినా సాధించిన అత్యధిక సగటు. ఫెర్నాండో ప్రమాణాల ప్రకారం, రుతురాజ్కు 57.69 సగటు ఉండగా, విరాట్ కోహ్లీ 16000 కంటే ఎక్కువ లిస్ట్ 'ఎ' పరుగులు చేసినప్పటికీ 57.67 సగటును కలిగి ఉన్నాడు.ప్రస్తుత సీజన్లో అతని అద్భుతమైన ఫామ్లో ఉన్నప్పటికీ, బరోడాలో జనవరి 11 నుండి ప్రారంభమయ్యే న్యూజిలాండ్తో సిరీస్ కోసం జట్టును ఎంపిక చేసేటప్పుడు సెలెక్టర్లు పడిక్కల్ను విస్మరించారు. అతను ఇండియా 'ఎ' జట్టు తరఫున కేవలం రెండు 50 ఓవర్ల మ్యాచ్లు మరియు 2023లో దేవధర్ ట్రోఫీలో మూడు ఇన్నింగ్స్ మాత్రమే ఆడాడు.

# మలేసియా ఓపెన్‌పై ఆశలు



కొత్త ఏడాది కొత్త సీజన్ను ఘనంగా ఆరంభించాలని భారత షట్లర్లంతా మలేసియా ఓపెన్ను సై అంటున్నారు. అనుభవజ్ఞులైన స్టార్లు పీవీ సింధు, లక్ష్యసేన్ సహా భారత బలగమంతా ఈ టోర్నీ బరిలోకి దిగుతోంది. 14,50,000 డాలర్ల ప్రైజ్మనీ (రూ 13.09 కోట్లు) గల ఈ సూపర్‌1000 టోర్నమెంటు ఆశావహ దృక్పథంతో ప్రారంభించాలని భారత షట్లర్లు భావిస్తున్నారు.

2025 సీజన్ భారత బ్యాడ్మింటన్కు ఓ చేదుగుళికగా ముగిసింది. స్టార్ ఆటగాళ్ల గాయాలు, నిలకడలేని ఆటతీరు, ప్రధాన టోర్నీల్లో చెత్త ప్రదర్శన ఇలా చెప్పుకుంటూ పోతే నిరుత్సాహకరంగానే గతేడాది ముగిసింది. దీనిని సాధ్యమైనంత తొందరగా మర్చిపోయి మలేసియా ఓపెన్లో మంచి రోజులను తెచ్చుకోవాలని... తద్వారా వచ్చే వారం సొంతగడ్డ (ఢిల్లీ)పై జరిగే ఇండియా ఓపెన్ సూపర్‌750 టోర్నమెంట్లో కొత్త ఉత్సాహంతో బరిలోకి దిగాలని షట్లర్లంతా ఆశిస్తున్నారు.

జియా 'హెంగ్'తో లక్ష్య పోరు :సింగిల్స్లో లక్ష్యసేన్ గుడ్డికంటే మెల్ల నయం అన్నచందంగా ఒకటి అర టోర్నీలో మెరిశాడు. ఆస్ట్రేలియన్ ఓపెన్ సూపర్‌500 టోర్నీలో టైటిల్ గెలిచాడు. హాంకాంగ్ ఓపెన్ ఫైనల్ చేరాడు. ఇప్పుడు తాజా టోర్నీ సింగపూర్కు చెందిన జియా హెంగ్ జాసన్తో 24 ఏళ్ల స్టార్ షట్లర్ ఈ సీజన్ను ప్రారంభించేందుకు సిద్ధమయ్యాడు. యూఎస్ ఓపెన్ సూపర్‌300 టైటిల్ గెలిచిన యువతార ఆయుశ్ షెట్టి ఈ సీజన్లో ప్రతీ టోర్నీలోనూ నిలకడైన ప్రదర్శన కనబరచడమే ధ్యేయంగా బరిలోకి దిగుతున్నాడు. తొలి మ్యాచ్లో ఇతనికి క్లిష్టమైన ప్రత్యర్థి ఎదురవుతున్నాడు. తొలి రౌండ్లో పారిస్ ఒలింపిక్స్ కాంస్య పతక విజేత లీ జి జియా (మలేసియా)తో ఆయుశ్ పోటీపడతాడు.

గంపెడాశలతో సింధు : మహిళల సింగిల్స్లో రెండు వరుస ఒలింపిక్ పతకాల విజేత పీవీ సింధు ఈ సీజన్పై గంపెడాశలు పెట్టుకుంది. గాయాల బెడదతోనే గడిచిన గత సీజన్ను మరిపించేలా ఈ ఏడాది తన ప్రదర్శన ఉండాలని గట్టి పట్టుదలతో ఉంది. తొలి పోరులో భారత స్టార్ షట్లర్ సింధు... చైనీస్ తైపీకి చెందిన సంగ్ షువో యున్తో తలపడుతుంది. అయితే ఉన్నతి హుడాకు తొలి రౌండ్లో చైనా గోడ ఎదురవుతోంది. ఆమె టోక్యో ఒలింపిక్స్ చాంపియన్, నాలుగో సీడ్ చెన్ యు ఫె (చైనా)ను ఢీకొట్టనుంది. మోకాలి గాయంతో ఆరు నెలలు పూర్తిగా ఆటకు దూరంగా ఉన్న మాళవిక బన్సోడ్... మాజీ ప్రపంచ చాంపియన్, ఏడో సీడ్ రచనోక్ ఇంతనొన్ (థాయ్‌లాండ్)తో సీజన్ను ప్రారంభించనుంది.

సాత్విక్‌చిరాగ్ జోరు కొనసాగేనా...

గత ఏడాది ఓవరాల్గా భారత బ్యాడ్మింటన్లోనే అత్యంత మెరుగ్గా, ధీటుగా రాణించిన ఆటగాళ్లెవరైనా ఉంటే సాత్విక్‌చిరాగ్లే! పెద్దగా కలిసిరాని 2025లో కూడా తమ ఉనికి చాటుకొని జోరు సాగించిన జోడీ... ఇప్పుడు ఇదే ఉత్సాహంతో 2026ను ఘనంగా మొదలుపెట్టాలని అనుకుంటుంది. గత నెల ముగిసిన వరల్డ్ టూర్ ఫైనల్స్లో సెమీస్ దాకా పోరాడిన సాత్విక్ సాయిరాజ్‌చిరాగ్ షెట్టి జోడీ... హాంకాంగ్ ఓపెన్, చైనా మాస్టర్స్ టోర్నీల్లో రన్నరప్గా నిలిచింది. ప్రపంచ చాంపియన్షిప్లో రెండో కాంస్య పతకాన్ని గెలుచుకుంది. మరెన్నో టోర్నీల్లో సెమీస్ చేరింది. తాజా టోర్నీలో సాత్విక్‌చిరాగ్ ద్వయం... లీ జె హుయ్‌యంగ్ పొ సున్ (చైనీస్ తైపీ) జంటతో తొలి రౌండ్లో తలపడనుంది. మరో డబుల్స్ జోడీ ఎమ్.ఆర్. అర్జున్‌హరిహరన్... హిరోకి మిడోరికావాకెన్యా యమషిత (జపాన్) జంటతో పోటీపడుతుంది.కొత్త ఉత్సాహంతో గాయత్రిట్రెసా మహిళల డబుల్స్లో పుల్లెల గాయత్రి గోపీచంద్‌ట్రెసా జాలీ జోడీ సూతనోత్సాహంతో మలేసియా టోర్నీలో దిగుతోంది. గత ఏడాది గాయత్రి భుజం గాయంతో ఇబ్బంది పడింది. ఇటీవల ట్రెసాతో కలిసి సయ్యద్ మోడి టోర్నీలో టైటిల్ నిలబెట్టుకోవడం ద్వారా రేసులోకి వచ్చారు. ఈ టోర్నీ తొలి రౌండ్లో గాయత్రిట్రెసా జోడీ ఇండోనేసియాకు చెందిన ఫెబ్రియానా ద్విపుజి కుసుమఅమెలియా ట్రియాస్ పుస్పితసరి జంటతో తలపడనుంది.


# మలేసియా ఓపెన్‌పై ఆశలు




కొత్త ఏడాది కొత్త సీజన్ను ఘనంగా ఆరంభించాలని భారత షట్లర్లంతా మలేసియా ఓపెన్ను సై అంటున్నారు. అనుభవజ్ఞులైన స్టార్లు పీవీ సింధు, లక్ష్యసేన్ సహా భారత బలగమంతా ఈ టోర్నీ బరిలోకి దిగుతోంది. 14,50,000 డాలర్ల ప్రైజ్మనీ (రూ 13.09 కోట్లు) గల ఈ సూపర్‌1000 టోర్నమెంటు ఆశావహ దృక్పథంతో ప్రారంభించాలని భారత షట్లర్లు భావిస్తున్నారు.2025 సీజన్ భారత బ్యాడ్మింటన్కు ఓ చేదుగుళికగా ముగిసింది. స్టార్ ఆటగాళ్ల గాయాలు, నిలకడలేని ఆటతీరు, ప్రధాన టోర్నీల్లో చెత్త ప్రదర్శన ఇలా చెప్పుకుంటూ పోతే నిరుత్సాహకరంగానే గతేడాది ముగిసింది. దీనిని సాధ్యమైనంత తొందరగా మర్చిపోయి మలేసియా ఓపెన్లో మంచి రోజులను తెచ్చుకోవాలని... తద్వారా వచ్చే వారం సొంతగడ్డ (ఢిల్లీ)పై జరిగే ఇండియా ఓపెన్ సూపర్‌750 టోర్నమెంట్లో కొత్త ఉత్సాహంతో బరిలోకి దిగాలని షట్లర్లంతా ఆశిస్తున్నారు.జియా 'హెంగ్'తో లక్ష్య పోరు :సింగిల్స్లో లక్ష్యసేన్ గుడ్డికంటే మెల్ల నయం అన్నచందంగా ఒకటి అర టోర్నీలో మెరిశాడు. ఆస్ట్రేలియన్ ఓపెన్ సూపర్‌500 టోర్నీలో టైటిల్ గెలిచాడు. హాంకాంగ్ ఓపెన్ ఫైనల్ చేరాడు. ఇప్పుడు తాజా టోర్నీ సింగపూర్కు చెందిన జియా హెంగ్ జాసన్తో 24 ఏళ్ల స్టార్ షట్లర్ ఈ సీజన్ను ప్రారంభించేందుకు సిద్ధమయ్యాడు. యూఎస్ ఓపెన్ సూపర్‌300 టైటిల్ గెలిచిన యువతార ఆయుశ్ షెట్టి ఈ సీజన్లో ప్రతీ టోర్నీలోనూ నిలకడైన ప్రదర్శన కనబరచడమే ధ్యేయంగా బరిలోకి దిగుతున్నాడు. తొలి మ్యాచ్లో ఇతనికి క్లిష్టమైన ప్రత్యర్థి ఎదురవుతున్నాడు. తొలి రౌండ్లో పారిస్ ఒలింపిక్స్ కాంస్య పతక విజేత లీ జి జియా (మలేసియా)తో ఆయుశ్ పోటీపడతాడు.

**బిగ్ అకాడమీ బ్రాండ్ అంబాసిడర్‌గా భారత క్రికెటర్ యువరాజ్ సింగ్**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : భారత క్రికెటర్ యువరాజ్ సింగ్‌ను బిగ్ అకాడమీ తమ బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రకటించింది . ఆయన విజయవంతమైన ప్రయాణం అకాడమీ విశ్వసించే క్రమశిక్షణ, పట్టుదల ఏకాగ్రతల సమ్మేళనంతో సరిపోల్చదగినదిగా పేర్కొంది. నగరంలోని నోవోటెల్ హైదరాబాద్ కన్వెన్షన్‌లో జరిగిన కార్యక్రమంలో భారత క్రికెటర్ యువరాజ్ సింగ్ , ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సి.వి. ఆనంద్ , బిగ్ టీవీ వ్యవస్థాపకుడు చైర్మన్ విజయ్ రెడ్డి , బిగ్ టీవీ మలయాళం వ్యవస్థాపక డైరెక్టర్ మేనేజింగ్ ఎడిటర్ అనిల్ అయూర్,సీనీ హాస్యనటుడు బ్రహ్మానందంలతో కలిసి బిగ్ అకాడమీని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్టార్ క్రికెటర్ యువరాజ్ సింగ్ మీడియాతో మాట్లాడుతూ, భారతదేశంలో అభివృద్ధి చెందుతున్న విద్యా వ్యవస్థలో అవిచ్ఛిన్న జవాబుదారీతనం ప్రాముఖ్యతను ప్రధానంగా ప్రస్తావించారు. బిగ్ అకాడమీ వ్యవస్థాపకుడు, సిఇఓ. రమణ భూపతి మాట్లాడుతూ విద్యా వైఫల్యాన్ని మానసిక శ్రేయస్సుతో సమతుల్యం చేసే నిర్మాణాత్మక, విద్యార్థికేంద్రీకృత విద్యా వ్యవస్థను సృష్టించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు.

# సలాహ్–ఒసింహెన్ షో

సోమవారం జెన్నెర్లో జరిగిన మ్యాచ్లో మొహమ్మద్ సలాహ్ అదనపు సమయంలో ఈజిప్టును ఓడించి, ఆఫ్రికా కప్ ఆఫ్ నేషన్స్ ఫారోస్ జట్టు క్వార్టర్ ఫైనల్కు చేరుస్తాడు. మొజాంబిక్తో జరిగిన చివరి-16 మ్యాచ్లో నైజీరియా అద్భుతమైన విజయాన్ని సాధించడానికి ముందు విక్టర్ ఒసిమ్హెన్ రెండుసార్లు గోల్ చేశాడు. అగాదిర్లో జరిగిన చివరి-16 మ్యాచ్లో మెరిసే మిన్నోస్ బెనిన్పై ఈజిప్షియన్లు 124 నిమిషాల తర్వాత ఫైన్ సలాహ్ 3-1 అదనపు సమయంలో గోల్ చేసి విజయం సాధించారు.ఈజిప్ట్ సాధించిన ఏడు ఆఫ్కాన్ టైటిల్ సంఖ్య మరే ఇతర దేశం కంటే ఎక్కువ, కానీ ఆ విజయాలలో చివరిది 2010లో వచ్చింది మరియు లివర్పూల్ సూపర్‌స్టార్ సలాహ్ పోటీలో ఎప్పుడూ విజేత పతకాన్ని అందుకోలేదు.మార్వాన్ అటియా 69 నిమిషాల్లో ఫారోస్ జట్టును ఆధిక్యంలోకి నెట్టాడు, మొహమ్మద్ హానీ సెట్ చేసిన తర్వాత బాక్స్ వెలుపల నుండి అద్భుతంగా నెట్ పైకప్పులోకి అదుగుపెట్టాడు.ప్రపంచ ర్యాంకింగ్స్లో బెనిన్ ఈజిప్ట్ కంటే 57 స్థానాలు వెనుకబడి ఉంది, కానీ గోల్ కీపర్ మొహమ్మద్ ఎల్ షెనావి తన లైన్ నుండి మొహమ్మద్ టిజాని క్రాస్ను పామ్ చేయడంలో అద్భుతంగా రాణించిన తర్వాత జోడెల్ డోసో 83వ నిమిషంలో గోల్ చేయడం ద్వారా వారు అదనపు సమయాన్ని ఉపయోగించుకున్నారు. డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో చేతిలో పెనాల్టీలలో చివరి 16లో నిష్క్రమించిన 2024 పునరావృతం కాకుండా ఈజిప్ట్ చూస్తుండటంతో వారు అదనపు సమయానికి వెళ్లారు.అదనపు వ్యవధిలో యాసర్ ఇబ్రహీం ఈజిప్టు వెనక్కి నెట్టి ముందు నిలిచాడు, టోర్నమెంట్లో సలా తన మూడవ గోల్తో బ్రేక్‌ఎవే ఫలితంపై ఏదైనా సందేహాలను ముగించాడు.క్వార్టర్ ఫైనల్స్లో శనివారం టైటిల్ హోల్డర్లు ఐవరీ కోస్ట్ లేదా బుర్కినా ఫాసోతో తలపడటానికి ఈజిప్ట్ ఇప్పుడు అగాదిర్లో ఉంటుంది.ఆటకు ముందు, సులభమైన జట్టు లేదని నేను చెప్పాను మరియు బెనిన్ కఠినమైన ప్రత్యర్థులు. ఈజిప్ట్ గొప్ప జట్టు మరియు నా ప్రజలను సంతోషపెట్టాలనుకుంటున్నాను అని ఫారోస్ కోచ్ 'హోసామ్ హసన్ అన్నారు.సూపర్ ఈగల్స్ ఆకట్టుకుంది -ఫెజ్లో వర్షం పడుతున్న రాత్రి నైజీరియా మొజాంబిక్ను 4-0 తేడాతో ఓడించడంలో ఒసిమ్హెన్ రెండు గోల్స్ సాధించాడు మరియు అడెమోలా లుక్మాన్ అన్ని గోల్స్లో పాత్ర పోషించాడు.ఒసిమ్హెన్ మాదిరిగానే ఆఫ్రికన్ ఫుట్బాల్ క్రీడాకారుడు ఆఫ్ ది ఇయర్ అవార్డును గెలుచుకున్న అట్లాంటా ఫార్వర్డ్ లుక్మాన్ 20 నిమిషాల తర్వాత అకోర్ ఆడమ్స్ సహాయంతో స్కోరింగ్ను ప్రారంభించాడు.తన బ్రేక్‌త్రూ మాస్క్ ధరించకుండానే ఆటను ప్రారంభించిన ఒసిమ్హెన్, ఎడమ వైపు నుండి లుక్మాన్ క్రాస్ను ఆడమ్స్ అందించిన 25 నిమిషాల తర్వాత నైజీరియాకు రెండవ గోల్ కొట్టడానికి ముందు ముఖ కవచాన్ని పునరుద్ధరించాడు.హాఫ్ టైమ్ తర్వాత గలాటసారే ఫార్వర్డ్ లుక్మాన్ డెలివరీ ద్వారా



మళ్ళీ గోల్ చేశాడు, ఏడు కప్ ఆఫ్ నేషన్స్ ప్రదర్శనల తర్వాత మూడు ఆటలలో అతని మూడవ గోల్. 2010లో అంగోలాలో జరిగిన టోర్నమెంట్లో సెమీ-ఫైనల్లో ఈజిప్ట్ అల్జీరియాను 4-0తో ఓడించిన తర్వాత సూపర్ ఈగల్స్ ఆఫ్కాన్ నాకౌట్ టైలో అతిపెద్ద విజయాన్ని నమోదు చేయడంతో, సెవిల్లా ఫార్వర్డ్ ఆడమ్స్ చివరి నుండి నాల్గవ పాయింట్ల వ్యవధిలో రైఫిల్ చేయడంతో లుక్మాన్ మళ్ళీ ఆధిక్యంలోకి వెళ్ళాడు.నేను చాలా సంతోషంగా ఉన్నాను. ఇది జట్టు నుండి మంచి ప్రదర్శన, నాలుగు గోల్స్ చేయడం. సంతోషించడానికి చాలా ఉన్నాయి. మనం మంచి పనిని కొనసాగించగలమని ఆశిస్తున్నాను అని మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్గా ఎంపికైన లుక్మాన్ అన్నారు.మొజాంబిక్ ఇంటికి వెళ్ళింది కానీ వారు మొదటిసారి నాకౌట్ దశకు చేరుకున్న తర్వాత ఈ కప్ ఆఫ్ నేషన్స్ వారికి విజయంగా మిగిలిపోవచ్చు.ప్రపంచ కప్కు అర్హత సాధించడంలో తమ వైఫల్యానికి పరిహారం చెల్లించుకోవాలనే దృఢ సంకల్పంతో, నైజీరియా శనివారం మరకేష్లో అల్జీరియా లేదా డిఆర్ కాంగోతో జరిగే చివరి-ఎనిమిది మ్యాచ్కు చేరుకుంటుంది.ఆ జట్టు మంగళవారం రాబాట్లో చివరి 16 జట్లలో తలపడతాయి మరియు డిఆర్ కాంగో ఆ ఆటలో విజయం సాధిస్తే నవంబర్లో జరిగే ప్రపంచ కప్ అర్హత ప్లే-ఆఫ్లో లియోపార్డ్స్ జరిగిన పెనాల్టీలపై ఓటమికి ప్రతీకారం తీర్చుకునే అవకాశం నైజీరియాకు లభిస్తుంది.మంగళవారం నాడు అల్జీరియా కాంగోతో చివరి 16 మ్యాచ్లు జరుగుతాయి, ఆ తర్వాత ఐవోరియన్లు మరకేష్లో పశ్చిమ ఆఫ్రికా పొరుగున ఉన్న బుర్కినా ఫాసోతో తలపడతారు.

సూర్య www.suryaa.com

# సినిమా



## మంత్రులతో కలిసి పూలే సినిమా చూసిన సీఎం

సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రీబాయి పూలే జీవిత చరిత్ర ఆధారంగా తెరకెక్కిన పూలే సినిమాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం వీక్షించారు. శాసనసభ సమావేశాలు ముగిసిన తర్వాత, ముఖ్యమంత్రి తన మంత్రివర్గ సహచరులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి అసెంబ్లీ నుంచి ఆర్టీసీ బస్సులో ప్రసాద్ ల్యాబ్‌కు చేరుకున్నారు. సామాన్య ప్రజల మాదిరిగానే ప్రజాప్రతినిధులందరూ బస్సులో ప్రయాణించడం విశేషం. సీఎం ప్రయాణిస్తున్న బస్సుకు పోలీసులు భారీ భద్రత కల్పించారు. అనంత్ మహదేవన్ దర్శకత్వంలో రూపొందిన ఈ హిందీ చిత్రం గతేడాది ఏప్రిల్ 25న విడుదలై విమర్శకుల ప్రశంసలు అందుకుంది. చిత్రంలో జ్యోతిరావు పూలేగా ప్రతీక్ గాంధీ, సావిత్రీబాయి పూలేగా పత్రలేఖ పాల్ నటించారు. కుల నిర్మూలన కోసం ఆ దంపతులు చేసిన పోరాటాన్ని, మహిళా విద్య కోసం వారు ఎదుర్కొన్న సవాళ్లను సినిమాలో కళ్లకు కట్టినట్లు చూపించారు. సామాజిక సంస్కర్తల జీవితాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఈ సందర్భంగా సీఎం పేర్కొన్నారు.

## పైరసీని అరికట్టేందుకు సైబర్ సెక్యూరిటీ బ్యూరోతో అవగాహన



ఈ అవగాహన ఒప్పందం ద్వారా పైరసీ వెబ్‌సైట్లు, సోషల్ మీడియా ప్లాట్‌ఫార్ములు, మెసేజింగ్ యాప్‌లు, ఐపిటివి స్ట్రీమ్స్ మరియు మొబైల్ అప్లికేషన్‌లలో జరుగుతున్న డిజిటల్ పైరసీపై రియల్-టైమ్ పర్యవేక్షణ, త్వరితగతిన పైరసీ కంటెంట్ తొలగింపు సమన్వయంతో కూడిన చట్టపరమైన చర్యలు చేపట్టేందుకు కార్యాచరణ రూపొందించబడింది. సినిమా విడుదలైన వెంటనే జరిగే పైరసీ వల్ల పరిశ్రమకు కలిగే భారీ నష్టాలను అరికట్టేందుకు, లా ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీలు మరియు సినిమా పరిశ్రమ మధ్య వేగవంతమైన సమాచారం పంచుకోవడం, సమర్థవంతమైన సమన్వయం ఈ యొక్క ప్రధాన లక్ష్యం. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర డీజీపీ శ్రీ బి. శివధర్ రెడ్డి, ఐపిఎస్, టిజిసిఎస్‌బి డైరెక్టర్ శ్రీమతి శిఖా గోయల్, ఐపిఎస్, అలాగే తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు శ్రీ డి. సురేష్ బాబు, తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ గౌరవ కార్యదర్శి శ్రీ కె. అశోక్ కుమార్, తెలంగాణ ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీ దిల్ రాజు, నిర్మాతలు శ్రీ కె.ఎల్. దామోదర్ ప్రసాద్, శ్రీ వై. సురేందర్ రెడ్డి, శ్రీమతి సుప్రియ యార్లగడ్డ, యాంటీ వీడియో పైరసీ సెల్ ఛైర్మన్ శ్రీ రాజ్‌కుమార్ ఆకెళ్ళ, యాంటీ వీడియో పైరసీ సెల్ ప్రోజెక్ట్ హెడ్ శ్రీ మణింద్ర బాబు మరియు యాంటీ వీడియో పైరసీ సెల్ టీం సభ్యులు పాల్గొన్నారు.

## భోగీలోని భారీ సెట్‌లో కీలక టాకీ పార్ట్ షూటింగ్ షెడ్యూలు ప్రారంభం



చార్మింగ్ స్టార్ శర్వా, బ్లాక్ బస్టర్ మేకర్ సంపత్ నంది ప్రతిష్టాత్మక పాన్-ఇండియా ప్రాజెక్ట్ భోగి. ఈ చిత్రాన్ని శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కెకె రాధామోహన్ నిర్మించారు. లక్ష్మీ రాధామోహన్ సమర్పిస్తున్నారు. 1960 బ్యాక్ డ్రాప్ లో రూపొందుతున్న ఈ సినిమా గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించబోతోంది. ఈ చిత్రం టైటిల్ ఫస్ట్ స్పార్క్ అనే పవర్ ఫుల్ కాన్సెప్ట్ వీడియో అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమా కొత్త షూటింగ్ ఈరోజు హైదరాబాద్‌లో నిర్మించిన భారీ సెట్‌లో ప్రారంభమయ్యింది. ఈ కీలక షెడ్యూల్లో టాకీ పార్ట్ ని చిత్రీకరించనున్నారు. ఈ సినిమాలో శర్వా నెవర్ బిఫోర్ పాత్రలో కనిపించనున్నారు. అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయాతి హీరోయిన్స్ గా నటిస్తున్నారు. 1960ల ఉత్తర తెలంగాణ-మహారాష్ట్ర ప్రాంతంలో వింటేజ్ సెట్టింగ్ తో భోగి టెక్నికల్ గా నెక్స్ట్ లెవల్ లో ఉండబోతోంది. ఈ చిత్రానికి స్టార్ కంపోజర్ భీమ్స్ మ్యూజిక్ అందిస్తున్నారు. డిఓపి కిషోర్ కుమార్, కిరణ్ కుమార్ మన్నె ఆర్ట్ డైరెక్టర్. భోగి తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది.

## గ్యాంగ్‌స్టర్ నేపథ్యంతో 'రిమ్‌జిమ్'



1990ల కాలంలో ఆంధ్రప్రదేశ్‌లో చోటుచేసుకున్న సంఘటనల ఆధారంగా హేమ సుందర్ దర్శకత్వంలో, సచేతన్ రెడ్డి, డా. మానస, శ్రీనివాసరావు నిర్మాణంలో తెరకెక్కుతున్న మూవీ 'రిమ్‌జిమ్'. 'అస్లీదమ్' అనే ట్యాగ్‌లైన్‌తో సినిమా రూపొందుతోంది. స్నేహం, ప్రేమ కథగా రూపొందిన ఈ మూవీ ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. ఈ సందర్భంగా దర్శకుడు హేమ సుందర్ మాట్లాడుతూ, సినిమా అవుట్‌పుట్ చాలా బాగా వచ్చిందని, త్వరలోనే విడుదల తేదీని ప్రకటించనున్నామని తెలిపారు. ప్రేక్షకులందరికీ నచ్చేలా సినిమాను తీర్చిదిద్దామని చెప్పారు. ఎ.వి. సినిమాస్, సి విజువల్స్ బ్యానర్ల పై జి. సచేతన్ రెడ్డి, డాక్టర్ మానస, శ్రీనివాసరావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం హేమ సుందర్. ఈ చిత్రంలో ఆస్కార్ అవార్డు విన్నర్ రాహుల్ సిప్లిగంజ్ కీలక పాత్రలో నటించగా, ఆయన పాడిన రెండు పాటలు సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి.

## సఃకుటుంబానాంని కుటుంబసభ్యులతో చూడటం సంతోషకరం



హెచ్ఎన్‌జి సినిమాస్ ఎల్ఎల్‌పి బ్యానర్‌పై ఉదయ్ శర్మ రచన దర్శకత్వంలో మహదేవ్ గౌడ్, నాగరత్న నిర్మాతలుగా నేడు ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం సఃకుటుంబానాం. రామ్ కిరణ్, మేఘ ఆకాష్ జంటగా నటిస్తున్న ఈ చిత్రంలో నటకిరీటి రాజేంద్రప్రసాద్, హాస్యబ్రహ్మ బ్రహ్మానందం, శుభలేఖ సుధాకర్, సత్య, రాజశ్రీ నాయర్, రచ్చ రవి, గిరిధర్, తాగుబోతు రమేష్, భద్రం తదితరులు కీలకపాత్రలో పోషిస్తున్నారు. మణిశర్మ ఈ సినిమాకు సంగీతాన్ని అందించగా మధు దాసరి డిఓపిగా పనిచేశారు. ఎడిటర్‌గా శశాంక్ మలి చేశారు. జనవరి 1వ తేదీన విడుదలైన ఈ సినిమా 2026 మొదటి హిట్ గా నిలిచిన సందర్భంగా సఃకుటుంబానాం చిత్ర బృందం సక్సెస్ వేడుకను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నట కిరీటి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ...నేను 48 సంవత్సరా లుగా అందరికీ ఒక కుటుంబ సభ్యుడిలా ఉన్నాను. ఇటువంటి మంచి సినిమాను ఆదరించి సఃకుటుంబానాం చిత్రాన్ని హిట్ చేశారు. కుటుంబం అంటే తెలుగు ప్రేక్షకులు ఆదరించడానికి ముందుంటారు. అటువంటి సఃకుటుంబానాం చిత్రాన్ని ప్రేక్షకులంతా కుటుంబసభ్యులతో కలిసి చూసి ఆదరిస్తున్నారు, అది నాకు మరింత ఆనందాన్ని ఇస్తుంది. నేను బ్రతికున్నంత కాలం నా తెలుగు ప్రేక్షకుల కోసం నటిస్తూనే ఉంటాను అన్నారు.

## మన శంకర వర ప్రసాద్ గారులో వింటేజ్ మెగాస్టార్ - నిర్మాతలు సాహు గారపాటి, సుస్మిత కొణిదెల

మెగాస్టార్ చిరంజీవి, హిట్ మెషిన్ అనిల్ రావిపూడి హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్ ‘మన శంకర వర ప్రసాద్ గారుతో ప్రేక్షకులను అలరించబోతున్నారు. ఉత్సాహాన్ని మరింత పెంచుతూ విక్టరీ వెంకటేష్ కీలక పాత్రతో నటిస్తున్నారు. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లపై సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మిస్తున్న ఈ చిత్రంలో నయనతార కథనాయికగా నటిస్తుండగా, శ్రీమతి అర్చన ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. సినిమా ప్రమోషన్‌లు అద్భుతంగా జరుగుతున్నాయి. ట్రైలర్, పాటలు సినిమా పై అంచనాలను భారీగా పెంచాయి. ‘మన శంకర వర ప్రసాద్ గారు’ సంక్రాంతి కానుకగా ప్రపంచవ్యాప్తంగా జనవరి 12న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్మాతలు సాహు గారపాటి, సుస్మిత కొణిదెల విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**నిన్న సెన్సార్ జరిగింది కదా.. రిపోర్ట్ ఎలా వుంది?**

చాలా మంచి రిపోర్ట్ వచ్చింది. సినిమాని చాలా ఎంజాయ్ చేశారు. క్లిన్ ఫిల్మ్. ఫుల్ ఫ్యామిలీ ఫన్. పిల్లలు, ఫ్యామిలీతో కలసి అందరూ చూసే సినిమా అని చెప్పారు.

**ఇద్దరు పెద్ద స్టార్స్ కలిసి చేసిన సినిమా కదా.. ట్రైలర్ రిలీజ్ అయిన తర్వాత అభిమానులు నుంచి ఎలాంటి రెస్పాన్స్ వస్తోంది?**

ఇద్దరి ఫ్యాన్స్ ఎంజాయ్ చేస్తున్నారు. సోషల్ మీడియా నుంచి కూడా అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. చిరంజీవి గారు, వెంకటేష్ గారు ఇద్దరూ చాలా హ్యాపీగా కలిసి పని చేశారు.

**సుస్మిత గారు. ఇది చాలా పెద్ద ప్రాజెక్ట్ కదా.. ఈ ప్రాసెస్ ని ఎలా ఎంజాయ్ చేశారు?**

ఇది మైల్ స్టోన్ ప్రాజెక్ట్. ఈ ప్రాజెక్ట్ చేయడం ఒగ గౌరవంగా భావిస్తున్నాము. నాన్నగారి కోర్ జానర్ లో చేయడం, అనిల్ గారు ఆ జానర్ ని తీసుకోవడం సూపర్బ్. సాహు గారితో జర్నీ బ్యూటీఫుల్. ఇది చాలా ఎంజాయ్ చేస్తూ చేసిన మైల్ స్టోన్ ప్రాజెక్ట్. ఈ కాంబినేషన్ మళ్ళీ కంటిన్యూ కావాలని కోరుకుంటున్నాను. నాన్న గారు బరువు తగ్గడంతో పాటు ఫిట్ నెస్ పై ప్రత్యేక దృష్టి పెట్టారు. చాలా కొత్త ఛార్మ్ తో కనిపించారు. దీంతో ఆయనకి కాస్ట్యూమ్స్ డిజైన్ చేయడం కూడా మాకు ఈజీ అయ్యింది.

**సాహు గారు.. సంక్రాంతికి చాలా సినిమా వున్నాయి.. థియేటర్స్ ఇబ్బంది ఉంటుందనే మాట వినిపిస్తుంది ?**

మాకు రన్నింగ్ డిస్ట్రిబ్యూటర్స్ ఉన్నారు. సంక్రాంతిలో ముందు నుంచి మా సినిమా వుంది. అయితే ఇన్ని సినిమాలు వస్తున్నప్పుడు ఒకటో అర థియేటర్స్ తగ్గడం సహజమే. కాకపోతే మా సినిమా వరకూ థియేటర్స్ సమస్య పెద్దగా లేదు.

**సుస్మిత గారు .. వెంకటేష్ గారి పాత్ర ఎలా ఉండబోతోంది?**

వెంకటేష్ గారు బిగ్ ఇంపాక్ట్ ఫుల్ క్యారెక్టర్‌లో కనిపిస్తారు. ఆయన వచ్చిన తర్వాత ఫన్ మరింత గా రైజ్ అవుతుంది. చాలా ముఖ్యమైన పాత్ర. చాలా ఎంటర్‌టైన్‌మెంట్ వున్న రిచ్ క్యారెక్టర్.

**సాహు గారు.. చిరంజీవి గారి పాత్ర ఎలా వుంటుంది ?**

ట్రైలర్ చిరంజీవి గారి క్యారెక్టర్ కి సంబంధించి షేడ్స్ చూపించాం. ఆయన క్యారెక్టర్‌లో ఫన్ యాక్షన్ ఎమోషన్ అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ వుంటాయి. వెంకటేష్ గారు చిరంజీవి గారి మధ్య చాలా అద్భుతమైన కామెడీ సీన్స్ వుంటాయి. ట్రైలర్ జస్ట్ సాంపిల్ మాత్రమే. ట్రైలర్ లో చిరంజీవి గారు క్యారెక్టర్ ని పరిచయం మాత్రమే చేశాం. సినిమాలో చాలా వుంది.

**చిరంజీవి గారిని ప్రమోషన్స్ లో ఎప్పటినుంచి చూడబోతున్నాం?**

-అన్ని ఏరియాల్లో ప్రమోషన్స్ అద్భుతంగా జరుగుతున్నాయి. అనిల్ గారు ఫుల్ స్పీడ్ లో ప్రమోషన్స్ చేస్తున్నారు. చిరంజీవి గారు పోస్ట్ ప్రొడక్షన్, డబ్బింగ్ లో బిజీగా వున్నారు. రేపటి నుంచి ఆయన వర్క్ అయిపోతుంది. ఇందులో ఒక స్పెషల్ సాంగ్ వుంది.

**ఈ మూవీ టైటిల్ ఐడియా ఎవరిది?**

ఇది అనిల్ గారి ఐడియా. ఈ క్యారెక్టర్ పై ఫోకస్ ఉండేలా.. ఒరిజినల్ పేరే పెట్టేసుకోవాలని అనిల్ గారు భావించారు.

**సుస్మిత గారు .. చిరంజీవి గారు ఎందరికో స్ఫూర్తి.. మీరు ఆయన దగ్గర నుంచి ఏం నేర్చుకున్నారు?**

నేర్చుకోవాలనే తపన వుంటే ఆయన నుంచి ప్రతిరోజు ఒక పాఠం నేర్చుకోవచ్చు. ఈ సినిమాలో జర్నీ చేస్తున్నప్పుడు ఒక పని మొదలుపెట్టిన తర్వాత దాని కోసం ప్రాణం పెట్టి నిజాయితీగా హార్డ్ వర్క్ చేయాలనేది నేర్చుకున్నాను.

**బాబాయ్ గారితో ఎప్పుడు సినిమా చేస్తున్నారు?**

ఆ గాడ్ గిఫ్ట్ కోసం ఎదురుచూస్తున్నాను. సినిమా కోసం అడిగాను. లైన్ లో వున్నాను. ఛాన్స్ కోసం ఎదురుచూస్తున్నాను. (నవ్వుతూ)

**భీమ్స్ మ్యూజిక్ గురించి?**

మ్యూజిక్ అద్భుతంగా చేశారు. పాటలు పెద్ద హిట్ అయ్యాయి. రీరికార్డింగ్ కూడా అదిరిపోతుంది. సమీర్ రెడ్డి గారు అద్భుతమై విజువల్స్ చూపించారు. ఫెంటాస్టిక్‌గా వున్నాయి.

**ప్రిమియర్స్ గురించి?**

టైట్స్ రేట్స్ క్లారిటీ రాగానే.. ప్రిమియర్స్ గురించి చెప్తాం.

సాహుగారు.. ఇంతకీ జన నాయకుడు.. భగవంత్ కేసరి రీమేకా? కదా?

-ట్రైలర్ చూశాకా.. మీకు అర్ధమైవుంటుంది. అది రీమేకే. ట్రైలర్ లో అన్ని చెప్పురు కదా.. సినిమాలో రైట్స్,_డిట్స్ వుంటాయి.



## క్రేజీ కల్యాణం టైటిల్ లుక్ పోస్టర్



నరేష్ వీకే, అనుపమ పరమేశ్వరన్, తరుణ్ భాస్కర్, రాజ్ వెడ్స్ రాంబాయి ఫేమ్ అఖిల్ ఉడ్డెమారి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా క్రేజీ కల్యాణం. ఈ చిత్రాన్ని యారో సినిమాస్ బ్యానర్ పై ప్రొడక్షన్ నెం. 2గా ప్యాషనేట్ ప్రొడ్యూసర్ బూసమ్ జగన్ మోహన్ రెడ్డి నిర్మిస్తున్నారు. దర్శకుడు బద్రప్ప గాజుల రూపొందిస్తున్నారు. పెళ్లి చుట్టూ సాగే ఆసక్తికరమైన కథతో కంప్లీట్ ఎంటర్ టైన్ మెంట్ తో సాగే చిత్రమిది. తెలంగాణలోని పలు గ్రామీణ ప్రాంతాల్లో క్రేజీ కల్యాణం సినిమా చిత్రీకరణ జరిపారు. త్వరలో ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని డీటెయిల్స్ మేకర్స్ వెల్లడించనున్నారు. ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో, రాజు వెడ్స్ రాంబాయి చిత్రాలకు మ్యూజిక్ అందించిన సురేష్ బొబ్బిలి క్రేజీ కల్యాణం సినిమాకు సంగీతాన్ని అందిస్తున్నారు.

## మార్క్‌లో నా నటనకు వచ్చిన రెస్పాన్స్ చాలా ఆనందాన్ని ఇచ్చింది - దీప్శిఖ చంద్రన్



బ్లాక్ బస్టర్ మార్క్ సినిమాలో హీరోయిన్ గా అలరించిన దీప్శిఖ చంద్రన్ టాక్ ఆఫ్ ది టౌన్ గా మారింది. అద్భుతమైన నటన, ఆకట్టుకునే స్క్రీన్ ప్రజెన్స్ తో ఆకట్టుకున్న దీప్శిఖా అందరికీ ఫేవరేట్ గా నిలిచింది. తాజాగా విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకుంది.

**కెరీర్ ఆరంభంలోనే మాస్ హీరోయిన్‌గా గుర్తింపు రావడం ఎలా అనిపిస్తోంది**

నిజంగా చాలా గ్రేట్‌ఫుల్‌గా ఫీల్ అవుతున్నాను. మార్క్ నుంచి వచ్చిన రెస్పాన్స్ నాకు ఎంతో ప్రోత్సాహాన్ని ఇచ్చింది. మాస్ హీరోయిన్ అనే ట్యాగ్ ప్రెషర్‌గా కాకుండా ఒక ఆశీర్వాదంలా అనిపిస్తోంది. ఆడియన్స్ నన్ను స్ట్రాంగ్ క్యారెక్టర్స్‌లో అంగీకరించడం నా కెరీర్‌లో చాలా పెద్ద విజయం. నన్ను ఛాలెంజ్ చేసే పాత్రలను ఎంచుకుంటూ ముందుకు వెళ్లాలనుకుంటున్నాను.

**కిచ్చా సుదీప్ తో సినిమా అంటే పెద్ద అవకాశం. ఆయనతో పని చేయడం ఎలా అనిపించింది?**

అది నిజంగా గౌరవం భావిస్తున్నాను. కిచ్చా సుదీప్ తో పని చేయడం ఒక లెర్నింగ్ స్కూల్ లాంటిది. ఆయన డిసిప్లిన్, ఫోకస్, కో-ఆర్టిస్ట్స్‌కి ఇచ్చే గౌరవం అద్భుతం. సెట్లో ఆయన ప్రెజెన్స్ చాలా మోటివేటింగ్‌గా ఉంటుంది. అంత పెద్ద స్టార్ అయిన అందరిరతో కలివిడిగా వుంటారు. నటన విషయంలో చాలా ప్రోత్సహిస్తారు.

**మీరు చెన్నై బ్యాక్‌గ్రౌండ్ అయినా, తమిళ్, కన్నడ, తెలుగు సినిమాల్లో చేస్తున్నారు. భాషల విషయంలో ఇబ్బంది అనిపించలేదా?**

ఆరంభంలో కొంచెం ఛాలెంజ్ అనిపించింది. కానీ భాష అనేది ఒక మీడియం మాత్రమే, ఎమోషన్ యూనివర్సల్. వినడం, నేర్చుకోవడం, ప్రాక్టీస్ చేయడం మీద ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టాను. తమిళ్, తెలుగు, కన్నడ అన్ని ఇండస్ట్రీలు నాకు ఎంతో ఆత్మీయంగా స్వాగతం పలికాయి. ఆ సపోర్ట్ వల్లే ఈ జర్నీ మరింత అందంగా మారింది.

**'మఝువిల్ (మోర్గన్)' సినిమాలో విజయ్ ఆంటోనీతో పని చేశారు. ఆయన ఇచ్చిన బెస్ట్ అడ్వైస్ ఏంటి?**

విజయ్ ఆంటోనీ చెప్పిన బెస్ట్ అడ్వైస్ " ." ఆయన చాలా శాంతంగా, కామ్‌గా ఉండే వ్యక్తి. ఆ క్వాలిటీనే ఆయన నుంచి నేర్చుకున్నాను.

**జ్యువెలర్స్ కమర్షియల్‌లో సీనియర్ తమిళ నటులతో స్క్రీన్ షేర్ చేశారు. ఆ యాడ్స్ తర్వాత అవకాశాలు వచ్చాయా?**

అవును, ఆ యాడ్స్ తర్వాత కాల్స్ వచ్చాయి. కమర్షియల్స్ మంచి విజిబిలిటీ ఇస్తాయి, అది కెరీర్‌కు హెల్ప్ అవుతుంది.

**సూర్య వశిష్ట్‌తో 'రమణి కళ్యాణం' సినిమా రెడీగా ఉంది. ఇందులో మీ పాత్ర ఎంత యూనిక్?**

రమణి కళ్యాణంలో నా క్యారెక్టర్ చాలా లేయర్డ్‌గా ఉంటుంది. ఎమోషనల్‌గా స్ట్రాంగ్. సూర్య వశిష్ట్‌తో కెమిస్ట్రీ చాలా న్యాచురల్‌గా, రియలిస్టిక్‌గా ఉంటుంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044